
చట్టం
సంపూర్ణ స్వతంత్ర దినపత్రిక

నిజామాబాద్
ఆదివారం
27.04.2025

సంపుటి : 15 సంచిక: 228
పేజీలు: 8 వెల: రూ.2

ఎడిటర్ : సిరిగాద ప్రసాద్



## చితక్కొట్టిన ప్రభ్‌సిమ్రన్, ప్రియాన్ష్.. కోల్‌కతా ముందు భారీ లక్ష్యం..!

ఐపీఎల్ 18వ సీజన్‌లో ప్లే ఆఫ్స్ రేసులో ఉన్న పంజాబ్ కింగ్స్(Punjab Kings) భారీ స్కోర్ కొట్టింది. ఓపెనర్లు ప్రభ్‌సిమ్రన్ సింగ్(83), ప్రియాన్ష్ ఆర్య(69) మరోసారి రెచ్చిపోవడంతో కోల్‌కతా నైట్ రైడర్స్‌కు కొండంత లక్ష్యాన్ని నిర్దేశించింది. ఈడెన్ గార్డెన్స్‌లో కోల్‌కతా బౌలర్లకు చుక్కలు చూపించిన ప్రియాన్ష్, ప్రభ్‌సిమ్రన్‌లు అర్ధ శతకాలతో చెలరేగారు. వీళ్లిద్దరి విధ్వంసంతో పంజాబ్ భారీ స్కోర్ కొట్టింది. ఆఖర్లో వరుసగా మూడు వికెట్లు కోల్పోయిన పంజాబ్ నిర్ణీత ఓవర్లలో 4 వికెట్ల నష్టానికి 201 పరుగులు చేసింది.ముల్లనూర్‌లో కోల్‌కతా బౌలర్ల ధాటికి 111 పరుగులకే కుప్పకూలిన పంజాబ్ కింగ్స్ ఈసారి భారీ స్కోర్ చేసింది. టాస్ గెలిచిన పంజాబ్‌కు ఓపెనర్లు శుభారంభం ఇచ్చారు. వైభవ్ అరోరా వేసిన తొలి బంతికే ప్రియాన్ష్ ఆర్య(69) బౌండరీ రాబట్టాడు. ఔట్ సైడ్ పడిన చివరి బంతిని ఫోర్‌గా మలిచాడు. సకారియా రెండో ఓవర్లో రెచ్చిపోయిన ప్రియాన్ష్, ప్రభ్‌సిమ్రన్(83)లు బౌండరీలతో చెలరేగారు. 18 పరుగులు పిండుకున్నారు. ఆ తర్వాత కూడా ఈ జోడీ కోల్‌కతా బౌలర్లను ఉతికేశారు. హర్షిత్ రాణా వేసిన 5వ ఓవర్లో సిక్సర్ బాదిన ప్రభ్‌సిమ్రన్.. స్కోర్ 50 దాటించాడు.

# గత పదేండ్లలో రాజకీయాలు మారాయి

- రాజకీయాల్లోకి కొత్తతరం రావాలి
- అప్పుడే కొత్త ఆలోచనలు పుట్టుకొచ్చి, దేశం అభివృద్ధి చెందుతుంది
- పాదయాత్రలో జనం సమస్యలు వినటం నేర్చుకున్నాను
- చట్టసభల్లో విపక్షాలకు మాట్లాడే చాన్స్ రావడం లేదు
- హెచ్ఐసీసీ భారత్ సమ్మిట్‌లో రాహుల్ గాంధీ కామెంట్స్



**చట్టం, హైదరాబాద్:** గత పదేళ్లలో ప్రపంచ రాజకీయాలు మారిపోయాయని లోక్‌సభలో ప్రతిపక్షనేత రాహుల్‌గాంధీ అన్నారు. ఆధునిక సామాజిక మాధ్యమాలతో అంతా మారిపోయిందన్నారు. హైదరాబాద్‌లోని హెచ్ఐసీసీలో కొనసాగుతున్న భారత్ సమ్మిట్‌లో ఆయన మాట్లాడారు. రాజకీయాల్లోకి కొత్తతరం రావాలని ఆకాంక్షించారు. అప్పుడే కొత్త ఆలోచనలు పుట్టుకొచ్చి, దేశం అభివృద్ధి పథంలో దూసుకుపోతుందని అన్నారు. ఈ సందర్భంగా ఎన్నికలకు ముందు కన్యాకుమారి నుంచి సుమారు 4 వేల కిలోమీటర్లు పాదయాత్ర చేసినట్లు రాహుల్ గుర్తు చేసుకున్నారు. పాదయాత్రకు ముందు చాలా ఆలోచించానని, అయితే, మొదలు పెట్టిన తర్వాత వెనకడుగు వేయలేదని అన్నారు. ఆ తర్వాత చాలా మంది తనతో కలిసి నడవడం మొదలు పెట్టినట్లు చెప్పారు. పాదయాత్రలో జనం సమస్యలు వినటం నేర్చుకున్నానని, ఇప్పుడు వారి సమస్యలు వినటంలో నాయకులు విఫలమయ్యారని రాహుల్ గాంధీ చెప్పారు. శుక్రవారమే భారత్ సమ్మిట్‌లో పాల్గొనాల్సి ఉన్నా.. కాశ్మీర్‌కు వెళ్లడం వల్ల రాలేకపోయానని తెలిపారు. గడిచిన పదేళ్లలో దేశంలో ఏం జరిగిందో అందరికీ తెలుసన్నారు. చట్టసభల్లో విపక్షాలకు మాట్లాడే అవకాశం కూడా రావడం లేదన్నారు. విపక్షాలు తమ గొంతు వినిపించేందుకు కొత్త వేదికలు వెతుక్కోవాల్సి వస్తుందన్నారు. పాతతరం నాయకత్వం అంతరించిపోయిందని, రాజకీయాల్లోకి కొత్త తరం రావాలని రాహుల్ గాంధీ పిలుపునిచ్చారు. కొత్త తరం భాషను రాజకీయ నాయకులు అర్థం చేసుకోవాలని రాహుల్ సూచించారు. కొత్త తరాన్ని ప్రోత్సహించాలి, యువ నేతలను తయారు చేయాలన్నారు రాహుల్ గాంధీ.

- దేశంలోనే అతిపెద్ద రుణమాఫీ కార్యక్రమం చేపట్టాం
- రైతు భరోసా కింద ఎకరాకు రూ.12 వేలు ఇస్తున్నాం
- వరికి మద్దతు ధరతో పాటు రూ.500 బోనస్ ఇస్తున్నాం
- యువత కోసం రాజీవ్ యువ వికాసం పథకం తీసుకొచ్చాం
- ప్రజలకు ఏం ఇవ్వాలో కాంగ్రెస్ కు బాగా తెలుసు
- భారత్ సమ్మిట్ లో సీఎం రేవంత్ రెడ్డి వ్యాఖ్యలు



### ప్రజలకు ఏం ఇవ్వాలో కాంగ్రెస్‌కు తెలుసు: సీఎం రేవంత్ రెడ్డి

సమాజంలోని అన్ని వర్గాల ఆకాంక్షలు నెరవేర్చడమే కాంగ్రెస్ ప్రభుత్వ లక్ష్యమని తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి అన్నారు. దీనికోసం అనేక పథకాలను తీసుకొచ్చామన్నారు. దేశంలోనే అతిపెద్ద రైతు రుణమాఫీ కార్యక్రమానికి శ్రీకారం చుట్టామని, ఇప్పటికే రూ.20 వేల కోట్లు రుణమాఫీ చేశామని చెప్పారు. హైదరాబాద్‌లోని హెచ్ఐసీసీలో నిర్వహించిన భారత్ సమ్మిట్‌లో పాల్గొని ఆయన మాట్లాడారు. "రైతు భరోసా కింద ఎకరాకు రూ.12 వేలు ఇస్తున్నాం. వరికి మద్దతు ధరతో పాటు రూ.500 బోనస్ ఇస్తున్నాం. పట్టభద్రులు సర్టిఫికెట్ తీసుకుంటున్నారు. కానీ ఉద్యోగాలు లేవు. యువత కోసం రాజీవ్ యువ వికాసం పథకం తీసుకొచ్చాం. ప్రజలకు ఏ సమయంలో ఏది అవసరమో కాంగ్రెస్‌కు బాగా తెలుసు" రేవంత్ రెడ్డి పేర్కొన్నారు. ఈ సమ్మిట్‌కు పలువురు మంత్రులు, కాంగ్రెస్ నేతల, విదేశీ ప్రతినిధులు హాజయ్యారు. వివిధ అంశాలపై చర్చలు కొనసాగుతున్నాయి. బహుళత్వం వైవిధ్యం, పోలరైజేషన్‌ను అధిగమించడం, వేగవంతమైన న్యాయం, అనిశ్చితికాలంలో ఆర్థిక న్యాయం, ప్రపంచ శాంతి, న్యాయంపై చర్చలు జరుగుతున్నాయి.



## గుజరాత్‌లో 1000 మంది అక్రమ వలసదారులు

- ఫోర్జరీ డాక్యుమెంట్స్‌తో వచ్చారన్న పోలీసులు
- త్వరలోనే దేశం నుంచి పంపిస్తామని వెల్లడి

**చట్టం, అహ్మదాబాద్:** జమ్మూకశ్మీర్‌లోని పహల్గాంలో పర్యాటకులపై ఉగ్రదాడి నేపథ్యంలో అన్ని రాష్ట్రాలు అప్రమత్తమయ్యాయి. వలసదారులపై ప్రత్యేక నిఘా పెట్టాయి. ఈ క్రమంలోనే గుజరాత్‌లో చేపట్టిన భారీ ఆపరేషన్‌లో 1000 మందికి పైగా బంగ్లాదేశీ అక్రమ వలసదారులను పోలీసులు అదుపులోకి తీసుకున్నారు. వీరంతా తప్పుడు ధ్రువపత్రాలతో రాష్ట్రంలోకి ప్రవేశించినట్లు హోంమంత్రి హర్ష్ సంఘవి వెల్లడించారు. శనివారం తెల్లవారుజామున 3 గంటల నుంచి రాష్ట్రంలోని పలు నగరాల్లో పోలీసులు పెద్ద ఎత్తున తనిఖీలు చేపట్టారు. ఇందులో భాగంగానే అహ్మదాబాద్‌లో 890 మందిని, సూరత్‌లో 134 మందిని అదుపులోకి తీసుకున్నట్లు హోంమంత్రి తెలిపారు. వీరంతా పశ్చిమ బెంగాల్‌లో సరిహద్దులు దాటి భారత్‌లోకి ప్రవేశించినట్లు పేర్కొన్నారు. అక్కడ ఫోర్జరీ ప్రతాలు పొంది దేశంలోని వివిధ ప్రాంతాలకు వెళ్లినట్లు తెలిపారు. పట్టుబడ్డవారిలో చాలా మంది డ్రగ్స్, మానవ అక్రమ రవాణా వంటి నేరాల్లో అనుమానితులుగా ఉన్నట్లు హోంమంత్రి తెలిపారు. 'ఇటీవల నలుగురు బంగ్లాదేశీయులను అరెస్టు చేయగా.. వారిలో ఇద్దరు అల్‌ఖైదా స్లీపర్ సెల్స్‌తో కలిసి పనిచేస్తున్నట్లుగా గుర్తించాం. ఈ క్రమంలోనే తాజాగా భారీ ఆపరేషన్ చేపట్టాం. వీరందరి పత్రాలను పరిశీలించిన తర్వాత.. త్వరలోనే దేశం నుంచి పంపిస్తాం' అని హర్ష్ సంఘవి వెల్లడించారు. ఇక, రాష్ట్రంలో పాక్ జాతీయులు ఎవరైనా ఉంటే.. కేంద్రం తీసుకున్న నిబంధనల ప్రకారం వారు కూడా వెంటనే గుజరాత్‌ను వీడాలని స్పష్టం చేశారు. అక్రమ వలసదారులు వెంటనే పోలీసులకు లొంగిపోవాలని హోంమంత్రి హర్ష్ సంఘవి సూచించారు.

## వక్ఫ్ సవరణతో పేద ముస్లింలకు మేలు


- స్వార్థపరులు దాన్ని అడ్డుకునే ప్రయత్నం చేస్తున్నారు
- మోదీ ప్రభుత్వం ఏం చేసినా ప్రజల కోసమే
- బీజేపీ ఎమ్మెల్సీ మల్క కొమరయ్య కామెంట్స్
- సిద్దిపేటలో వక్ఫ్ సవరణ చట్టం జనజాగరణ అభియాన్ కు హాజరు



**చట్టం, సిద్దిపేట:** కేంద్రంలో మోదీ ప్రభుత్వం తీసుకువచ్చిన వక్ఫ్ సవరణ చట్టంతో పేద ముస్లింలకు ఎంతో మేలు జరుగుతుందని బీజేపీ ఎమ్మెల్సీ మల్క కొమరయ్య అన్నారు. కొందరు స్వార్థపరులు వ్యక్తిగత ప్రయోజనాల కోసం అసత్యాలు, అర్ధసత్యాలు ప్రచారం చేస్తూ.. వక్ఫ్ సవరణ చట్టాన్ని ఆపే ప్రయత్నం చేస్తున్నారని ఆయన మండిపడ్డారు. ఈ మేరకు శనివారం సిద్దిపేట జిల్లా కేంద్రంలో ఏర్పాటు వక్ఫ్ సవరణ చట్టం జనజాగరణ అభియాన్ లో ముఖ్య అతిథిగా పాల్గొని మాట్లాడారు. వక్ఫ్ ఆస్తులను రక్షిస్తూ, ఆక్రమణలు అడ్డుకుంటూ, వాటి ఆదాయాన్ని పేద ముస్లింల సంక్షేమానికి వినియోగించేలా మోదీ ప్రభుత్వం తీసుకొచ్చిన చారిత్రక వక్ఫ్ సవరణ బిల్లుపై ప్రజలకు అవగాహన కల్పించడం ఎంతో అవసరం అని అన్నారు. ఈ సంస్కరణతో పారదర్శకత, బాధ్యతను పెంచడంతోపాటు ముస్లిం బీద వర్గాలకు నిజమైన మద్దతు లభిస్తుందన్నారు.

## రజతోత్సవ సభకు సర్వం సిద్ధం

- 159 ఎకరాల్లో సభాస్థలి
- 1250 ఎకరాల్లో పార్కింగ్
- 10 లక్షల మంది వస్తారని అంచనా
- 3000 బస్సులతోపాటు ప్రైవేటు వాహనాల్లో తరలింపు
- ఏర్పాట్లు పూర్తి చేసిన గులాబీ పార్టీ నాయకులు
- సాయంత్రం వేదికపై ప్రసంగించనున్న గులాబీ దళపతి
- కేసీఆర్ ప్రసంగంపై రాష్ట్రవ్యాప్తంగా ఉత్కంఠ



**చట్టం, వరంగల్:** బీఆర్ఎస్ రజతోత్సవ సభకు సర్వం సిద్ధమైంది. ఉమ్మడి మెదక్, కరీంనగర్, వరంగల్ జిల్లాలకు జంక్షన్ గా ఉన్న ఎల్కతుర్తిని సభ నిర్వహణకు ఎంపిక చేసి, జన సమీకరణపై ఫోకస్ పెట్టిన గులాబీ పార్టీ...భారీ ఏర్పాట్లతో సభా వేదికను ముస్తాబు చేశారు. పార్టీ సిల్వర్ జూబ్లీ వేడుకలకు రాష్ట్ర వ్యాప్తంగా దాదాపు 10 లక్షల మందికి పైగా జనాలను తరలించేందుకు గులాబీ నేతలంతా ప్లాన్ చేశారు. రాష్ట్రంలోని వివిధ ప్రాంతాల నుంచి జనాలను తరలించేందుకు టీజీఎస్ఆర్టీసీ నుంచి 3 వేలకు పైగా బస్సులకు పర్మిషన్ కూడా తీసుకున్నారు. వాటితో పాటు ఇతర బస్సులు, కార్లు, లారీలు, డీసీఎంలు అన్ని కలిపి 20 వేలకుపైగా వెహికిల్స్ వస్తాయని అంచనా వేస్తున్నారు. రాష్ట్ర వ్యాప్తంగా వివిధ వైపులా నుంచి వచ్చే జనాలు, వాహనాల కోసం ఎల్కతుర్తి, చింతలపల్లి శివారులో దాదాపు 1250 ఎకరాలను సేకరించారు. అందులో సుమారు 154 ఎకరాల్లో సభా వేదికను ఏర్పాటు చేశారు. మిగతా వెయ్యికిపైగా ఎకరాలను పార్కింగ్ అవసరాల కోసం కేటాయించారు. ఈ మేరకు ఐదు జోన్లలో పార్కింగ్ ఏర్పాట్లు చేశారు.

**2 వేల మంది వలంటీర్లు**

రజతోత్సవ బహిరంగ సభకు ఐదు చోట్లా పార్కింగ్ స్థలాలు ఏర్పాటు చేయగా, వాహనాల మళ్లింపు, ఇతర సేవల కోసం బీఆర్ఎస్ పార్టీ ఆధ్వర్యంలో 2 వేల మందికిపైగా వలంటీర్లను అందుబాటులో ఉంచారు. ఈ మేరకు వారికి ప్రత్యేకంగా డ్రెస్ కోడ్ ఇచ్చి వెహికిల్స్ మళ్లింపుతో పాటు జనాలకు అవసరమైన సేవలందించేందుకు చర్యలు చేపట్టారు. ఇప్పటికే వారందరికీ ట్రైనింగ్ కూడా ఇచ్చినట్లు బీఆర్ఎస్ నేతలు చెబుతున్నారు.

**200 జనరేటర్లు...**

ఎల్కతుర్తి వద్ద దాదాపు 1,250 ఎకరాల్లో సభ నిర్వహించనుండగా.. సభా ప్రాంగణంలో 300కుపైగా లైటింగ్ స్టాండ్స్ ఏర్పాటు చేశారు. వాటికి విద్యుత్తు సరఫరా అందించేందుకు 200కుపైగా జనరేటర్లు పెడుతున్నట్లు పార్టీ నేతలు తెలిపారు. ఇదిలాఉంటే రాష్ట్రంలో కాంగ్రెస్ ఇచ్చే కరెంట్ పై తమకు నమ్మకం లేదని, అందుకే 200కుపైగా జనరేటర్లు ఏర్పాటు చేసినట్లు తాజాగా బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ కూడా వ్యాఖ్యానించడం గమనార్హం.

**వైద్య సేవల కోసం బృందాలు**

సభకు 10 లక్షల మంది వరకు వస్తారని పార్టీ అంచనా వేస్తుండగా, ఎండల నేపథ్యంలో అక్కడ వందకు పైగా వైద్య బృందాలను ఏర్పాటు చేస్తున్నట్లు పార్టీ నేతలు పేర్కొన్నారు. అంతేగాకుండా ఎమర్జెన్సీ సేవల కోసం 15 అంబులెన్సులు, 10 లక్షల వాటర్ బాటిల్స్, 10 లక్షల మజ్జిగ ప్యాకెట్లు అందుబాటులో పెడుతున్నారు. అంతేగాకుండా ఎక్కడికక్కడ తాత్కాలిక టాయిలెట్స్ కూడా ఏర్పాటు చేశారు.

# పాక్ వెన్నులో వణుకు పుట్టిస్తం

- పహల్గాం ఘటన ఉగ్రవాదుల రాక్షసత్వానికి పరాకాష్ఠ
- ఈ ఘటనకు కారణమైన ఏ ఒక్కరినీ విడిచిపెట్టబోం
- భిక్షమెత్తుకునే దుస్థితికి చేరినా పాక్ బుద్ధి మారడం లేదు
- మోదీ తీసుకునే కఠిన నిర్ణయాలకు అంతా అండగా నిలవాలి
- కేంద్ర మంత్రి బండి సంజయ్ కామెంట్స్



**చట్టం, హైదరాబాద్:** పాక్ వెన్నులో వణుకు పుట్టేలా చర్యలుంటాయని కేంద్ర మంత్రి బండి సంజయ్ అన్నారు. ఎంసీహెచ్ఆర్‌డీలో నిర్వహించిన 'రోజ్‌గార్ మేళా'లో ఆయన పాల్గొన్నారు. ఉద్యోగాలకు ఎంపికైన 100 మందికి నియామక పత్రాలు అందజేసి మాట్లాడారు. తుపాకీ పట్టినోడు ఆ తుపాకీకే బలవుతాడని చెప్పారు. పహల్గాం ఘటన ఉగ్రవాదుల రాక్షసత్వానికి పరాకాష్ఠ అని పేర్కొన్నారు. ఉగ్రవాదాన్ని ప్రోత్సహిస్తున్నట్లు పాక్ రక్షణమంత్రి అంగీకరించారని గుర్తుచేశారు. భిక్షమెత్తుకునే దుస్థితికి చేరినా పాక్ బుద్ధి మారడం లేదన్నారు. అభివృద్ధిలో దూసుకుపోతున్న భారత్‌ను చూసి ఓర్వలేకపోతోందని విమర్శించారు. ప్రధాని మోదీ తీసుకునే కఠిన నిర్ణయాలకు అంతా అండగా నిలవాలన్నారు. రోజ్‌గార్ మేళాలో కష్టపడి ఉద్యోగాలు సాధించిన అభ్యర్థులకు బండి సంజయ్ అభినందనలు తెలిపారు. ఇష్టపడి పనిచేసి దేశానికి సేవ చేయాలని పిలుపునిచ్చారు. సంక్షేమ పథకాలు చిట్టచివరి వ్యక్తికి కూడా అందేలా చేయాలన్నారు.

## కేసీఆర్ కు థ్రెట్!

- ఆయన కుటుంబ సభ్యుల నుంచే ముప్పు
- అందుకే ఫామ్ హౌస్ లో ఉంటున్నారు
- కేసీఆర్ కంటే రేవంత్‌రెడ్డి అత్యంత డేంజర్
- ఎంపీ ధర్మపురి అర్వింద్ సంచలన కామెంట్స్



**చట్టం, హైదరాబాద్:** మాజీ సీఎం, బీఆర్ఎస్ అధినేత కేసీఆర్ కుటుంబంపైన నిజామాబాద్ ఎంపీ ధర్మపురి అరవింద్ సంచలన కామెంట్స్ చేశారు. కేసీఆర్‌కు ఆయన కుటుంబ సభ్యుల నుంచి ప్రమాదం ఉందని హెచ్చరించారు. అందుకే గత కొన్నేళ్లుగా కేసీఆర్ ఫామ్‌హౌస్‌లో ఉంటున్నారని అన్నారు. అందరు ఒకే దగ్గర ఉంటే తనను కుటుంబ సభ్యులే చంపే అవకాశం ఉందనే భయంతో కేసీఆర్ దూరంగా ఉంటున్నారని ఎంపీ ధర్మపురి అరవింద్ షాకింగ్ కామెంట్స్ చేశారు. శనివారం హైదరాబాద్‌లోని బీజేపీ కార్యాలయంలో ఎంపీ ధర్మపురి అరవింద్ మీడియాతో మాట్లాడారు. కన్నా బిడ్డలు ఆయనను కలవాలన్న ముందుగా అపాయింట్మెంట్ ఉండాల్సిందేనని ఎంపీ ధర్మపురి అరవింద్ చెప్పారు. మాజీ మంత్రి కేటీఆర్‌పై అరవింద్ తీవ్ర స్థాయిలో ఆగ్రహం వ్యక్తం చేశారు. కాళేశ్వరం ప్రాజెక్టులో జరిగిన అవినీతి అక్రమాలపై టెక్నికల్ రిపోర్ట్‌ను మీడియాకు ఇచ్చారు. కాళేశ్వరం ప్రాజెక్ట్ ద్వారా వచ్చిన డబ్బుతోనే రేపు ప్లీనరీ సభ పెడుతున్నారని అరవింద్ ఆరోపించారు. కేసీఆర్ కుటుంబం, అప్పటి ఇరిగేషన్ మంత్రిపైన సీబీఐ , ఈడీ విచారణ జరిపి జైల్లో పెట్టాలని అన్నారు. కేసీఆర్ కంటే రేవంత్‌రెడ్డి అత్యంత డేంజర్ అని విమర్శలు చేశారు. రేవంత్‌రెడ్డిని ప్రత్యామ్నాయంగా ప్రజలు ఎన్నుకుంటే పాత ఆఫీసర్లనే ఎందుకు కొనసాగిస్తున్నారని ప్రశ్నించారు. ప్రభుత్వంలో అత్యంత అవినీతి అధికారులు ఉన్నారని ఆరోపించారు. ముందు అధికారుల మీద విచారణ చేస్తే ఎవరు సమర్థవంతమైన వారో తెలుస్తుందని ఎంపీ ధర్మపురి అరవింద్ పేర్కొన్నారు.

## రామ్ చరణ్ మైనపు విగ్రహం లాంచ్‌కి టైమ్ ఫిక్స్.. ఎక్కడ అంటే..!



**చట్టం:** చిరంజీవి తనయుడిగా ఇండస్ట్రీలోకి అడుగుపెట్టిన మెగా పవర్ స్టార్ రామ్ చరణ్ ఒక్కో మెట్టు ఎక్కుతూ గ్లోబల్ స్టార్‌గా మారాడు. ఆర్‌ఆర్‌ఆర్ సినిమాతో రామ్ చరణ్ క్రేజ్ మరింతగా పెరిగింది. ఇప్పుడు బుచ్చిబాబు దర్శకత్వంలో పెద్ది అనే సినిమా చేస్తున్నాడు చెర్రీ. ఈ చిత్రం బాక్సాఫీస్ దగ్గర బడా విజయం సాధించడం ఖాయం అని అంటున్నారు. ఇందుకు కారణం ఇటీవల పెద్ది గ్లింప్స్ రిలీజ్ కాగా, ఈ టీజర్ మూవీపై భారీ అంచనాలు పెంచింది. గ్లింప్స్ లో ప్రతి షాట్ కూడా అభిమానుల మనసులని ఎంతగానో ఆకట్టుకుంది. ఈ సినిమా రామ్ చరణ్ కెరీర్‌లోనే బెస్ట్ మూవీ కావడం ఖాయం అని అంటున్నారు. ఇక ఇదిలా ఉంటే గ్లోబల్ స్టార్‌గా మారిన రామ్ చరణ్ మైనపు విగ్రహాన్ని మేడం టుస్సాడ్స్ మ్యూజియంలో ఏర్పాటు చేసేందుకు ఏర్పాట్లు చేస్తున్నారు. మే 9న లండన్‌లోని మేడమ్ టుస్సాడ్స్ మ్యూజియంలో చరణ్ మైనపు విగ్రహాన్ని లాంఛ్ చేయనున్నారు. ఆ తర్వాత ఆ విగ్రహాన్ని శాశ్వతంగా సింగపూర్ టుస్సాడ్స్ మ్యూజియంకు తరలిస్తారు. రామ్ చరణ్‌కి ఈ అరుదైన గౌరవం దక్కడం పట్ల ఫ్యాన్స్‌తో పాటు సినీ ప్రియులు కూడా తెగ సంతోషం వ్యక్తం చేస్తున్నారు. కాగా రామ్ చరణ్‌తో పాటు ఆయన పెట్ డాగ్ రైమ్‌లకు సంబంధించిన కొలతలు, ఫోటోలు, వీడియోలు తీసుకుని ఈ మైనపు బొమ్మను శరవేగంగా తయారు చేశారు. ఇండియన్ ఫిలిం ఇండస్ట్రీకి సంబంధించి సూపర్ స్టార్ మహేష్ బాబు, ఐకాన్ స్టార్ అల్లు అర్జున్, రెబల్ స్టార్ ప్రభాస్ విగ్రహాలను టుస్సాడ్స్‌లో ఏర్పాటు చేశారు. ఇప్పుడు మెగా హీరో రామ్ చరణ్ కూడా ఈ జాబితాలో చేరుతుండడం అందరిని ఆనందింపజేస్తుంది. ప్రస్తుతం రామ్ చరణ్ పెద్ది అనే సినిమాతో బిజీగా ఉన్నాడు. మైత్రీ మూవీ మేకర్స్, సుకుమార్ రైటింగ్స్ సమర్పణలో వృద్ధి సినిమాస్ బ్యానర్‌పై భారీ బడ్జెట్‌తో పాన్ ఇండియా స్థాయిలో ఈ చిత్రం రూపొందుతుండగా, ఇందులో హీరోయిన్ జాన్వీ కపూర్ నటిస్తున్నారు. కన్నడ స్టార్ శివరాజ్ కుమార్, మీర్జాపూర్ ఫేం దివ్యేందు, సీనియర్ నటుడు జగపతిబాబు కీలక పాత్రలు పోషిస్తున్నారు వచ్చే ఏడాది మార్చి 27న ఈ మూవీ ప్రేక్షకుల ముందుకు రానుంది.

# సిద్దిపేటలో పంచాయతీ కార్యదర్శుల శిక్షణ విజయవంతం...




**చట్టం సిద్దిపేట ప్రతినిధి :** భారత ప్రభుత్వం పరిపాలనా సంస్కరణలు మరియు ప్రజా ఫిర్యాదుల విభాగం (డి ఎ ఆర్ పి జి), సిబ్బంది, ప్రజా ఫిర్యాదులు, పెన్షన్ల మంత్రిత్వ శాఖ సహకారంతో, డా. మర్రి చెన్నారెడ్డి మానవ వనరుల అభివృద్ధి సంస్థ, తెలంగాణ ఏర్పాటు చేసిన 'సమాచార హక్కు మరియు గ్రామసభ కోసం సామర్థ్య నిర్మాణంపై కేంద్రం (సెంటర్ ఆఫ్ ఎక్సలెన్స్)' పంచాయతీ రాజ్, గ్రామీణ అభివృద్ధి శాఖ, తెలంగాణ భాగస్వామ్యంతో సిద్దిపేట ప్రాంతీయ శిక్షణ కేంద్రంలో పంచాయతీ కార్యదర్శుల కోసం నిర్వహించిన రెండు రోజుల శిక్షణ కార్యక్రమం విజయవంతంగా పూర్తయ్యింది. ఈ కార్యక్రమానికి హాజరయ్యారు. జిల్లా పంచాయతీ అధికారి శ్రీమతి. బి. దేవకీ దేవి ముఖ్య అతిథిగా ఈ శిక్షణ కార్యక్రమంను 1 బి.సమ్మిరెడ్డి రెట్టైడ్ ఎంపిడిఓ 2 డి. శ్రీనివాసరావు ఎంపీవో మర 3.డి. విద్యా వికాస్ రెడ్డి పంచాయతీ కార్యదర్శి మరియు ప్రాంతీయ శిక్షణా అధికారి రిసోర్స్ పర్సన్ గా తెలంగాణ పంచాయతీ రాజ్ చట్టం, 2018 ప్రకారం గ్రామ సభ యొక్క పాత్ర, మెరుగైన స్థానిక పాలన కోసం ప్రజల భాగస్వామ్యంతో కూడిన పాలనను ప్రోత్సహించడం, సమాచార హక్కు చట్టం మరియు స్వచ్ఛందంగా సమాచారం వెల్లడించడం ద్వారా పారదర్శకతను ప్రోత్సహించడం, ఎన్నికైన ప్రజా ప్రతినిధులు, అధికారులు, స్వయం సహాయక బృందాలు, పౌర సమాజ సంస్థలతో సమన్వయంతో గ్రామ సభలను బలోపేతం చేయడం, మహిళాస్నేహపూర్వక గ్రామ పంచాయతీలను ప్రోత్సహించడం, మహిళా సాధికారత మరియు బాలల సంరక్షణకు సంబంధించిన ముఖ్యమైన చట్టాలు వంటి అంశాలపై శిక్షణ ఇవ్వబడింది. మొదటి రోజు కార్యక్రమంలో గ్రామ పంచాయతీ స్థాయిలో పారదర్శకతను ప్రోత్సహించడం, సమాచార హక్కు చట్టం2005, పంచాయతీ కార్యదర్శి పాత్ర, గ్రామ సభ సమాచార హక్కు వంటి అంశాలపై నిపుణులు అవగాహన కల్పించారు. అలాగే, ప్రజల భాగస్వామ్యంతో కూడిన పాలన యొక్క ప్రాముఖ్యత, మహిళా గ్రామ సభలు, గ్రామ సభనిర్వహణలో పంచాయతీ కార్యదర్శి పాత్ర, వివిధ శాఖలు, స్వయం సహాయక బృందాలు, స్వచ్ఛంద సంస్థలతో సమన్వయం చేసుకోవడానికి అవసరమైన వ్యూహాలపై చర్చించారు. అనంతరం మహిళా గ్రామ సభల ద్వారా మహిళా మరియు శిశుస్నేహపూర్వక గ్రామ పంచాయతీలను అభివృద్ధి చేయడంపై ప్రత్యేకంగా దృష్టి సారించారు. రెండవ రోజు కార్యక్రమంలో పంచాయతీ కార్యదర్శి ప్రజాప్రతినిధులకు ఒక సమాచార భాగస్వామిగా ఎలా ఉండగలరు, మహిళా ప్రజా ప్రతినిధులు ఎదుర్కొంటున్న సమస్యలు, వాటిని అధిగమించడానికి పంచాయతీ కార్యదర్శి ఎలా సహాయం చేయగలరు అనే అంశాలపై బృంద చర్చలు జరిగాయి. గ్రామ సభను బలోపేతం చేయడంలో వివిధ భాగస్వాముల పాత్ర, మహిళా గ్రామ సభల కోసం ప్రజలను సమీకరించే వ్యూహాలు, గ్రామ పంచాయతీ స్థాయిలో సమాచార హక్కు అమలు ద్వారా పారదర్శకతను ఎలా ప్రోత్సహించాలనే విషయాలపై కూడా చర్చించారు. మధ్యాహ్నం బాలల హక్కులపై నిపుణులు అవగాహన కల్పించారు. చివరిగా, పంచాయతీ కార్యదర్శులు ఎదుర్కొంటున్న ముఖ్యమైన సమస్యలు, సవాళ్లపై చర్చ జరిగింది. ఈ కార్యక్రమంలో సిద్దిపేట జిల్లాకు చెందిన 33 మంది పంచాయతీ కార్యదర్శులు పాల్గొన్నారు. జిల్లా పంచాయతీ అధికారి శ్రీమతి. బి. దేవకీ దేవి ముగింపు కార్యక్రమంలో పాల్గొని శిక్షణ పూర్తి చేసుకున్న వారికి సర్టిఫికెట్లు అందజేశారు మరియు వారి యొక్క విధులను సమర్థవంతంగా నిర్వహించాలని సూచించారు. డాక్టర్ ఎం.సి.ఆర్. మానవ వనరుల అభివృద్ధి సంస్థ ఈ శిక్షణ కార్యక్రమాన్ని విజయవంతంగా నిర్వహించినందుకు జిల్లా యంత్రాంగం అభినందించింది. మరింత సమాచారం కొరకు సంప్రదించ వలసిన వారు : శ్రీ అబ్దుల్ రహమాన్, అడ్మినిస్ట్రేషన్ ఆఫీసర్, సిద్దిపేట 9440522952, 9398949100, మేనేజర్ ఇన్ ఛార్జ్, ప్రాంతీయ శిక్షణ కేంద్రం, డా. ఎం.సి.ఆర్. మానవ వనరుల అభివృద్ధి సంస్థ,సిద్దిపేట.

## శ్రీ బి.ఏ.యం డిగ్రీ కళాశాలలో ఘనంగా బి ఎస్ఎం 56వ వ్యవస్థాపక దినోత్సవం



**చట్టం, షాద్ నగర్ ప్రతినిధి:** శ్రీ బిజ్జు అనంతయ్య మెమోరియల్ (బి.ఏ.యం) డిగ్రీ కళాశాల, భారతీయ శిక్షణ మండల్ (బిఎస్ఎం) తెలంగాణ ప్రాంత సంయుక్త ఆధ్వర్యంలో బి ఎస్ ఎం 56వ వ్యవస్థాపక దినోత్సవ వేడుకలు కళాశాల ప్రాంగణంలో శనివారం ఉదయం ఘనంగా నిర్వహించారు.ఈ కార్యక్రమానికి ముఖ్య అతిధిగా బి.ఏ.యం డిగ్రీ కళాశాల డైరెక్టర్ శ్రీ ఈ. నాగరాజు హాజరయ్యారు. ముఖ్య వక్తగా ప్రసంగించిన ప్రొఫెసర్ శివరాజ్ (ఓయూ మాజీ రసాయన శాస్త్ర ప్రొఫెసర్, యూజీసీ మాజీ సభ్యులు, బి ఎస్ ఎం తెలంగాణ ప్రాంత అధ్యక్షులు) భారతీయ విద్యా వ్యవస్థ పురోగతిపై విశ్లేషణాత్మకంగా ప్రాసంగికంగా వివరించారు.ప్రత్యేక వక్తలుగా ప్రొఫెసర్ కె. మధుకర్ (ఓయూ మాజీ భౌతిక శాస్త్ర ప్రొఫెసర్), డా. సతీష్ రాయికింది (నిజాం కళాశాల ఆర్థికశాస్త్ర ఉపాధ్యాయులు), డా. రాజశేఖర్ (పాలమూరు యూనివర్సిటీ అసిస్టెంట్ ప్రొఫెసర్) లు హాజరై విద్యార్థులకు ప్రేరణనిచ్చేలా ప్రసంగించారు. ఈ కార్యక్రమంలో ముందు భాగంలో పహల్గాం ఉగ్రవాద దాడిలో మృతిచెందిన పర్యాటకులకు రెండు నిమిషాల మౌనంతో నివాళులు అర్పించారు. అనంతరం డా. సతీష్ రాయికింది ధ్యేయ శ్లోకం, ధ్యేయ వాక్యాన్ని ఉచ్చరించి (బి ఎస్ ఎం) లక్ష్యాలను విద్యార్థులకు వివరించారు.ముఖ్య అతిధి నాగరాజు విద్యలో నైతిక విలువల ప్రాధాన్యతను, గురుకుల పద్ధతి నుండి నేటి విద్యా విధానం వరకు జరిగిన మార్పులను శ్రీ శ్రీనివాసు వివరించారు. విద్యార్థుల జీవితాల్లో క్రమ శిక్షణ అవసరాన్ని ప్రొఫెసర్ మధుకర్ ప్రస్తావించారు. ఈ కార్యక్రమ ముగింపున మచేందర్ సమర్పణ చేపట్టి, కళ్యాణ మంత్రంతో డా. సతీష్ రాయికింది ముగింపు పలికారు. మొత్తం 100 మంది విద్యార్థులు పాల్గొన్న ఈ కార్యక్రమాన్ని డా. రాజశేఖర్ సమన్వయంతో విజయవంతంగా నిర్వహించారు.

## జమ్మూ కాశ్మీర్లోని పహల్గామ్ ఘటనకు వ్యతిరేకంగా నిరసన



**చట్టం రామగుండం కమిషనరేట్:** పెద్దపల్లి జిల్లా మాజీ గ్రంథాలయ సంస్థ చైర్మన్ రఘువీర్ సింగ్ , జమ్మూ కాశ్మీర్ లోని పహల్గామ్ ఘటనకు నిరసనగా జూలపల్లి మండల కేంద్రంలో బస్టాండ్ చౌరస్తా వద్ద బిఆర్ఎస్ పార్టీ నాయకులతో కలిసి, నల్ల కండువాలు ధరించి, నిరసన తెలుపడం జరిగింది. ఈ సందర్భంగా రఘువీర్ సింగ్ మాట్లాడుతూ... భారతదేశం అంటేనే అహింస, శాంతి, స్వేచ్ఛ, సమానత్వానికి చిహ్నం అని, అలాంటి స్వచ్ఛమైన మన దేశంలో జమ్మూ కాశ్మీర్ లోని పహల్గామ్ ప్రాంతంలో పాకిస్తాన్ పెంచి పోషించిన ఉగ్రవాదులు భారతదేశం మీద కక్షతో కేవలం హిందువులను టార్గెట్గా చేస్తూ పేర్లు అడిగి మరీ అతి కిరాతకంగా చంపడం హేయమైన చర్య అని చాలా బాధాకరమైన విషయమని, ఇలాంటి సందర్భంలో కేంద్ర ప్రభుత్వం తక్షణమే స్పందించి, దీనిపై కఠిన నిర్ణయం తీసుకోవాలని, దానికి మా పూర్తి మద్దతు ఎల్లప్పుడూ ఉంటుందని, దేశ రక్షణలో భారతదేశ పౌరులుగా మేము ఎల్లప్పుడూ సిద్ధంగా ఉంటామని, మరణించిన వారి కుటుంబ సభ్యులకు మా ప్రగాఢ సానుభూతి తెలియజేస్తున్నాం అని అన్నారు.ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ పార్టీ మండల నాయకులు వీసారపు వెంకటేశం, తమ్మడవేణి మల్లేశం, గ్రామ శాఖ అధ్యక్షులు పొలగాని సతీష్, చొప్పరి శేఖర్, కన్నం రమేష్, నారగోని శంకరయ్య, లంక తిరుపతి, మెండ ఓదెలు, కొత్త శ్రీధర్, ర్యాకం భాస్కర్, లక్కాకుల శ్రీనివాస్, పూరెల్ల గంగయ్య, నిట్టు కొంరయ్య, నాయకులు చిగురు రవీందర్ రెడ్డి, తౌగరు శ్రీనివాస్, మెండ మల్లేశం, బండి రాజిరెడ్డి, మేర శ్రీనివాస్, ఎండి తాజోద్దీన్, మల్లెత్తుల కనుకయ్య, కల్లెపల్లి లింగయ్య, కోరుకంటి సంతోష్, సల్మాన్, వెంకటరమణ, అబ్బుమియ్య తదితరులు పాల్గొన్నారు.

## పిఏసిఎస్ కొనుగోలు కేంద్రాలను సందర్శించిన డిసిఒ



**చట్టం రెంజల్ :** రెంజల్ మండలంలోని రెంజల్, నీల ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘం కొనుగోలు కేంద్రాలను శనివారం జిల్లా సహకార అధికారి శ్రీనివాసరావు సందర్శించారు. కొనుగోలు కేంద్రాలను పరిశీలించి రైతులు యొక్క వరి ధాన్యాన్ని నమోదు చేసిన పుస్తకాలను, వరి ధాన్యాన్ని తూకం చేసే యంత్రాన్ని పరిశీలించారు. రైతులకు అన్ని సౌకర్యాలు అందుబాటులో ఉండే విధంగా చూడాలని ఆదేశించారు. రైతులు గోని సంచులు లేక, లారీలు సమయపాలన పాటించక తీవ్ర ఇబ్బందులకు గురి అవుతున్నామని తెలిపారు. జిల్లా సహకార అధికారి శ్రీనివాసరావు మాట్లాడుతూ రైతుల సమస్యలపై సానుకూలంగా స్పందించి ఉన్నతాధికారుల దృష్టికి చేర్చి సమస్యలు పరిష్కారం అయ్యేవిధంగా కృషి చేస్తానని హామీ ఇచ్చారు. రెంజల్, నీల ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘం ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన కొనుగోలు కేంద్రాలు ద్వారా కొనుగోలు చేసిన వరి ధాన్యాన్ని అనుమతి పొందిన రైస్ మిల్ పరిధిలో పరిమితి పూర్తి కావడంతో మిగిలిన వరి ధాన్యాన్ని అదనంగా వేరే రైస్ మిల్ అనుమతి ఇప్పించాలని రెంజల్, నీల పిఏసిఎస్ సిబ్బంది క్లస్టర్ అధికారి జియోద్దీన్ ని విజ్ఞప్తి చేశారు. క్లస్టర్ అధికారి జియోద్దీన్ సానుకూలంగా స్పందించి మిగిలిన వరి ధాన్యాన్ని ఉన్నత అధికారుల దృష్టికి చేర్చి ఇతర రైస్ మిల్ల అనుమతి పొందే విధముగా కృషి చేస్తానని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో రెంజల్ పిఏసిఎస్ అధ్యక్షులు మోహిముద్దీన్, నీల పిఏసిఎస్ అధ్యక్షులు మీర్జా ఇమామ్ బేగ్, సీఈఓ ఇంద్రసేన, రాందాస్, రైతులు, ప్రజలు, పిఏసిఎస్ కార్యాలయ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## పహెల్గామ్ ఉగ్రదాడిని తీవ్రంగా ఖండించిన టిపిటిఎఫ్




**చట్టం సిద్దిపేట ప్రతినిధి :** తెలంగాణ ప్రోగ్రెసివ్ టీచర్స్ ఫెడరేషన్ సిద్దిపేట జిల్లా శాఖ సమావేశం ఉపాధ్యాయ భవన్లో జిల్లా అధ్యక్షులు సిహెచ్. విజయేందర్ రెడ్డి అధ్యక్షతన ఈరోజు ఉదయం జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా హాజరైన టిపిటిఎఫ్ రాష్ట్ర అసోసియేట్ అధ్యక్షులు జి.తిరుపతిరెడ్డి మాట్లాడుతూ ఈనెల 22న కాశ్మీరులోని పహెల్ గామ్లో ఉగ్రవాదుల దాడిలో 26 మంది పర్యాటకులు మృతి చెందడం బాధాకరమని, ఈ ఉగ్రవాద దాడిని తీవ్రంగా ఖండిస్తున్నామన్నారు. ఉగ్రవాదం, మతోన్మాదం ముసుగులో అమాయక టూరిస్టులను హత్య చేయడం కిరాతకమైన చర్యఅని, మానవతా వాదులందరూ ఈ చర్యలను తీవ్రంగా ఖండించాలని అన్నారు, ఈ చర్యల పట్ల నిరసన తెలియజేస్తూ మృతులకు జిల్లా కమిటీ సభ్యులు రెండు నిమిషాలు మౌనం పాటించి శ్రద్ధాంజలి ఘటించారన్నారు. ఈ సందర్భంగా దేశంలో జరిగే ఉగ్ర వాద, మతోన్మాద కార్యక్రమాల్ని కేంద్ర ప్రభుత్వం అణిచివేయడం జరగాలని ,ఈ విషయాల పైన దృష్టి కేంద్రీకరించాలన్నారు. దేశంలో మరొకవైపు చత్తీస్గడ్, కర్రెగుట్టలపై ఆదివాసులపై జరుగుతున్న కగార్ ఆపరేషన్ను వెంటనే ఉపసంహరించుకోవాలని, మావోయిస్టు పార్టీతో శాంతి చర్చలు జరపి, శాంతియుత వాతావరణాన్ని నెలకొల్పాలని, అమాయక ఆదివాసుల ప్రాణాలు కాపాడాలని, కేంద్ర ప్రభుత్వాన్ని కోరారు. రాష్ట్ర కార్యదర్శి రాజయ్య మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం ఇవ్వాల్సిన ఐదు డీఏ లను పెండింగ్లో పెట్టి ఉపాధ్యాయ ఉద్యోగులను తీవ్ర నిరాశకు గురి చేస్తుందన్నారు. 2023 జూలై నుండి పిఆర్సి అమలు చేస్తూ, పెండింగ్ డీఏలను విడుదల చేస్తూ ఉత్తర్వులు ఇవ్వాలని డిమాండ్ చేశారు. లేనియెడల ఐక్య ఉద్యమాల ద్వారా పెద్ద ఎత్తున ఆందోళన చేపట్టి సమస్యలు పరిష్కరించుకుంటామని అన్నారు. రాష్ట్ర ప్రభుత్వం రాష్ట్రంలోని అన్ని ప్రాథమిక పాఠశాలలో ప్రీ ప్రైమరీ స్కూల్స్ ఏర్పాటు చేయాలని డిమాండ్ చేశారు. అన్ని మండలాల్లో ఉన్న ప్రాథమిక పాఠశాలలో ఈ పథకాన్ని అమలు చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా ప్రధాన కార్యదర్శి నరేందర్ జిల్లా కమిటీ సభ్యులు సత్యనారాయణ, నరసింహారెడ్డి, శివాజీ, మల్లేశం, అజీజ్, సత్య కృష్ణ, శ్రీనివాస్, రాములు, ప్రభాకర్, రాష్ట్ర కౌన్సిలర్లు రాజులు, జమీర్ మోహియొద్దీన్, రామస్వామి మండల నాయకులు సుధాకర్ రెడ్డి, రాజేందర్, వెంకటేశం, కనకయ్య, ఎల్లం తదితరులు పాల్గొన్నారు.

## బాధితులను భయభ్రాంతులకు గురి చేస్తున్నారు


- **నరేందర్ రెడ్డి చిట్ట ఒక్కటి ఒక్కటి బయట పెడతాం**
- **న్యాయబద్ధంగా 196 గజాలు కొనుగోలు చేశాను**
- **400 గజాలు కబ్జా చేసినట్టు మాట్లాడడం అవాస్తవం**
- **నరేందర్ రెడ్డి ఆరోపణలపై ఘాటుగా స్పందించిన కంసాన్పల్లి మున్నా**



**చట్టం షాద్ నగర్ ప్రతినిధి:** నేను కొనుగోలు చేసింది 400 గజాలు కాదు.. కేవలం 196 గజాలే. అది కూడా పూర్తిగా లీగల్గా. ఒకవేళ తప్పు చేసి ఉంటే, గ్రామ బొడ్రాయి దగ్గర ఏ శిక్షకైనా సిద్ధమే అని స్పష్టం చేశారు . కంసాన్పల్లి గ్రామ నివాసి మున్నా. శనివారం ఫరూక్నగర్ మండలం కంసాన్పల్లిలో గ్రామస్తులతో కలిసి మీడియాతో మాట్లాడిన ఆయన, మాజీ వైస్ ఎంపీపీ బసిరెడ్డి నరేందర్ రెడ్డి చేసిన ఆరోపణలపై ఘాటుగా స్పందించారు.తనపై చేస్తున్న ఆరోపణలు పూర్తిగా రాజకీయ ప్రేరితమై ఉన్నాయి అని మండిపడ్డారు. మీ వ్యాపార ప్రయోజనాల కోసం మీరు పార్టీలు మారినా, మేము కాదు. మేము ప్రజల కోసం పని చేసే కార్యకర్తలమూ, పార్టీ పట్ల నిబద్ధత గలవాళ్లం అన్నారు మున్నా.2013లో అబ్దుల్లా షరీఫ్ నుంచి 196 గజాల స్థలాన్ని లీగల్ డాక్యుమెంట్స్తో కొనుగోలు చేసినట్లు మీడియాకు డాక్యుమెంట్లు చూపించారు. దీన్ని 400 గజాల కబ్జాగా చిత్రీకరించడం అసత్యప్రచారం. నరేందర్ రెడ్డికి అన్ని వివరాలు తెలిసే ఉన్నాయి. అయినా ఇప్పుడు రాజకీయ లబ్ధి కోసమే ఇలా చేస్తూ నా పేరు నష్టపరిచే ప్రయత్నం చేస్తున్నారు అని వ్యాఖ్యానించారు.నరేందర్ రెడ్డి గ్రామ అభివృద్ధి కోసం 76 లక్షలు ఖర్చుపెట్టినట్టు చెబుతుండటం అవాస్తవమని, వాస్తవానికి ఆ డబ్బులు ఎన్నికల్లో గెలుపు కోసమే పెట్టారన్నది స్పష్టం చేశారు. మీరు తయారు చేసిన దొంగ డాక్యుమెంట్ల వల్ల గ్రామ యువత కోర్టుల చుట్టూ తిరుగుతోంది. ఇదంతా మీ వల్లే జరిగింది.. ఇప్పుడు నన్నే నిందించడం అన్యాయం అని ఆరోపించారు.మీ వెంచర్లలో 10 శాతం భూమిని ఎక్కడిచ్చారో చూపించండి. లేకపోతే మీ నిందలు పక్కన పెట్టండి. చెరువులు, ప్రభుత్వ భూముల్ని ఆక్రమించి లాభపడినవారే మీరు అని తీవ్రంగా మండిపడ్డారు.నరేందర్ రెడ్డి కుటుంబం పూర్వంలో చేసిన సేవలకు గౌరవం ఉందన్నా, ప్రస్తుత పద్ధతులు మంచివి కావని ఆయన సూచించారు. ప్రజల సమస్యలు, గ్రామ అభివృద్ధి కోసం పనిచేయాలనే ఉద్దేశం ఉంటే అందరితో కలిసి చేయాలి. అసత్య ప్రచారాలతో కాలం వెళ్లదీస్తే ఊరు నమ్మదు అని మున్నా స్పష్టం చేశారు.

## పాత టెండర్లతోనే 6 లేన్ల ట్రిపుల్ఆర్!

- **డీపీఆర్ను సవరిస్తున్న ఎన్హెచ్ఏఐ**
- **కొనసాగుతున్న ట్రాఫిక్ అధ్యయనం**



**చట్టం, హైదరాబాద్:** ప్రాంతీయ రింగ్ రోడ్డు (ట్రిపుల్ఆర్) ఉత్తర భాగాన్ని 6 లేన్లుగా నిర్మించేందుకు కేంద్ర ఉపరితల రవాణా, జాతీయ రహదారుల మంత్రిత్వశాఖ సూత్రప్రాయంగా అంగీకరించింది. దీంతో ఎన్హెచ్ఏఐ అధికారులు ఓవైపు ట్రాఫిక్ అధ్యయనం చేపట్టడంతోపాటు మరోవైపు ప్రస్తుతం 4 లేన్లుగా ఉన్న డీపీఆర్ (సమగ్ర ప్రాజెక్టు నివేదిక)ను 6 లేన్లకు అనుగుణంగా సవరిస్తున్నారు. అయితే, ఇప్పటికే రోడ్డు నిర్మాణానికి టెండర్లు పిలిచినందున మళ్లీ కొత్తగా టెండర్లు ఆహ్వానించకుండా వాటినే కొనసాగించాలని నిర్ణయించారు. రాష్ట్ర ప్రభుత్వ విజ్ఞప్తికి సూత్రప్రాయంగా ఆమోదం ట్రిపుల్ఆర్ను 4 లేన్లతో నిర్మిస్తే భవిష్యత్తులో ట్రాఫిక్ ఇబ్బందులు తలెత్తే అవకాశం ఉన్నందున 6లేన్లుగా ఏర్పాటు చేయాలని రాష్ట్ర ప్రభుత్వం కోరింది. ఆ విజ్ఞప్తికి కేంద్రం ఇటీవల సూత్రప్రాయంగా ఆమోదం తెలిపింది. దీంతో కేంద్రం ఆదేశాల మేరకు ఎన్హెచ్ఏఐ ట్రిపుల్ఆర్ను 6 లేన్లుగా మారుస్తూ డీపీఆర్ను సవరించడంతోపాటు ట్రిపుల్ఆర్ మార్గంలో ట్రాఫిక్పై అధ్యయనం చేపట్టింది. ఉత్తర భాగం నిర్మాణానికి ఇదివరకే టెండర్లను ఇదివరకే ఆహ్వానించినందున మళ్లీ కొత్తగా పిలిచే అవకాశం లేదని, సవరించిన డీపీఆర్కు అనుగుణంగా ఏజెన్సీలు తమ బిడ్ డాక్యుమెంట్లను సమర్పిస్తే సరిపోతుందని అధికారులు చెప్తున్నారు.

**దక్షిణ భాగానికి డీపీఆర్ల తయారీ**

ట్రిపుల్ఆర్ దక్షిణ భాగం నిర్మాణానికి రాష్ట్ర ప్రభుత్వం డీపీఆర్ను రూపొందిస్తున్నది. అందుకోసం ఇటీవల ఓ ఏజెన్సీని నియమించింది. వాస్తవానికి దక్షిణ భాగం పనులను చేపట్టేందుకు కేంద్రం సిద్ధంగా ఉన్నది. అయినప్పటికీ రాష్ట్ర ప్రభుత్వం డీపీఆర్ను తయారు చేయించడంలో ఆంతర్యం ఏమిటో అర్థం కావడంలేదని విమర్శలు వినిపిస్తున్నాయి.

## సొంత డబ్బులతో సీసీ రోడ్డు వేయించిన మాజీ జడ్పిటిసి పబ్బ మహేష్ గుప్తా



**చట్టం,శివ్వంపేట :** మెదక్ జిల్లా శివ్వంపేట మండల కేంద్రంలోని తూప్రాన్ నర్సాపూర్ ప్రధాన రహదారి నుండి శివ్వంపేట గ్రామంలో నికి రావడానికి లింకు రోడ్డు పూర్తిగా అధ్వానంగా తయారైంది. దీంతో గ్రామస్తులు తీవ్ర ఇబ్బందులకు గురవుతున్నారు. ఈ విషయాన్ని గ్రామస్తుల ద్వారా తెలుసుకున్న ప్రముఖ సంఘ సేవకులు, మాజీ జడ్పిటిసి సభ్యులు, మహేష్ గుప్తా వెంటనే స్పందించి గ్రామస్తులకు సౌకర్యంగా ఉండాలనే, ఉద్దేశంతో తన సొంత డబ్బులతో శనివారం నాడు జెసిపి, డోజర్, టిప్పర్ల ద్వారా మెటీరియల్ తెప్పించి సిసి రోడ్డు వెంటనే వేయించడం జరిగింది. అదేవిధంగా శివ్వంపేట పెద్ద చెరువు కట్ట పైనుండి వివిధ గ్రామాలకు చెందిన ప్రజలు వెళుతుంటారని చెరువు కట్ట కూడా అధ్వానంగా తయారైందని, ఆ చెరువు కట్టను కూడా తాను దగ్గరుండి బాగు చేయించానని మహేష్ గుప్త గుర్తు చేశారు. ఈ కార్యక్రమంలో తాజా మాజీ సర్పంచ్ పత్రాల శ్రీనివాస్ గౌడ్, ఉప సర్పంచ్ రాజీపేట పద్మా వెంకటేష్, గ్రామ కమిటీ అధ్యక్షులు లక్ష్మీనరసయ్య, నాయకులు బాసంపల్లి రామా గౌడ్, బాసంపల్లి పోచ గౌడ్, పత్రాల త్రినేష్ గౌడ్, సుదర్శన్ గౌడ్, మీనాజీపేట కుమార్, వేణు, చారి, వజ్జ హరి, సాయి, నవీన్ తదితరులు పాల్గొన్నారు.

## బాధిత కుటుంబాన్ని పరామర్శించిన ఎన్నారై కోనేరు శశాంక్



**చట్టం న్యూస్ మోస్రా :** నిజామాబాద్ జిల్లా బాన్సువాడ నియోజకవర్గ పరిధిలోని మోస్రా మండల కేంద్రంలో మోస్రా గ్రామంలో ప్రమాదవశాత్తు బిజెపి కార్యకర్త కుమ్మరి గంగాధర్ (42) రొండు రోజుల క్రితం మృతి చెందారు. స్థానిక బిజెపి నాయకుల ద్వారా విషయం తెలుసుకున్న ఎన్ఆర్ఐ కోనేరు శశాంక్ కార్యకర్త ఇంటికి వెళ్లి వారి కుటుంబ సభ్యులను పరామర్శించి ఓదార్చారు. ఎన్నారై బిజెపి నాయకులు కోనేరు శశాంక్ మాట్లాడుతూ కుటుంబ సభ్యులు అధైర్య పడవద్దని వారికి 10,000 రూపాయలు ఆర్థిక సహాయం చేసి వారి కుటుంబానికి అండగా ఉంటానని భరోసాని ఇచ్చి మృతి చెందిన కుమ్మరి గంగాధర్ కుమారులను పై చదువుల కోసం మీరు ఎంత చదువుకుంటే అంత సొంతంగా ఖర్చులు భరించి చదివిస్తానని వారికి మాట ఇవ్వడం జరిగింది. ఈ కార్యక్రమంలో మోస్రా మండల అధ్యక్షులు శ్రీకాంత్, మండల సీనియర్ నాయకులు భూపాల్ రెడ్డి, మాజీ ఉప సర్పంచ్ సుదర్శన్ గౌడ్, హన్మ గౌడ్, శ్రీహరి గౌడ్, లింగం, టైలర్ యోగి శ్రీను, సరే గణేష్, పోతన్న, మండల సీనియర్ నాయకులు, బిజెపి కార్యకర్తలు, కాలనీవాసులు తదితరులు పాల్గొన్నారు.

## రసాభాసగా మారిన ప్రజాభిప్రాయ సేకరణ..



**చట్టం రామాయంపేట :** రామయంపేట మెదక్ రోడ్డు నుండి ఎస్సీ కాలనీ వరకు మంజూరైన రోడ్డు 40 ఫీట్ల వెడల్పుతో వేయడం మానుకోవాలని బాధితులు, వ్యాపారులు డిమాండ్ చేశారు. శనివారం పట్టణంలోని మహంకాళి దేవస్థానంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు ప్రజాభిప్రాయ సేకరణ చేపట్టారు. ఈ కార్యక్రమానికి హాజరైన పలువురు వ్యాపారులు, ఇండ్లను కోల్పోతున్న బాధితులు పాల్గొన్నారు. 40 ఫీట్ల రోడ్డు కాకుండా అందరిని దృష్టిలో పెట్టుకొని వెడల్పు చేయాలని అన్నారు. తాము అభివృద్ధికి అడ్డుపడమని కానీ విచ్చలవిడిగా రోడ్డు వెడల్పు చేస్తే చాలామందిని నష్టపోతామని ఆవేదన వ్యక్తం చేశారు. ఈ విషయంలో తాము ఎట్టి పరిస్థితుల్లో వెనక్కు తగ్గమని స్పష్టం చేశారు. ఈ విషయంలో ఎమ్మెల్యే మైనంపల్లి రోహిత్ రావు కల్పించుకోవాలని విజ్ఞప్తి చేశారు. కేవలం కొంతమంది తమ స్వార్థం కోసం 40 ఫీట్ల రోడ్డు చేయాలని పట్టు పట్టడం సమంజసం కాదన్నారు. కొంతమంది లేనిపోని కారణాలు చెప్పి 40 ఫీట్ల రోడ్డు కోసం పట్టు పట్టడం జరుగుతుందని ఇది ఎమ్మెల్యేకు చెడ్డ పేరు వచ్చే విధంగా కొందరు వ్యవహరిస్తున్నారని పట్టణానికి చెందిన వ్యాపారి ఎనిశెట్టి సంతోష్ అన్నారు.ఈ క్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులకు కొంతమంది బాదితులకు వాగ్వాదం జరిగింది.

## చలో వరంగల్ సభ విజయవంతం చేద్దాం



**చట్టం నసురుల్లాబాద్ :** ఎమ్మెల్సీ కల్వకుంట్ల కవిత మాజీ ఎమ్మెల్యే బాజీరెడ్డి గోవర్ధన్ ఆదేశాల మేరకు కామరెడ్డి జిల్లా నసురుల్లాబాద్ మండల నాయకులు నర్సింహులు గౌడ్ ఓ పత్రికా ప్రకటన మాట్లాడుతూ, టిఆర్ఎస్ పార్టీ స్థాపించి 25 సంవత్సరాలు సందర్భంగా వరంగల్ లో నిర్వహించే, భారీ బహిరంగ సభకు గ్రామ గ్రామాన టిఆర్ఎస్ పార్టీ నాయకులు భారీ సంఖ్యలో బయలుదేరాలని ఆయన తెలియజేశారు. ఈ సమావేశంలో, ఎండి అఫ్రోజ్ , టీ కుర్ల సాయిలు, కురుమ గంగారం, మాడ లక్ష్మణ్ శంకర్ లక్ష్మణ్ సాయిలు కేసరి అంజయ్య డి సాయిలు, మండల పరిధిలోని వివిధ గ్రామాల టిఆర్ఎస్ పార్టీ నాయకులు తదితరులు పాల్గొన్నారు,

## ఐహెచ్ఆర్ఎఫ్ మెదక్ జిల్లా ఉపాధ్యక్షురాలుగా పిట్టల కళావతి



**చట్టం, తూప్రాన్ :** అంతర్జాతీయ మానవ హక్కుల సంస్థ( ఐహెచ్ఆర్ఎఫ్) ఇంటర్నేషనల్ హ్యూమన్ రైట్స్ ఫెడరేషన్ సంస్థలు మెదక్ జిల్లా మహిళా ఉపాధ్యక్షురాలుగా పిట్టల కళావతి నియామకం అయ్యారు. ఈ మేరకు సికింద్రాబాద్ వైష్ణవి హోటల్ లో ఏర్పాటుచేసిన అంతర్జాతీయ మానవ హక్కుల సమావేశం లో జాతీయ అధ్యక్షులు మరియు హైకోర్టు న్యాయవాది కొంగర అనిల్ కుమార్ చేతుల మీదుగా శ్రీమతి పిట్టల కళావతి గారిని మెదక్ జిల్లా ఉపాధ్యక్షురాలుగా (ఐహెచ్ఆర్ఎఫ్) ఇంటర్నేషనల్ హ్యూమన్ రైట్స్ ఫెడరేషన్ సంస్థలో నియమితులైనట్లు జాతీయ అధ్యక్షులు కొంగర అనిల్ కుమార్ ఒక ప్రకటనలో తెలిపారు. పిట్టల కళావతి తాను చేస్తున్న ప్రజా సేవలో మానవ హక్కుల పై పనిచేస్తున్న విధానమును సామాజిక సేవను గుర్తించి మెదక్ జిల్లా ఉపాధ్యక్షురాలుగా నియమించినట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో మెదక్ జిల్లా అధ్యక్షులు గురుకుల నరసింహులు, మెదక్ జిల్లా బృందము, రాష్ట్ర కార్యవర్గము పుచ్చల రాంబాబు, మహారాజు అంజలి, రమేష్ కుమార్, జాతీయ కమిటీ రాష్ట్ర కమిటీ తదితర బృందం నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## గురుకుల ఇంటర్ ప్రవేశాల దరఖాస్తులకు స్వీకరణ



**చట్టం, బోథ్ :** తెలంగాణ సాంఘిక సంక్షేమ గురుకుల విద్యాలయ సొసైటీ పరిధిలోని జూనియర్ కళాశాలలో 202526 విద్యా సంవత్సరానికి ఇంటర్ ఫస్టియర్ ప్రవేశానికి ఆన్లైన్లో దరఖాస్తులు స్వీకరిస్తున్నట్లు గురుకుల కళాశాల బాలికలు బోథ్ ప్రిన్సిపల్ జీ. సంగీత శనివారం ఒక ప్రకటనలో పేర్కొన్నారు. రాష్ట్ర వ్యాప్తంగా 239 గురుకుల జూనియర్ కళాశాలలు ఉండగా వీటిలో ఎం.పీ.సీ,బైపిసి,సి.ఈ.సి. ఎం.ఈ. సి.వోకేషనల్ కోర్సులు అందుబాటులో ఉన్నావని పేర్కొన్నారు. ఈ విద్య సంవత్సరంలో 10వ తరగతి ఉత్తీర్ణులైనా విద్యార్థులు మాత్రమే ఈ ప్రవేశానికి అర్హులని తెలిపారు. ఆసక్తి ఉన్న అభ్యర్థులు మే 15వ తేదీ వరకు సొసైటీ అధికారిక వెబ్ సైట్ లో దరఖాస్తు చేసుకోవాలని మరిన్ని వివరాల కోసం వెబ్ సైట్ tgswreis.telangana.gov.in సందర్శించాలని తెలిపారు.

CHATTAM NEWS
చట్టం
సంపూర్ణ స్వతంత్ర దినపత్రిక

## నేడు విద్యుత్ సరఫరాలో అంతరాయం



**చట్టం, నిజాంసాగర్ :** నిజాంసాగర్ మండలంలోని పలు గ్రామాలలో ఆదివారం విద్యుత్ సరఫరాలో అంతరాయం ఉంటుందని ఏఈ మోహన్ నాయక్ ఒక ప్రకటనలో తెలిపారు. 33 కేవీ నిజాంసాగర్ ఫీడర్ 132/33 కేవీ హెడ్వ్సాలుస్ సబ్‌స్టేషన్ నుండి 33 కేవీ పిట్లం సబ్ స్టేషన్ వరకు 33 కేవీ నిజాంసాగర్ ఫీడర్లొ లైన్ మరమ్మతుల కారణంగా ఆదివారం ఉదయం 6.00 గంటల నుండి మధ్యాహ్నం 12:00 గంటల వరకు విధ్యుత్ సరఫరాలో అంతరాయం ఏర్పడుతుందని తెలిపారు. 33/11 కేవీ మల్లూరు సబ్ స్టేషన్, 33/11 కేవీ నర్సింగ్ రావు పల్లి సబ్ స్టేషన్ పరిధిలో గల గ్రామాలు మల్లూరు, మల్లూరు తండా, వడ్డేపల్లి, వడ్డేపల్లి తండా, జక్కపూర్, నర్సింగ్ రావు పల్లి, మంగళూరు, వెల్గనూర్ గ్రామాల ప్రజలు, రైతులకు విద్యుత్ అంతరాయం ఏర్పడుతుండటంతో విద్యుత్ శాఖ సిబ్బందికి సహకరించాలని కోరారు.

## విధి నిర్వహణ లో ఉత్తమ సేవలకు అత్యున్నత పురస్కారం





**చట్టం రామగుండం కమిషనరేట్:** విధి నిర్వహణ లో ఉత్తమ సేవలకు అత్యుత్తమ పురస్కారం లభించింది. గంజాయి కేసులో నిందితుడు ఎస్ఆర్ఎస్ పి కెనాల్ లో దూకి పారిపోతుండగా ప్రాణాలకు తెగించి కెనాల్ లో దూకి నిందితుడిని పట్టుకొని గంజాయిని స్వాధీనం చేసుకున్న రామగుండం కమిషనరేట్ టాస్క్ ఫోర్స్ ఎస్ఐ యు. ఉపేందర్ కు రాష్ట్ర డిజిపి జితేందర్ నగదు రివార్డు అందజేశారు. హైదరాబాదులోని డిజిపి కార్యాలయంలో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో టాస్క్ ఫోర్స్ ఎస్ఐ ఉపేందర్, కానిస్టేబుల్ సంపత్ లకు నగదు రివార్డ్ అందజేశారు. విధి నిర్వహణలో నిందితుడిని ప్రాణాలకు తెగించి పట్టుకున్నందుకు డిజిపి జితేందర్ తో పాటు నార్కోటిక్స్ ఏడిజి సందీప్ శాండిల్య లు ఎస్సై ఉపేందర్ ను ప్రత్యేకంగా అభినందించారు. రివార్డ్ లు అందుకున్న టాస్క్ ఫోర్స్ ఎస్ఐ ఉపేందర్, కానిస్టేబుల్ సంపత్ లకు రామగుండం పోలీస్ కమీషనర్ అంబర్ కిషోర్ ఝా అభినందనలు, శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఏడీజీ లా అండ్ ఆర్డర్ మహేష్ భగవత్, ఏడిజి పర్సనల్ అనిల్, నార్కోటిక్స్ ఎస్పీ చెన్నూరి రూపేష్ తోపాటు పలువురు పాల్గొన్నారు.

## నూతన విగ్రహ ప్రాణప్రతిష్ఠ ఆహ్వానం



**చట్టం, భైంసా :** శ్రీ కోనేరు పోచమ్మ పోత లింగన్న విగ్రహ ప్రతిష్టాపన మహోత్సవ ఆహ్వానానికి కమిటీ సభ్యులు ఆహ్వానం పలికారు. నారాయణ్ రావు పటేల్ కు నిర్మల్ జిల్లా భైంసా పట్టణంలోని కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో కోనేరు పోచమ్మ పోత లింగన్న విగ్రహ ప్రతిష్టాపన మహోత్సవ ఆహ్వాన కార్యక్రమానికి ముధోల్ నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ ఇన్చార్జి మాజీ ఎమ్మెల్యే భోస్లే నారాయణ్ రావు పటేల్ కు ముఖ్య అతిథిగా పాల్గొనాలి అని ఆలయ కమిటీ సభ్యులు తెలిపారు. ఈ కార్యక్రమంలో యం.పిరాజీ, యస్ గౌతమ్, బి తులసి దాస్,యం అశోక్, యస్ గంగాధర్ తదితరులు పాల్గొన్నారు.

## షి టీమ్ భరోసా సెంటర్ అవగాహన సదస్సు



**చట్టం, నిర్మల్ ప్రతినిధి :** ముస్లిం ఏక్తా కమ్యూనిటీ సంఘం, షి టీమ్ నిర్మల్ ఆధ్వర్యంలో మహిళల అవగాహన సదస్సు ఏర్పాటు చేశారు. మహిళలలు బెదిరింపులకు గురికాకుండా, మానసికంగా శరీరకంగా, మహిళలు తమ యొక్క బాధను చెప్పుకోవడానికి ప్రభుత్వం షి టీమ్ సంస్థను స్థాపించారని నిర్మల్ ఎస్సై పిరీసిస్ తెలిపారు. నిర్మల్ ఎస్సై పిరీసిస్ విద్యార్థులలో గుడ్ టచ్ ఎలా ఉంటదో దాన్ని కూడా వివరించారు. తల్లిదండ్రులు విద్యార్థులు పాఠశాలలో తిరిగి వచ్చిన తర్వాత వారి గురించి క్షుణ్ణంగా అడిగి ప్రతి మాట తెలుసుకోవాలని భరోసా సెంటర్ సభ్యులు షి టీమ్ సభ్యులు తెలిపారు. భర్త అత్తమామల వేధింపులకు గురి కాకుండా మా దగ్గర వచ్చి దరఖాస్తు ఇస్తే అతి తొందరగా ఆక్షన్ తీసుకొని మీ కాపురంలో వెలుగును నింపే బాధ్యత మాది అని భరోసా సెంటర్ షి టీమ్ సభ్యులు భరోసా ఇచ్చారు. ముస్లిం ఏక్తా సంఘం తరపునుంచి నిర్మల్ ఎస్సై పిరీసీస్ మేడంకి షి టీమ్ సభ్యురాలు, భరోసా సెంటర్ సభ్యురాలకు ఘన సన్మానం చేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో ముస్లింఏక్తా సంఘం అధ్యక్షుడు షేక్ ముజాహిద్, సొసైటీ మహిళ అధ్యక్షురాలు రేష్మ మేడం ,హీన భరోసా సెంటర్ సభ్యులు, షి టీమ్ సభ్యురాలు తదితర సభ్యులు పాల్గొన్నారు.

## బాధిత కుటుంబానికి ఆర్థిక సాయం అందజేసిన మాజీ కౌన్సిలర్ పూర్ణ చారి



**చట్టం/పరకాల :** పరకాల మున్సిపాలిటీ 9వ వార్డులో నిరు పేద కుటుంబానికి చెందిన గుమలాపురం సారయ్య అనారోగ్యంతో మృతిచెందగా విషయం తెలుసుకున్న స్థానిక 9 వ వార్డు తాజా, మాజీ కౌన్సిలర్, బిజెపి ఓబీసీ మోర్చా హనుమకొండ జిల్లా అధ్యక్షుడు బెజ్జంకి పూర్ణ చారి శనివారం వారి ఇంటికి వెళ్లి 50 కిలోల బియ్యం, నిత్యవసర వస్తువుల తో పాటు ఆర్థిక సహాయం చేసి వారి కుటుంబ సభ్యులను పరామర్శించారు. తన వార్డు ప్రజలు కష్టాల్లో ఉంటే వెంటనే ఆదుకునే ఆపద్బాంధవుడు 9వ వార్డు కౌన్సిలర్ పూర్ణ చారి అని కాలనీవాసులు అభినందించారు.ఈ కార్యక్రమంలో మృతుడు సారయ్య భార్య మరియమ్మ, కుమారులు గుమలాపురం, వీరాస్వామి, రవితేజ, కడారి నాని, లక్ష్మి, ఈశ్వరమ్మ, రాజేశ్వరి, సీత, వార్డు ప్రముఖులు మార్త బిక్షపతి, దార్న నారాయణదాసు, దాసరి వెంకన్న, సంఘ నరేష్, బూర వెంకటేశ్వర్లు, వావిలాల రాజయ్య, సామల బిక్షపతి, తదితరులు పాల్గొన్నారు.

## జాన్ పాక లో ఎక్సైజ్ దాడులు..



**చట్టం /పరకాల:** పరకాల ఎక్సైజ్ స్టేషన్ పరిధిలోని గీసుకొండ మండలం జాన్ పాక లో ఎక్సైజ్ సీఐ తాతాజీ ఆధ్వర్యంలో దాడులు నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. గుడుంబా అమ్ముతున్న ఇద్దరిని అరెస్ట్ చేసి వారివద్దనుండి (25) లీటర్ల గుడుంబా స్వాధీనం చేసుకొని, గుడుంబా తయారీకై నిల్వ ఉంచిన (300) లీటర్ల చక్కెర పానకంను ధ్వంసం చేసినట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎక్సైజ్ ఎస్సై వై. జ్యోతి, ఎక్సైజ్ సిబ్బంది శ్రీనివాస్, రవీందర్, విజయ్ కుమార్, పృథ్వి,శ్రీనాథ్, ప్రశాంత్, సుమన్, తదితరులు పాల్గొన్నారు.

# కేంద్ర ప్రభుత్వం తక్షణమే జనగణన తో పాటు కుల గణన చేయాలి

- **తాటిపాముల వెంకట రాములు**
- **బీసీ హక్కుల సాధన సమితి రాష్ట్ర అధ్యక్షులు**




**చట్టం భూపాలపల్లి ప్రతినిధి :** కేంద్ర ప్రభుత్వం తక్షణమే జన గణన తో పాటు కుల గణన కూడా చేయాలని కుల జనాభా ఆధారంగా బడ్జెట్లో నిధులు కేటాయించాలని కేంద్ర ప్రభుత్వం బీసీ మంత్రిత్వ శాఖను ఏర్పాటు చేసి బీసీ అభివృద్ధికి తోడ్పడాలని తాటిపాముల వెంకట్ రాములు పిలుపునిచ్చారు. శనివారం రోజున హన్మకొండ బాలసముద్రం లోని సిపిఐ కార్యాలయంలో బీసీ హక్కుల సాధన సమితి ఆధ్వర్యంలో బీసీ సంఘాల రౌండ్ టేబుల్ సమావేశం బీసీ హక్కుల సాధన సమితి హనుమకొండ జిల్లా అధ్యక్షులు బత్తిని సదానందం అధ్యక్షతన జరిగింది. సమావేశమునకు ముఖ్యఅతిథిగా హాజరైన వెంకట రాములు మాట్లాడుతూ చట్టసభలలో 50 శాతం రిజర్వేషన్లు బీసీలకు కల్పించాలని డిమాండ్ చేశారు. అనంతరం సాయిని నరేందర్ ఓబీసీ ఆల్ ఇండియా జాక్ చైర్మన్ మాట్లాడుతూ బీసీలకు విద్యా ఉద్యోగాలలో స్థానిక సంస్థలలో కామారెడ్డి డిక్లరేషన్ లో పేర్కొన్నట్టు తక్షణమే 42% రిజర్వేషన్లు కల్పించాలని పాలకుల డిమాండ్ చేశారు. ఎస్సీ ఎస్టీ బీసీలు ఐక్య పోరాటాలు చేసి హక్కులు సాధించుకోవాలని పిలుపునిచ్చారు. బానిస దోపిడీ స్వభావ భావజాలాన్ని నిరోధించుటకు భౌతిక భావజాలాన్ని విస్తృత ప్రాచుర్యంలోకి తేవాలన్నారు. రాజ్యాధికారమే సకల సమస్యలకు పరిష్కారం అని అందుకు ఇండియా కూటమిలాంటివి మరింత బలపడాలని పేర్కొన్నారు. బట్టి శ్యామ్ యాదవ్ బీసీ సంక్షేమ సంఘం ఉమ్మడి వరంగల్ జిల్లా అధ్యక్షులు మాట్లాడుతూ జనాభాలో 90 శాతం గా ఉన్న బీసీ సమాజం పది శాతం గా ఉన్న ఎక్కువ కులం చే పాలించబడడం విచారకరమన్నారు. దేశంలో వేయబడిన అన్ని బీసీ కమిషన్లు బీసీలకు 50 శాతం రిజర్వేషన్లు కల్పించాలని సూచించినప్పటికీ పాలకులు పాటించడం లేదని ధ్వజమెత్తినారు దొమ్మాటి ప్రవీణ్ కుమార్ భారత్ బచావో నాయకులు మాట్లాడుతూ బీసీలు అంటే బెస్ట్ క్లాస్ నైపుణ్యత కలిగిన బీసీలను పాలకులు కావాలని ఆర్థికంగా సాంఘికంగా వెనకకు నెట్టివేసి వెనుకబడిన తరగతులను ఎద్దేవ చేస్తున్నారని మండిపడినారు. సైంటిఫిక్ స్టూడెంట్ ఫెడరేషన్ చార్వాక మాట్లాడుతూ కులము లేని మతము లేని సమాజం కొరకు విజ్ఞానవంతమైన సమాజాన్ని నిర్మించుకోవడం ద్వారా బీసీ సమాజం చైతన్యవంతమైతే విప్లవం అనివార్యమని పేర్కొన్నారు. నేదునూరి రాజమౌళి బీసీ హక్కుల సాధన సమితి హన్మకొండ జిల్లా ప్రధాన కార్యదర్శి మాట్లాడుతూ కేంద్ర ప్రభుత్వం కులగనన చేసి బీసీ బిల్లు పెట్టాలి పార్లమెంటులో పెట్టి తొమ్మిదవ షెడ్యూల్లో చేర్చి కోర్టు అడ్డంకులను నిరోధించాలని తెలిపారు. జనాభా ఆధారంగా బడ్జెట్ కేటాయింపులు పార్లమెంటు అసెంబ్లీ రాజ్యసభ విధాన సభలలో జనాభా ఆధారంగా కేటాయింపులు ఉండాలని డిమాండ్ చేశారు. తమిళనాడు మాదిరిగా బీసీ రిజర్వేషన్లు రాష్ట్ర ప్రభుత్వం అమలు చేయాలని కోరారు. దేశవ్యాప్తంగా నేటికీ బీసీ కులాలు వెనుకబడి ఉండడానికి పాలకవర్గాలు అవలంబించే బీసీ,ప్రజా వ్యతిరేక విధానాలే కారణమన్నారు మహిళా లకు 33% రిజర్వేషన్లు ఆమోదించి అటుకెక్కించారని ఆవేదన వెలిబుచ్చారు. ఈ సమావేశంలో బైరి తిరుపతి మద్ది రాజారాం బి రమేష్, టి ప్రశాంత్, పి రామ్ గోపాల్ చారి, జి రాజేందర్, పాలబిందల సాత్విక్, వెంకటేష్ పులి తదితరులు పాల్గొన్నారు.

## జవహర్ లాల్ స్టేడియం లో 'మాబ్ ఆపరేషన్' మాక్ డ్రిల్ ప్రాక్టిస్



**చట్టం రామగుండం కమిషనరేట్:** అక్రమంగా గుమిగూడిన జన సమూహాలను కంట్రోల్ చేయుటకు, అవాంఛనీయ సంఘటనలు పోలీసుల దృష్టికి వచ్చినప్పుడు, (144) 163 బిఎన్ఎన్ఎస్ సెక్షన్ అమల్లో ఉన్న సందర్భంలో ప్రజల శాంతి భద్రతల నేపథ్యంలో పోలీసులు ఏ విధంగా స్పందించాలి, అక్రమ జన సమూహాలను ఏ విధంగా చెదరగొట్టాలి అనే వ్యూహంలో భాగంగా రామగుండము పోలీస్ కమీషనర్ అంబర్ కిషోర్ ఝా ఆదేశాల మేరకు రామగుండము గోదావరిఖని లోని జవహర్లాల్ నెహ్రూ స్టేడియం గ్రౌండ్ లో గోదావరిఖని ఏసీపీ ఎం. రమేష్ ఆధ్వర్యంలో గోదావరిఖని సబ్ డివిజన్ గోదావరిఖని వన్ టౌన్, రామగుండంసర్కిల్ సివిల్ పోలీసులకు మాబ్ ఆపరేషన్మాక్ డ్రిల్ ప్రాక్టీస్ నిర్వహించారు.ఈ కార్యక్రమం కు పెద్దపల్లి డిసిపి కర్ణాకర్ ముఖ్యఅతిథిగా హాజరై సిబ్బంది తో మాట్లాడారు.ఈ సందర్భంగా డీసీపీ మాట్లాడుతూ.... ప్రజల, ప్రభుత్వ ఆస్తులు ద్వంసం చేస్తూ విధ్వంసానికి పాల్పడుతున్న సందర్భాల్లో సమయస్ఫూర్తితో వ్యవహరిస్తూ, జన సమూహాలను నియంత్రించి శాంతిభద్రతలను ఎలా నియంత్రించాలన్న వాటిపై మాబ్ ఆపరేషన్ మాక్ డ్రిల్ ప్రాక్టీస్ ముఖ్య ఉద్దేశాన్ని సిబ్బందికి డీసీపీ వివరించారు.మాబ్ ఆపరేషన్ మాక్ డ్రిల్ ముఖ్య ఉద్దేశం శాంతి భద్రతలకు విఘాతం కలిగినప్పుడు, ఘర్షణలు తలెత్తినప్పుడు శాంతిభద్రతలను పరిరక్షించడానికి పోలీస్ శాఖ ఎలా వ్యవహరిస్తుంది? ఘర్షణలకు పాల్పడిన వారిపై ఏవిధంగా చర్యలు తీసుకుంటారు? అనే దాని గురించి అవగాహన కల్పించేందుకు మాక్ డ్రిల్ నిర్వహించినట్లు డీసీపీ చెప్పారు. మాబ్ ఆపరేషన్ డ్రిల్ లో ఓ వైపు ప్లకార్డులు చేతపట్టిన ఆందోళనకారులు, అల్లరి మూకలు మరోవైపు వారిని ఎదుర్కొనేందుకు సిద్ధమైన పోలీసులు జన సమూహాలను కంట్రోల్ చేసేందుకు మొదటగా హెచ్చరికలు వినకపోతే మెజిస్ట్రేట్ అనుమతి, ఉన్నతాధికారుల అనుమతితో భాష్పవాయువు ప్రయోగించడం, ఆ తర్వాత ఫైర్ డిపార్ట్మెంట్ వారితో వాటర్ కెనాన్ వారిపై ప్రయోగించడం, ఉద్రిక్త పరిస్థితుల్లో తనను తాను రక్షించుకుంటూ లాఠీ ఛార్జీ చేపట్టడం, ప్లాస్టిక్ పెల్లెట్స్ ఫైరింగ్ చేయడం అప్పటికీ పరిస్థితి అదుపులోకి రాకపోతే ఫైరింగ్ చేయడం వంటివి ఆర్ ఎస్ఐ శివ కుమార్, హెడ్ కానిస్టేబుల్ రఫీ లు సివిల్ సిబ్బందితో ప్రాక్టిస్ చేపించడం జరిగింది. ఈ కార్యక్రమం లో గోదావరిఖని ఏసీపీ ఎం. రమేష్, గోదావరిఖని వన్ టౌన్ ఇన్స్పెక్టర్ ఇంద్ర సేనా రెడ్డి, రవీందర్ రామగుండం సీఐ ప్రవీణ్ కుమార్, ట్రాఫిక్ ఇన్స్పెక్టర్ రాజేశ్వర్ రావు, గోదావరిఖని ఎస్ఐ రమేష్, భూమేష్, ఏస్టీపీసీ ఎస్ఐ ఉదయ్ కిరణ్, మానస, రామగుండం ఎస్ఐ సంధ్య రాణి, అంతర్గం ఎస్ఐ వెంకట్, ఆర్ఎస్ఐ శివ కుమార్, సివిల్ సిబ్బంది పాల్గొన్నారు.

## భూవివాదాల పరిష్కారానికి శాశ్వత మార్గం... భూభారతి చట్టం



**చట్టం, షాద్ నగర్ ప్రతినిధి:** రంగారెడ్డి జిల్లా కొత్తూరు మున్సిపాలిటీ ఆవరణలో శనివారం భూభారతి చట్టంపై అవగాహన సదస్సు నిర్వహించారు.ముఖ్యఅతిథులుగా రంగారెడ్డి జిల్లా కలెక్టర్ సి. నారాయణరెడ్డి, షాద్‌నగర్ ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్ హాజరై చట్టంలోని ముఖ్యాంశాలపై మాట్లాడారు. స్థానిక ఆర్డీవో ఎన్ఆర్ సరిత అధ్యక్షతన ఈ కార్యక్రమం జరిగింది. జిల్లా కలెక్టర్ నారాయణరెడ్డి మాట్లాడుతూ...భూవివాదాలకు శాశ్వత పరిష్కారంగా రాష్ట్ర ప్రభుత్వం భూభారతి చట్టం-2025 ప్రవేశపెట్టిందన్నారు.23 సెక్షన్లు, 18 నిబంధనలు కలిగిన ఈ చట్టం ద్వారా భూముల వివరాలు, హద్దులు, హక్కులను సమగ్రంగా నమోదు చేయనున్నట్లు చెప్పారు.రిజిస్ట్రేషన్, మ్యూటేషన్‌కు ముందుగా భూమి సర్వే, మ్యాప్ తయారీ తప్పనిసరి అవుతుందని తెలిపారు.ఎకరాకు రూ.2500 మ్యూటేషన్ రుసుము ఉంటుందని వెల్లడించారు.సాదా బైనామాలు, వారసత్వ భూముల మ్యూటేషన్ సమస్యల పరిష్కారానికి చట్టం కీలకంగా నిలుస్తుందన్నారు. గ్రామాల్లో రెవెన్యూ సదస్సులు నిర్వహించి రైతులకు చట్టంపై అవగాహన పెంచుతామన్నారు. రైతుల హక్కులకు హామీగా భూభారతి చట్టం. ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్ దేశంలో ఏ రాష్ట్రంలో లేనివిధంగా, రైతులకు భూమిపై హక్కులు, భద్రత కల్పించేందుకు తెలంగాణ ప్రభుత్వం భూభారతి చట్టాన్ని తెచ్చిందన్నారు.గతంలో ఉన్న ధరణి వ్యవస్థలో అనేక లోపాలు ఉన్నాయని, వాటిని సవరించి కొత్త చట్టాన్ని రూపొందించామని తెలిపారు. భూముల రికార్డుల నిర్వహణ బాధ్యతను రెవెన్యూ శాఖ తీసుకుంటుందని చెప్పారు.ప్రతి రైతుకు భూధార్ కార్డు ఇవ్వనున్నట్లు పేర్కొన్నారు.వీఆర్వో వ్యవస్థను తిరిగి పునరుద్ధరించేందుకు ప్రభుత్వం సన్నద్ధమవుతోందన్నారు. ధరణిలో లేనిది... భూభారతిలో అప్పీల్ వ్యవస్థ ఉంది, ఎంఆర్ఓ తప్పులు చేస్తే ఆర్డీవో సవరించగలరని వివరించారు.లైసెన్స్‌డ్ సర్వేయర్లకు శిక్షణ ఇచ్చి సర్వే ప్రక్రియ శాస్త్రీయంగా చేపట్టనున్నట్లు చెప్పారు.భూభారతి చట్టం రైతులకు వాస్తవమైన సాయం అందించే చట్టంగా నిలుస్తుందన్నారు.రైతులు అడిగిన సందేహాలకు కలెక్టర్, ఎమ్మెల్యే స్పష్టమైన సమాధానాలు ఇచ్చారు. ఈ కార్యక్రమంలో మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ మహమ్మద్ అలీ ఖాన్ బాబర్, స్థానిక నాయకులు సుదర్శన్ గౌడ్, డోలి రవీందర్, మున్సిపల్ కమిషనర్ బాలాజీ, తహసిల్దార్ రవీందర్ రెడ్డి, ఎంపీడీవో అరుణధతి, పలు గ్రామాల ప్రజాప్రతినిధులు, అధికారులు, రైతులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

## పోలీస్ హెడ్ క్వార్టర్స్ ఆవరణలో బహిరంగ వేలంపాట

**చట్టం వికారాబాద్ ప్రతినిధి :** వికారాబాద్ జిల్లా పోలీస్ హెడ్ క్వార్టర్స్ ఆవరణలో జిల్లా ఎస్పీ కె. నారాయణ రెడ్డి ప్రత్యక్ష పర్యవేక్షణలో, పోలీస్ శాఖకు చెందిన వాహనాల పాత టైర్లు, ట్యూబులు, బ్యాటరీలు, ఇతర పనికిరాని వాహనాల విడి భాగాల బహిరంగ వేలంపాటను విజయవంతంగా నిర్వహించారు. ప్రభుత్వ ఆస్తుల విషయంలో పూర్తి పారదర్శకత పాటించాలనే ఉద్దేశ్యంతో, ప్రభుత్వ నిబంధనల మేరకు ఈ వేలం నిర్వహించినట్లు ఎస్పీ గారు తెలిపారు. ఈ సందర్భంగా జిల్లా ఎస్పీ కె. నారాయణ రెడ్డి మాట్లాడుతూ, "ప్రభుత్వ నిబంధనలను ఖచ్చితంగా పాటిస్తూ, పూర్తి పారదర్శకతతో ఈ బహిరంగ వేలం ప్రక్రియను నిర్వహించాము. పోలీస్ శాఖ ఆధీనంలో ఉండి, వినియోగానికి పూర్తిగా పనికిరాని పాత టైర్లు, ట్యూబులు, బ్యాటరీలు, ఇతర విడి భాగాలను ఈ విధంగా వేలం వేయడం ద్వారా వాటిని నియమ నిబంధనల ప్రకారం తొలగించడం జరుగుతుంది. ఈ వేలం ప్రక్రియ ఎటువంటి అవాంతరాలు లేకుండా ప్రశాంత వాతావరణంలో, నిష్పక్షపాతంగా ముగిసిందన్నారు. వేలంలో పాల్గొని సహకరించిన వ్యాపారులందరికీ మా ధన్యవాదాలు అని ఎస్పీ పేర్కొన్నారు. ఈ వేలంపాట ప్రక్రియను పోలీస్ అధికారులు మరియు సిబ్బంది సమక్షంలో నిబంధనలకు అనుగుణంగా పూర్తి చేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో ఏఆర్ డిఎస్పి వీరేశ్, ఆర్ఐ లు అంజాత్ పాషా, డేవిడ్ విజయ్ లు, ఇతర పోలీస్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.



## ఉగ్రవాదులను కూకటి వేళ్ళతో సహా ఏరి పారేయండి



**చట్టం రామగుండం :** కాశ్మీర్లో జరిగిన ఉగ్ర దాడికి వ్యతిరేకంగా అమరులైన హిందూ పర్యాటకులకు అశ్రు నివాళులర్పిస్తూ ఆమెన్ జస్టిస్ ఫర్ సిటిజెన్స్ హ్యూమన్ రైట్స్ అండ్ వరల్డ్ సోషల్ పీస్ కౌన్సిల్ పెద్దపెల్లి జిల్లా అధ్యక్షుడు పుల్లూరి నర్సింగరావు నివాళులర్పించారు. పిరికిపందలైన ఉగ్రవాదులు ఉగ్రరూపం దాల్చి అమాయకుల ప్రాణాలను పొట్టన పెట్టుకున్న ఈ దుశ్చర్యను దీనికి సహకరించే దుష్టశక్తులను అంతమందించడానికి దేశమంతా ఏకమై హిందువులంతా ఏకమై ఏక తాటిగా నడవాలని పిలుపునిచ్చారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ... జమ్మూ కాశ్మీర్ పహెల్గామ్ లో జరిగిన ఉగ్రదాడి చాలా బాధాకరం మేము ఈ ఉగ్రవాదుల దాడిని తీవ్రంగా ఖండిస్తున్నాము దేశ సమగ్రతను కాపాడుకునే బాధ్యత మనందరి మీద ఉంది ఇలాంటి సమయంలో దేశ ప్రజలంతా సమైక్యంగా నిలబడాలి ముఖ్యంగా ఈ దాడిలో 28 మంది అమాయక ప్రజలు ప్రాణాలు కోల్పోయారు వారి ఆత్మకు శాంతి చేకూరాలని మేము ప్రార్థిస్తున్నాము అలాగే కాల్పుల్లో గాయపడిన వారు త్వరగా కోలుకోవాలని భగవంతునిప్రార్థిస్తున్నాను. కాశ్మీర్ లో జరిగిన మరణకాండ కు కారకులైన వారిని కూకటి వేళ్ళతో సహా ఉగ్రవాదులను త్వరగా పట్టుకొని అత్యంత కిరాతకంగా శిక్షించాలని మేము, యావత్ భారతదేశం కోరుకుంటుంది. ఇలాంటి సంఘటనలు ఇంకెప్పుడు జరగకుండా ఉగ్రవాదుల పై కఠిన చర్యలు తీసుకోవాలని అలాగే ఈ ఉగ్రవాదులకు అండగా ఉన్న పాకిస్తాన్ పై కఠిన చర్యలు తీసుకోవాలని కేంద్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. కాశ్మీర్ చూడ్డానికి వచ్చిన పర్యాటకులపై ఉగ్రవాదుల దాడులలో 28 మంది ప్రాణాలు కోల్పోయారు అంతే కఠినంగా ప్రభుత్వం ఉగ్రవాదులను మట్టు పెట్టాలని కోరారు. మన దేశ ప్రజలందరూ ఏకం కావాలని ఐకమత్యంగా ఉండాలని పిలుపునిచ్చారు.

## బంగారు తెలంగాణ కోరుకుంటున్నారు..




**(చట్టం ప్రతినిధి కామారెడ్డి):** రాష్ట్ర ప్రజలు బంగారు తెలంగాణ కావాలని కోరుకుంటున్నారని జిల్లా గ్రంధాలయ సంస్థ మాజీ చైర్మన్ ఎదురుగట్ల సంపత్ గౌడ్ అన్నారు. శనివారం ఆయన వరంగల్ జిల్లాలోని ఎల్కతుర్తి సభా వేదికకు చేరుకొని మాట్లాడారు. ప్రపంచ దేశాలు కేసీఆర్ సభలో ఏం మాట్లాడతారని ఉత్కంఠతో ఎదురుచూస్తున్నారని చెప్పారు. భారీ ఎత్తున సభ ప్రాంగణం ఏర్పాటు చేయడం జరిగిందని ఆయన తెలిపారు. అదేవిధంగా సభ ఏర్పాట్లను కూడా పరిశీలించినట్లు ఆయన తెలిపారు. పల్లె పల్లె వాడవాడలా సంతోషంగా సభకు రావడానికి సిద్ధంగా ఉన్నారని చెప్పారు .టీఆర్ఎస్ అభిమానులు, కార్యకర్తలు రావడానికి ఏర్పాట్లు చేస్తున్నట్లు ఆయన చెప్పారు. ఈ సభకు పెద్ద ఎత్తున హాజరై విజయవంతం చేయాలని ఆయన కోరారు. ఆయనతోపాటు మార్కెట్ కమిటీ మాజీ చైర్మన్ సర్వపూర్ సత్యం ఉన్నారు

## రోడ్డు ప్రమాదాల నివారణకు యాక్సిడెంట్ రిజొల్యూషన్ టీం ఆధ్వర్యంలో తనిఖీ



**చట్టం గాంధారి :** కామారెడ్డి జిల్లా గాంధారి మండల కేంద్రంలో గత కొన్ని రోజుల నుండి జరుగుతున్న ప్రమాదాలు ఎలా జరుగుతున్నాయి. ఏదైనా రోడ్డు భద్రత సంబంధించిన చర్యలు, జాగ్రత్తల గురించి ఆర్ టీ ఏ ఆక్సిడెంట్ రిసొల్యూషన్ టీం ఆధ్వర్యంలో తనిఖీ చేసి కొన్ని సలహాలు సూచనలు చేశారు. ఈ విషయమై ముఖ్యంగా గాంధారి పట్టణంలో ఖచ్చితంగా స్పీడ్ బ్రేకర్లు, స్ట్రిప్స్ వేయవలెనని టీం సూచనలు చేయడం జరిగింది. ఈ సలహాల కార్యక్రమంలో సదాశివ నగర్ సిఐ సంతోష్ కుమార్, అసిస్టెంట్ మోటార్ వెహికల్ ఇన్స్పెక్టర్ బిక్షపతి, ఆర్ అండ్ బి ఏ ఈ రవితేజ, గాంధారి ఎస్సై ఆంజనేయులు, కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు తూర్పు రాజులు, మాజీ సర్పంచ్ మమ్మాయి సంజీవ్ యాదవ్, ప్రజా ప్రతినిధులు పాల్గొన్నారు.

## అబ్దుల్లాపూర్మెట్ లో జై భాపు జై భీమ్ జై సంవిధాన్

**చట్టం, అబ్దుల్లాపూర్మెట్ :** భారత రాజ్యాంగాన్ని పరిరక్షించాల్సిన బాధ్యత మనందరిపై ఉందని కాంగ్రెస్ యువ నాయకుడు, ఇబ్రహీంపట్నం ఎమ్మెల్యే మల్ రెడ్డి, రంగారెడ్డి తనయుడు మల్ రెడ్డి అభిషేక్ రెడ్డి అన్నారు. అబ్దుల్లాపూర్మెట్ మండల కేంద్రంలో మాజీ ఎంపీపీ బుర్ర రేఖ మహేందర్ గౌడ్, మాజీ జడ్పీటీసీ బింగి దాసు గౌడ్ ఆధ్వర్యంలో నిర్వహించిన జై భాపు జై భీమ్ జై సంవిధాన్ కార్యక్రమానికి మల్ రెడ్డి అభిషేక్ రెడ్డి, ఇబ్రహీంపట్నం ప్రోగ్రాం ఇంచార్జి, రాష్ట్ర సెట్విన్ కార్పొరేషన్ చైర్మన్ గిరిధర్ రెడ్డి ముఖ్య అతిథులుగా హాజరయ్యారు. ఈ సందర్భంగా అబ్దుల్లాపూర్ మెట్ మండల చౌరస్తా నుండి బి.ఆర్. అంబేద్కర్ విగ్రహం వరకు ర్యాలీ నిర్వహించారు. అనంతరం అంబేద్కర్ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా మల్ రెడ్డి అభిషేక్ రెడ్డి మాట్లాడుతూ.. రాజ్యాంగ విలువలపై ప్రజల్లో అవగాహన పెంచడమే లక్ష్యమని, ప్రజాస్వామ్యాన్ని రక్షించుకోవడానికి రాహుల్ గాంధీ జై బాపు జై భీమ్ జై సంవిధాన్ నినాదానికి పిలుపునిచ్చినట్లు తెలిపారు. ప్రతి ఒక్క పౌరుడు భారత రాజ్యాంగాన్ని కాపాడి సత్యం, అహింస భావాలను పాటిస్తూ మహాత్మా గాంధీ, అంబేద్కర్ ఆలోచన విధానాన్ని అనుసరించి సమ సమాజ నిర్మాణం కోసం పాటుపడాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో గడ్డి అన్నారం మార్కెట్ కమిటీ చైర్మన్ చిలుక మధుసూదన్ రెడ్డి, వైస్ చైర్మన్ సీహెచ్.భాస్కరా చారి, మండల పార్టీ అధ్యక్షుడు కొత్త ప్రభాకర్ గౌడ్, నియోజకవర్గ యువజన కాంగ్రెస్ అధ్యక్షుడు వెదిరే సికెందర్ రెడ్డి, సీనియర్ నాయకులు ఈసీ శేఖర్ గౌడ్, ముత్యాల రాజశేఖర్,మాజీ కౌన్సిలర్ సిద్దంకి కృష్ణారెడ్డి, స్థానిక మండల పార్టీ నాయకులు,మాజీ ఎంపీటీసీ వెంకటేష్, మాజీ సర్పంచ్ ఏళ్ల బాల్ రెడ్డి, మాజీ కో ఆప్షన్ మెంబర్ గౌస్ పాషా, భాస్కర్ గౌడ్, మండల కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.



# మోర్ సూపర్ మార్కెట్ లో మోసాలు

- కాలం చెల్లిన తిను బండారాల విక్రయం
- నామమాత్రంగా కొనసాగుతున్న ఆహార భద్రత తనిఖీలు
- మారని సూపర్ మార్కెట్ల తీరు
- రిలయన్స్ సూపర్ మార్కెట్ ఘటన మరువక ముందే మోర్ సూపర్ మార్కెట్లో ఘటన
- మోర్ సూపర్ మార్కెట్ పై
- చర్యలు తీసుకోవాలని కోరుతున్న వినియోదారులు

**చట్టం వికారాబాద్ ప్రతినిధి :** కాలం చెల్లిన తినుబండారాలను విక్రయిస్తున్న మోర్ సూపర్ మార్కెట్. మోర్ లో అన్ని మోసాలే, వినియోదారులు పెద్ద పెద్ద సూపర్ మార్కెట్లకు వెళ్లి ఎక్స్పైరీ డేట్ చూసుకోకుండానే వస్తువులు, తినుబండారాలు కొనుగోలు చేయడం అలవాటుగా మారింది. పెద్ద సూపర్ మార్కెట్లో ప్రెస్ ఐటెం దొరుకుతాయని వినియోదారులు భావిస్తారు. కానీ వికారాబాద్ జిల్లా వికారాబాద్ మున్సిపల్ కేంద్రంలో ఆలంపల్లి రోడ్డులో ఉన్న మోర్ సూపర్ మార్కెట్లో కాలం చెల్లిన తినుబండారాలు వ్యక్రయిస్తున్న ఘటన ఆలస్యంగా వెలుగులోకి వచ్చింది. వికారాబాద్ సూపర్ మార్కెట్లలో పదేపదే ఇలాంటి ఘటనలు జరుగుతూనే ఉన్నాయి. పూర్తి వివరాల ప్రకారం వికారాబాద్ పట్టణంలో ఉన్న మోర్ సూపర్ మార్కెట్లో గురువారం నాడు ఉదయం ఓ వినియోదారుడు తన పిల్లల కోసం లేస్ ప్యాకెట్స్, చిప్స్ ప్యాకెట్, మరిన్ని వస్తువులను కొనుగోలు చేసేందుకు మోర్ సూపర్ మార్కెట్లోకి వెళ్లాడు, తనకున్న ఆత్రుత్వంలో ఆ వస్తువులను తీసుకొని ఇంటికి వెళ్లిపోయాడు. కాలం చెల్లిన వస్తువులు అని సూపర్ మార్కెట్లో గమనించకుండానే వినియోదారుడు ఆ వస్తువులను కొనుగోలు చేశాడు. ఇంటికి వెళ్లి పిల్లలకు తినుబండారాలను పంచి పెడదామని చూసేసరికి కాలం చెల్లిన తినుబండారాల డేట్ కనిపించింది. ఆ పాకెట్ పైన డేటును గమనించగా కాలం చెల్లిన తిను బండారాలని గుర్తించాడు. గుర్తించిన వెంటనే ఆ తినుబండారాను తన పిల్లలకి ఇవ్వకుండా సూపర్ మార్కెట్ మేనేజర్ కు ఫిర్యాదు చేశాడు. మేనేజర్ ఆ వస్తువులను చూసి ఈ వస్తువులు మా షాప్ లో విక్రయించిన వస్తువులే అని వినియోధారానికి తెలిపాడు. వినియోగదారుడు అడిగిన ప్రశ్నలకు సూపర్ మార్కెట్ మేనేజర్ ఎలాంటి సమాధానం చెప్పకుండా బిత్తర చూపులు చూసాడు. ఇలాంటి ఘటనలు జరగడం సర్వసాధారణమని వినియోదారునికి తెలిపాడు. వినియోదారుడు చేసేది ఏమి లేక సూపర్ మార్కెట్ నుంచి వెనుదిరిగి వెళ్ళిపోయాడు. సూపర్ మార్కెట్లో జరిగిన సంఘటనను వినియోదారుడు కొంతమందికి ఆ వస్తువులను ఫోటో తీసి షేర్ చేసి మీడియా ముందు తనకు జరిగిన ఘటనను వివరించాడు. నాసిరకం ఫుడ్ ప్యాకెట్లు, ఎక్స్పైరీ డేట్ దాటిన ఉత్పత్తులు కస్టమర్లు అంటగడుతున్నాడన్నారు. అన్ని ఒకే చోట లభిస్తాయి కదా అని వెళ్లిన వినియోదారుల అవసరాన్ని ఆసరాగా చేసుకుని నాణ్యతలేని ఆహార పదార్థాలను అంటగడుతున్నారన్నారు. నాణ్యతలేని వస్తువులను విక్రయిస్తూ జేబులు నింపుకుంటున్నారన్నారు. ఇటీవలే వికారాబాద్ లో గత నాలుగు రోజుల క్రితం రిలయన్స్ సూపర్ మార్కెట్లో ఇలాంటి ఘటన వెలుగులోకి వచ్చిన ఘటన మరువకముందే మోర్ సూపర్ మార్కెట్లో కాలం చెల్లిన వస్తువులను అమ్మడం బాధాకరమన్నారు. ఇలాంటి సూపర్ మార్కెట్లపై మున్సిపల్ అధికారులు స్పందించి ఇలాంటి ఘటన పునరావృతం కాకుండా పటిష్టమైన పర్యవేక్షణ వ్యవస్థ ఉండాలని వినియోదారులు కోరుతున్నారు.




## రెండు పడక గదుల బిల్లుల పంపిణీ..



**చట్టం బీర్కూర్ :**బాన్సువాడ పట్టణం:బీర్కూర్ మండల కేంద్రానికి చెందిన 48 మంది లబ్ధిదారులకు డబుల్ బెడ్ రూం ఇళ్ళ నిర్మాణ బిల్లు చెక్కుల పంపిణీ బాన్సువాడ పట్టణంలోని తన నివాసం వద్ద బీర్కూర్ మండల కేంద్రానికి చెందిన 48 మంది లబ్ధిదారులకు రూ 37,70,935/ ( ముప్పై ఏడు లక్షల డెబ్బై వేల తొమ్మిది వందల ముప్పై అయిదు రూపాయలు ) డబుల్ బెడ్ రూం ఇళ్ళ నిర్మాణ బిల్లు చెక్కులను పంపిణీ చేసిన తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ వ్యవసాయ సలహాదారులు, బాన్సువాడ నియోజకవర్గ శాసన సభ్యులు పోచారం శ్రీనివాసరెడ్డి. ఈ కార్యక్రమంలో మండల కాంగ్రెస్ సీనియర్ నాయకులు ఏఎంసీ వైస్ చైర్మన్ యమ రాములు, మాజీ ఎంపీపీ రఘు, శశికాంత్ సందీప్ ఆరిఫ్ కొరిమె రఘు, లాయక్,మనన్, కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు శంకర్ నాయకులు,లబ్ధిదారులు తదితరులు పాల్గొన్నారు

## ఉద్యమ స్ఫూర్తితో ఓరుగల్లుకు దండై కదులుదాం



**చట్టం ముస్తాబాద్ :** తెలంగాణ ఉద్యమంలో బీఆర్ఎస్ నాయకులు, ప్రజలు,రైతులు, విద్యార్థులు, ఉద్యమకారులు ఎలాగైతే ఉద్యమాన్ని 14 ఏళ్ల పాటు ఉవ్వెత్తున తీసుకెళ్లి ఢిల్లీ పీఠాన్ని కదిలించి తెలంగాణ సాధించుకున్నామో...అదే ఉద్యమ స్ఫూర్తితో ఓరుగల్లు సభకు దండై కదులుదామని కేటీఆర్ సేన ముస్తాబాద్ మండల అధ్యక్షులు వంగూరి దిలీప్ పిలుపునిచ్చారు. ఈనెల 27 ఆదివారం రోజున మండలంలోని ఊరూరా బీఆర్ఎస్ జెండాలను ఎగురవేసి ప్రతి గ్రామం నుంచి బస్సుల్లో బీఆర్ఎస్ నాయకులు, అభిమానులు దండై తరలిరావాలన్నారు. పోయింది అధికారం మాత్రమేనని ఇప్పటికి ఎప్పటికి ప్రజల గుండెల్లో గులాబీ జెండానే ఉందని, పదేళ్ల కాలంలో తెలంగాణ తొలి ముఖ్యమంత్రి కేసీఆర్ చేసిన అభివృద్ధి, సంక్షేమ పథకాలను ప్రజలు ఎప్పటికి మరిచిపోలేరని అన్నారు. ఓరుగల్లు సభకు తెలంగాణ నలుమూలల నుంచి లక్షలాది మంది తరలిరాబోతున్నరని పేర్కొన్నారు. తెలంగాణ ప్రజలు కేసీఆర్ మాట వినాలని ఆతృతతో ఉన్నారని అన్నారు.

## భూ భారతి చట్టంపై అవగాహన సదస్సు



**చట్టం, కుబీర్ :** నిర్మల్ జిల్లా కుబీర్ మండలం శనివారం సోనారి గ్రామంలో శనివారం రోజున ఉదయం 830 గంటలకు కుబీర్ మండల కేంద్రంలోని సోనారీ రైతు వేదిక నందు భూభారతి చట్టం పై అవగాహన సదస్సు నిర్వహిస్తున్నామన్నారు. ఇట్టి కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా అభిలాష అభినవ్ జిల్లా కలెక్టర్ , అడిషనల్ కలెక్టర్ కిషోర్ కుమార్ (రెవెన్యూ ) హాజరు అగుదురు. కావున కుబీర్ మండల రైతులు, ప్రజా ప్రతినిధులు, పత్రికా మిత్రులు అందరూ ఈ యొక్క అవగాహన సదస్సు నందు వ్యవసాయ అధికారులు పంచాయతీరాజ్ రెవిన్యూ మిషన్ భగీరథ నీటిపారుదల వివిధ శాఖలకు సంబంధించిన అధికారులు ప్రజాప్రతినిధులు రైతులు భారీ సంఖ్యలో పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని వారు ఒక ప్రకటనలో తెలిపారు.

## ప్రారంభమైన వెంకటేశ్వర స్వామి బ్రహ్మోత్సవాలు



**చట్టం న్యూస్,** సిద్దిపేట అర్బన్: సిద్దిపేట జిల్లా అక్బర్ పేట భూంపల్లి, మండలం మోతే గ్రామంలోని శ్రీ వెంకటేశ్వర స్వామి ఆలయంలో ఘనంగా వెంకటేశ్వర స్వామి బ్రహ్మోత్సవాలు ప్రారంభమయ్యాయి. బ్రహ్మోత్సవాలలో భాగంగా ఉపాలయాలైన జ్ఞాన సరస్వతి దేవతాష్టం సంతాన మహాదేవత నవమ వార్షికోత్సవ ఉత్సవాలు ప్రారంభ మైనట్లు నిర్వాహకులు తెలిపారు.అలయకమిటి పూజారి రమేశ్ పంతులు తాజా మాజీ గ్రామ సర్పంచ్ కాలేరు శ్రీనివాస్, మాట్లాడుతూ శనివారం రోజున స్వామివారి బ్రహ్మోత్సవాలు వార్షికోత్సవ కార్యక్రమాలు అలాగే మధ్యాహ్నం సాయంత్రం మహా ప్రసాదం అన్న ప్రసాదం వితరణ కార్యక్రమాన్ని నిర్వహించారు. తెలంగాణ రాష్ట్రంలోని సిద్దిపేట జిల్లా అక్బర్ పేట భూంపల్లి మండలం మోతె గ్రామంలోని పురాతన ఆలయమైన ఎంతో ప్రసిద్ధిగాంచిన శ్రీ వెంకటేశ్వర స్వామి బ్రహ్మోత్సవాలు అలాగే జ్ఞాన సరస్వతి దేవి,సంతాన నాగదేవత,అభయాంజనేయ స్వామి వార్ల వార్షికోత్సవ ఉత్సవాలు శనివారం ఘనంగా స్వామి వారి కల్యాణ మహోత్సవం ఘనంగా నిర్వహించారు.ఈ సందర్భంగా ఆలయ కమిటీ చైర్మన్ తో పాటు ధర్మకర్త భాస్కర్ మాట్లాడుతూ ప్రతి సంవత్సరం గ్రామంలోని శ్రీ వెంకటేశ్వర స్వామి బ్రహ్మోత్సవాలతోపాటు ఉప ఆలయాలైన జ్ఞాన సరస్వతి దేవి సంతాన నవదేవత అభయాంజనేయ స్వామి వార్షికోత్సవాలు ఘనంగా జరుగుతాయని దీనికి తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా ముఖ్యంగా సిద్దిపేట జిల్లా చుట్టుపక్కల జిల్లాల నుండి అత్యధిక సంఖ్యలో భక్తులు హాజరై బ్రహ్మోత్సవాలలో పాల్గొంటారని కావున ఆలయ విశిష్టత ఎంతో గొప్పదని పురాతనమైనదని భక్తులందరూ బ్రహ్మోత్సవాలు వార్షికోత్సవంలో భారీగా భక్తులు స్వామివారిని దర్శించుకున్నారు.

## అంబేద్కర్ అడుగుజాడల్లో నడవాలి



**చట్టం, కుబీర్ :** నిర్మల్ జిల్లా కుబీర్ మండల పరిధిలోని నీగ్వ గ్రామంలో శనివారం విశ్వ భారతరత్న పరమ పూజ్య డాక్టర్ భీమ్రావు రాంజీ అంబేద్కర్ 134 వ జయంతి వేడుకలు ఘనంగా నిర్వహించారు అంతకు ముందు పంచశీల నీలి జెండాలకు ప్రత్యేక పూజలు చేసి పంచశీల వందన పూజల చేసి అంబేద్కర్ చిత్ర పటానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. అంతరం రాష్ట్ర భారతీయ బౌద్ధ శాఖా అధ్యక్షులు గడపాలే ప్రభాకర్ మాట్లాడుతూ.. అంబేద్కర్ చూపిన మార్గంలో యువత నడవాలని ముఖ్యంగా గుట్కా మద్యానికి బానిసలు అలవాటు అయి తమ జీవితాలు నాశనం చేసుకుంటూ కుటుంబీకులకు రోడ్డున వేస్తున్నారని అన్నారు. ఆ ఆనతి కాలం లో 35 డిగ్రీలు పూర్తిచేసి ప్రపంచంలోనే అతి పెద్ద భారత రాజ్యాంగాన్ని రాశారని ప్రతి ఒక్కరూ భక్తి శ్రద్ధతో రాజ్యాంగాన్ని చదవవలసిన అవసరం ఎంతైనా ఉందని అన్నారు. ఈ కార్యక్రమంలో బౌద్ధ ఉపాసకులు, ఉపాసికులు, గ్రామస్తులు, విశ్రాంత ఎస్ ఐ జాడే తుకారాం, శాంతరం, లక్మణ్, జాడే వీరు డిగ్రీ కాలేజ్ ప్రిన్సిపాల్ భైంసా రఘురామ్ పటేల్, కుబీర్ మండల ఎస్సీ సెల్ అధ్యక్షులు జాడే శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

## బీఆర్ఎస్ పార్టీ రథోత్సవ కార్యక్రమాలతో పుంజుకుంటుందా...?



**చట్టం, షాద్ నగర్ ప్రతినిధి:** తెలంగాణ రాజకీయ దృశ్యపటంలో మళ్లీ తన ఆధిపత్యాన్ని చాటేందుకు భారత రాష్ట్ర సమితి (బీఆర్ఎస్) రంగంలోకి దిగింది. ఇటీవల నిర్వహిస్తున్న రథోత్సవ సభలు, ముఖ్యంగా చలో వరంగల్ సభ పార్టీకి ఊపును తెస్తుందా అనే ప్రశ్న ఇప్పుడు చర్చనీయాంశంగా మారింది.వైఫల్యాలపై కాంగ్రెస్‌ను విమర్శిస్తూ, గ్రామ స్థాయిలో పార్టీ పునరుద్ధానానికి గట్టి పునాదులు వేసేందుకు బీఆర్ఎస్ వ్యూహాత్మకంగా ముందుకు సాగుతోంది. గ్రామ పంచాయతీ ఎన్నికల దృష్ట్యా బీఆర్ఎస్ పావులు కదుపుతున్న తీరు రాజకీయ పరిశీలకులను ఆకర్షిస్తోంది. చలో వరంగల్ సభతో కొత్త జోష్ పెరుగుతుందా.? వారాల తరబడి రథోత్సవ సభలతో కార్యకర్తలలో నూతన ఉత్తేజం నింపుతున్న బీఆర్ఎస్, 'చలో వరంగల్' సభతో రాష్ట్రవ్యాప్తంగా దృష్టిని ఆకర్షించేందుకు ప్రయత్నిస్తోంది. ఈ సభను ప్రక్షాళన సభగా మలచి, ప్రజల్లో పార్టీ పునరుద్ధాన సంకేతంగా నిలపాలని కేసీఆర్ భావిస్తున్నట్లు పార్టీ వర్గాలు పేర్కొంటున్నాయి.ఈ సభ ద్వారా బీఆర్ఎస్ తన రాజకీయ ప్రత్యర్థులపై విమర్శలు గుప్పించడమే కాకుండా, తిరిగి అధికారానికి వచ్చే దారిని వేయాలని లక్ష్యంగా పెట్టుకుంది. కేసీఆర్ ప్రసంగం ఇప్పుడు రాష్ట్ర ప్రజల్లో తీవ్ర ఆసక్తిని రేకెత్తిస్తోంది. ఈ సభతో గ్రామాల్లో పార్టీకి మద్దతు పెరిగే అవకాశాలు ఉన్నాయని విశ్లేషకులు అంచనా వేస్తున్నారు.

**కాంగ్రెస్ వైఫల్యాలే బీఆర్ఎస్‌కు ఆయుధంగా మారనున్నాయా...?**

కాంగ్రెస్ ప్రభుత్వం పలు కీలక విషయాల్లో చూపిన అలసత్వం బీఆర్ఎస్‌కు ఆసరాగా మారిందని రాజకీయ నిపుణులు పేర్కొంటున్నారు. ముఖ్యంగా ఆరు గ్యారంటీల అమలులో జాప్యం సాగుతున్న పురోగతి,ఖాళీ మంత్రివర్గ పదవులను ఇప్పటికీ భర్తీ చేయకపోవడం,పంచాయతీ ఎన్నికలపై స్పష్టత లేకపోవడం,రైతు సమస్యలపై ప్రభుత్వ తీరుపై అసంతృప్తి,ఇవన్నీ బీఆర్ఎస్ విమర్శలకు మార్గం చూపిస్తున్నాయని రాజకీయ విశ్లేషకులు భావిస్తున్నారు .

**పార్టీ పునఃస్థాపనకు కట్టుదిట్టమైన వ్యూహం**

గ్రామ స్థాయిలో తిరిగి మద్దతును పొందేందుకు బీఆర్ఎస్ కీలక నేతలు బూత్ స్థాయిలో కార్యకర్తలతో సమన్వయం పెంచుతున్నారు. రథయాత్రలు, బహిరంగ సభలు, పునఃప్రాంతీయ సమావేశాల ద్వారా పార్టీ తిరిగి నాడిని అందుకోవాలనుకుంటోంది.కేసీఆర్ ప్రసంగ శైలి, ప్రజలకు అభిముఖంగా మాట్లాడే తీరు గతంలో పార్టీని గెలిపించిన అంశాల్లో ఒకటి. ఇప్పుడు అదే తరహాలో పార్టీని ముందుకు నడిపించగలరా అన్నది ఆసక్తికరంగా మారింది.చలో వరంగల్ సభ, రాబోయే గ్రామ పంచాయతీ ఎన్నికలకు బీఆర్ఎస్ పార్టీ శంకుస్థాపన వేదికగా మారుతుందా? గ్రామాల్లో మళ్లీ గెలుపు జెండా ఎగరగలదా? అన్నది త్వరలో తేలనుంది.

## అంబలికేంద్రం, చలివేంద్రం ప్రారంభించిన కలెక్టర్ సంగ్వాన్



**చట్టం ప్రతినిధి కామారెడ్డి:** జిల్లా కేంద్రంలోని కలెక్టర్ రేట్ ప్రాంగణంలో టీఎన్జీవోస్ కామారెడ్డి జిల్లా శాఖ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన అంబలికేంద్రం, చలివేంద్రాన్ని శనివారం కలెక్టర్ ఆశిష్ సంగ్వాన్ ప్రారంభించారు. ఈసందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ కలెక్టరేట్లో ప్రతి సోమవారం ప్రజావాణి కార్యక్రమం జరుగుతుందని, పలు సమస్యలపై ఫిర్యాదు చేయడానికి వచ్చే ప్రజలకు చలివేంద్రం మరియు అంబలి కేంద్రం ఉపయోగపడుతుందన్నారు. ప్రతి ఏటా ఈ కార్యక్రమాన్ని నిర్వహిస్తున్న టీఎన్జీవోస్ సంఘానికి అభినందనలు తెలిపారు. ఈ కార్యక్రమంలో టీఎన్జీవోస్ జిల్లా శాఖ అధ్యక్షులు నరాల వెంకట్ రెడ్డి, కార్యదర్శి ఎం నాగరాజు, సహాధ్యక్షులు ఎం చక్రధర్, కోశాధికారి ఎం దేవరాజు, ఉపాధ్యక్షులు యు సాయిలు, జె. శ్రావణ్ కుమార్, బి లక్ష్మణ్, రాజమణి, బి రాజేశ్వర్, ఎంసీ పోచయ్య, జాయింట్ సెక్రెటరీలు రమణ, ఖదీర్, రాజమణి రాజారెడ్డి, ఆర్గనైజింగ్ సెక్రటరీ సంతోష్ కుమార్, కల్చరల్ సెక్రెటరీ రాజ్ కుమార్, ఈసీ మెంబర్ శ్రీకాంత్, సాయినాథ్, అశ్వాక్, కామారెడ్డి అర్బన్ తాలూకా అధ్యక్ష కార్యదర్శులు శ్రీనివాస్ రెడ్డి, సృజన్ రెడ్డి, కార్యవర్గ సభ్యులు, ఉపాధ్యక్షులు ఎం కిషన్, ట్రస్మా రాష్ట్ర కోశాధికారి కె శివకుమార్, జిల్లా కార్యాలయపు ఉద్యోగులు పాల్గొన్నారు.

## కొవ్వొత్తులతో నివాళులు




**చట్టం ఆర్మూర్:** ఆర్మూర్ మున్సిపల్ పట్టణ కేంద్రంలోని అంబేద్కర్ చౌరస్తాలో శనివారం రోజు జమాతే ఉల్మా హింద్ ఆర్మూర్ పట్టణ అధ్యక్షుడు షేక్ ఇబ్రహీం ఆధ్వర్యంలో జమ్ము కాశ్మీర్ పహల్గాంలో జరిగిన ఉగ్ర దాడిలో మరణించిన వారికి కొవ్వొత్తులతో నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా కాంగ్రెస్ నాయకులు మార్కాజీ కమిటీ సెక్రటరీ రహమాన్, న్యూడెమోక్రసీ నాయకులు సూర్య శివాజీ, సిపిఎం నాయకులు పల్లపు వెంకటేష్, లు మాట్లాడుతూ, ఈ ఉగ్రదాడిని తీవ్రంగా ఖండిస్తున్నామని అన్నారు. కేంద్ర ప్రభుత్వం కట్టుదిట్టమైన భద్రత చర్యలు చేపట్టాలని వారు డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో జమాతే ఒలేమా ఆర్మూర్ ప్రెసిడెంట్ ఆఫీస్ ఇబ్రహీం, జిల్లా అధ్యక్షులు ఆఫీస్ లైక్ ఖాన్, జమాతే ఉల్మా హింద్ సభ్యులు పాల్గొన్నారు.

## విద్యుత్ షాక్ తగిలిన వ్యక్తిని ఆసుపత్రికి తరలించిన పోలీసులు




**చట్టం న్యూస్ గాంధారి :** కామారెడ్డి జిల్లా గాంధారి మండలంలోని ఓ టీ పాయింట్ వద్ద పక్కన గల బోరు మోటర్ వద్ద సక్రం అనే వ్యక్తి నీరు తాగేందుకు వెళ్ళగా ప్రమాదవశత్తు కరెంట్ షాక్ తగిలి కింద పడిపోవడం జరిగింది. వెంటనే స్థానికులు గమనించి స్థానిక ఎస్సై ఆంజనేయులుకు సమాచారం అందించడం జరిగింది. దీంతో బ్లూ కోర్టులో విధులు నిర్వహిస్తున్న కానిస్టేబుల్స్ వెళ్లి విద్యుత్ షాక్ తో గాయపడిన వ్యక్తిని ఆటోలో గాంధారి ఆస్పత్రి కి తీసుకురావడం జరిగింది. మెరుగైన చికిత్స నిమిత్తం కామారెడ్డి ప్రభుత్వ ఆసుపత్రిలో అంబులెన్స్ లో తీసుకువెళ్లడం జరిగిందని ఎస్ఐ ఆంజనేయులు తెలిపారు. ఎస్సై తెలిపిన వివరాల ప్రకారం కామారెడ్డిలో ఆరోగ్యం నిలకడగానే ఉందని తెలిపారు. బ్లూ కోర్ట్ కానిస్టేబుల్ కిషన్, సందీప్ లను సదాశివ నగర్ సిఐ సంతోష్ కుమార్ అభినందించారు.

## 25వ వసంతాల గులాబీ పండుగను విజయవంతం చేద్దాం



**చట్టం రెంజల్ :** బోధన్ మాజీ ఎమ్మెల్యే మహమ్మద్ షకీల్ ఆమేర్ ఆదేశాల మేరకు రెంజల్ మండల కేంద్రంలో శనివారం టిఆర్ఎస్ పార్టీ సమావేశంను ఏర్పాటు చేసుకొని వరంగల్ లో నిర్వహించే 25వ వసంతాల గులాబీ పండుగను విజయవంతం చేయడానికి రెంజల్ మండల టిఆర్ఎస్ పార్టీ నాయకులకును, కార్యకర్తలను అధిక సంఖ్యలో హాజరుకావాలని రెంజల్ మండలం టిఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు భూమారెడ్డి విజ్ఞప్తి చేశారు. టిఆర్ఎస్ పార్టీ స్థాపించి విజయవంతంగా 25వ వసంతం పూర్తి చేసుకున్న శుభసందర్భంగా వరంగల్ లో నిర్వహించే బహిరంగ సభను విజయవంతం చేయడానికి భారీ సంఖ్యలో గ్రామ గ్రామాల నుండి పార్టీ నాయకులు, కార్యకర్తలు తరలి రావాలని కోరారు. టిఆర్ఎస్ పార్టీ నాయకుల ఆదేశాల మేరకు ప్రతి గ్రామంలో ఉదయం 9 గంటల లోపు టిఆర్ఎస్ పార్టీ జెండా ఆవిష్కరించి పార్టీ నాయకులు, కార్యకర్తలు, గ్రామాల నుండి అధిక సంఖ్యలో హాజరై రజతోత్సవ సభను విజయవంతం చేయాలని మండల టిఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు భూమారెడ్డి కోరారు. ఈ కార్యక్రమంలో రెంజల్ మండల టిఆర్ఎస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు,తదితరులు పాల్గొన్నారు.

## పన్నుల వసూలు ప్రక్రియ పూర్తి చేయండి



**చట్టం, నిర్మల్ ప్రతినిధి :** పన్నుల వసూలు ప్రక్రియ త్వరితగతిన పూర్తి చేయాలని స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ ఫైజాన్ అహ్మద్ అధికారులను ఆదేశించారు. మున్సిపల్ అధికారులతో పన్నుల వసూలు, ఎల్ఆర్ఎస్, వాణిజ్య లైసెన్సుల పునరుద్ధరణ, వేసవి క్యాంపుల నిర్వహణ, తదితర అంశాలపై ఆయన సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా అదనపు కలెక్టర్ మాట్లాడుతూ జిల్లాలోని మున్సిపాలిటీలలో అన్ని రకాల పన్నుల వసూలు ప్రక్రియను వేగవంతంగా పూర్తి చేయాలన్నారు. ఇప్పటివరకు పూర్తి చేసిన పన్నుల వసూలు, రావాల్సిన బకాయిల వివరాలను మునిసిపాలిటీల వారిగా అధికారులను అడిగి తెలుసుకున్నారు. సమయానికి పన్నులు చెల్లించని వారిపై చట్ట ప్రకారం చర్యలు తీసుకోవాలని సూచించారు. వాణిజ్య లైసెన్సుల పునరుద్ధరణ ప్రక్రియను పూర్తి చేయాలన్నారు. విద్యార్థుల కోసం ఏర్పాటు చేయనున్న వేసవి శిబిరాన్ని పకడ్బందీగా నిర్వహించేలా కార్యాచరణ రూపొందించుకోవాలన్నారు. ఈ నెలాఖరుతో ఎల్ఆర్ఎస్ క్రమబద్ధీకరణ ఫీజులో 25 శాతం రాయితీ ముగుస్తుందని, ఆమోదం పొందిన దరఖాస్తుదారులంతా ఈ అవకాశాన్ని వినియోగించుకునేలా చర్యలు తీసుకోవాలన్నారు. ఈ సమావేశంలో మున్సిపల్ కమిషనర్లు జగదీశ్వర్ గౌడ్, జాదవ్ కృష్ణ, రాజేష్ కుమార్, అధికారులు, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## మహిళను కాపాడిన పోలీసులు



**చట్టం, బాసర :** నిర్మల్ జిల్లా బాసర గోదావరి నదిలో దూకి ఆత్మహత్యకు పాల్పడేందుకు యత్నించిన ఇద్దరు మహిళలను పోలీసులు కాపాడి కుటుంబ సభ్యులకు అప్పగించి ఈ ఘటన 24 గంటలు గడవకముందే మరొక ఘటన చోటుచేసుకుంది. శనివారం నిజామాబాద్ జిల్లా ముల్లంగి గ్రామానికి చెందిన జనపల్లి.శైలజ గోదావరి నదిలో దూకేందుకు ప్రయత్నించింది. అక్కడే విధులు నిర్వహిస్తున్న కానిస్టేబుల్ మోహన్ సింగ్ చాకచక్యంగా పరిగెత్తి ఆమెను కాపాడి కుటుంబ సభ్యులకు సమాచారం అందించాడు. ఇంట్లో కుటుంబ సమస్యల కారణంగా గోదావరి నదిలో దూకి ఆత్మహత్యకు పాల్పడేందుకు ప్రయత్నించగా కానిస్టేబుల్ మోహన్ సింగ్ వారికి ధైర్యం చెప్పి, పోలీస్ స్టేషన్ కు తీసుకెళ్లాడు. కుటుంబ సభ్యులను పిలిపించి కౌన్సిలింగ్ నిర్వహించి శైలజ వారి కుటుంబ సభ్యులకు అప్పగించారు. ప్రతి ఒక్కరికి సమస్యలు ఉంటాయని కుటుంబాలలో వాటిని పరిష్కరించుకోవాలని ఎస్.ఐ.సంజీవ్ సూచించారు. 24 గంటల్లో ముగ్గురు మహిళలను కాపాడిన మోహన్ సింగ్ ను పోలీసులకు, స్థానికులు గ్రామస్తులు భక్తులు అభినందించారు.

## రజతోత్సవ సభను విజయవంతం చేయండి



**చట్టం/పరకాల :** ఎల్కతుర్తిలో ఈ నెల 27న నిర్వహించే బీఆర్ఎస్ రజతోత్సవ సభను విజయ వంతం చేయాలని పరకాల మున్సిపల్ మాజీ వైస్ చైర్మన్ విజయపాల్ రెడ్డి పిలుపునిచ్చారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ 25 ఏళ్ల క్రితం తెలంగాణ రాష్ట్ర సమితి ఆవిర్భవించిందన్నారు.తెలంగాణ సాధన కోసం బీఆర్ఆఎస్ పుట్టిందని అన్నారు.పరకాల పట్టణం నుండి సభకు నాయకులు, కార్యకర్తలు పెద్ద ఎత్తున హాజరై విజయవంతం చేయాలని కోరారు.

## మా గ్రామ అంతర్గత రోడ్లను నిర్మించండి

**చట్టం, భైంసా :** బాసర మండలం కీర్గుల్ కే గ్రామ రైతులు శనివారం భైంసా పట్టణంలోని కమల జిన్నింగ్ మిల్ ముధోల్ నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ మాజీ శాసనసభ్యులు బోస్లే నారాయణరావు పటేల్ స్వగృహంలో కలిసి తమ సమస్యలను విన్నవించారు. అనంతరం వారు మాట్లాడుతూ.. మీరు వేసిన రోడ్డుని మీరే బాగు చేయండి ఎందుకంటే మీరు వేశారని ఏ నాయకుడు దీన్ని పట్టించుకోలేదు కీర్గుల్ k నుండి కిర్గుల్. b. వరకు రెండు కిలోమీటర్లు 1996లో మాజీ ఎమ్మెల్యే నారాయణరావు పటేల్ సుమారు రెండు కిలోమీటర్లు (మోరం )గ్రావెల్ రోడ్ ని వేశారు. తర్వాత 2008 లో 18 లక్షల రూపాయలతో బ్రిడ్జి నిర్మాణం కూడా చేయించారు ఆ రోడ్డును ఏ నాయకుడు కూడా కనీసం తట్టెడు మట్టి అయినా వేయలనీ కి గుల్ కే గ్రామ రైతులకు ఈ దారే మూలాధారం పంట పొలాలకు వెళ్లాలన్న ఈ రోడ్డు ద్వారానే వెళ్లాల్సి వస్తుంది. వర్షా ద్వారా ప్రభావం వల్ల రోడ్డు పూర్తిగా చెడిపోయి పంట పొలాలకు వెళ్ళలేని పరిస్థితి ఏ నాయకుడికి గానీ తర్వాత పనిచేసిన ఎమ్మెల్యేలను గాని మొరపెట్టుకున్న ఎవరు పట్టించుకోలేరు గత్యంతరం లేక మళ్ళీ ఆ రోడ్డుని మంజూరు చేయించిన నారాయణ పటేల్ వద్దకు వెళ్లి మళ్లీ ఒక 3 లక్షల రూపాయల గ్రావెల్ నీ మంజూరు చేయాల్సిందిగా వేడుకున్నారు. తప్పకుండా ఆ రోడ్డు కోసం ప్రభుత్వం ద్వారా మళ్ళీ గ్రావెల్ రోడ్డు పనులు సిసి రోడ్లు డ్రైనేజీలు మరమ్మత్తు పనులను తమ గ్రామంలో నెలకొన్న అన్ని సమస్యలను దశలవారీగా పూర్తి చేస్తానని స్పందిస్తూ వారికి హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో గ్రామానికి చెందిన వెంకట్రావు పటేల్ గ్రామస్తులు పాల్గొన్నారు.



CHATTAM NEWS

చట్టం
సంపూర్ణ స్వతంత్ర దినపత్రిక

## పహల్గాంలో జరిగిన ఉగ్రదాడికి నిరసనగా ఆందోళన




**చట్టం, బాసర :** ఉగ్రవాదం సమూలంగా నశించి మన భారత దేశం మరియు దేశ ప్రజలు సుభిక్షంగా ఉండాలని, శత్రు దేశాలకు సద్బుద్ధి కలగాలని, ఇంటి దొంగలకు మన దేశం తిండి తింటూ మన దేశానికి వ్యతిరేకంగా ఉన్న వ్యక్తులకు సద్బుద్ధి జ్ఞానము ఆ జ్ఞానసరస్వతి దేవి ప్రసాదించాలని, హిందువులను టార్గెట్ చేసి ఉగ్రవాదులు దాడి చేశారు. అందువల్ల హిందువులు అందరూ ఐక్యంగా ఉండాలని వారికి ధైర్యాన్ని ఆ జగన్మాత ప్రసాదించాలని కోరారు. దేవస్థాన ఉద్యోగుల సంఘం ఆధ్వర్యంలో శనివారం సాయంత్రం దేవస్థాన రాజగోపురం నుండి వ్యాసాలయం వరకు ప్లకార్డుల ప్రదర్శన కొవ్వొత్తుల ర్యాలీ నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమంలో దేవస్థాన అన్ని విభాగాల ఉద్యోగులు సిబ్బంది భక్తులు పాల్గొన్నారు.

## భారత్ సమ్మిట్ లో పాల్గొన్న కుడా చైర్మన్ ఇనగాల




**చట్టం/ పరకాల :** హైదరాబాద్ నగరంలోని నోవోటల్ హెచ్ఐసీసీ (హైదరాబాద్ ఇంటర్నేషనల్ కన్వెన్షన్ సెంటర్)లో నిర్వహించిన భారత్ సమ్మిట్లో వరంగల్ అర్బన్ డెవలప్మెంట్ అథారిటీ (కుడా) చైర్మన్ ఇనగాల వెంకట్రామ్ రెడ్డి పాల్గొన్నారు. ఈ సమ్మిట్ రాహుల్ గాంధీ ఆలోచనల మేరకు తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ఆధ్వర్యంలో చేపట్టబడింది. ప్రపంచవ్యాప్తంగా 100కి పైగా దేశాల నుండి ప్రభుత్వాధినేతలు, ఎంపీలు, జాతీయ స్థాయి నాయకులు, కార్పొరేట్ ప్రతినిధులు ఈ కార్యక్రమానికి హాజరయ్యారు. రెండు రోజుల పాటు నిర్వహించిన ఈ సమిట్లో కాంగ్రెస్ మూల సిద్ధాంతాలు అయిన అహింస, సత్యం, న్యాయం, ప్రజాస్వామ్యం వంటి అంశాలపై చర్చలు జరిగాయి. అంతేకాక, తెలంగాణను గ్లోబల్ రోల్ మోడల్ గా ఎలా తీర్చిదిద్దాలన్న దానిపై కూడా మేధో సమావేశాలు నిర్వహించారు. సమ్మిట్లో ఏర్పాటు చేసిన స్టాల్ ను టీపీసీసీ అధ్యక్షుడు మహేష్ కుమార్ గౌడ్, డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క ప్రారంభించారు. ఈ సందర్భంగా విదేశీ ప్రతినిధులకు ప్రత్యేకంగా ఆహ్వానం పలికారు. ఈ కార్యక్రమంలో ఏఐసీసీ ఇంచార్జ్ మీనాక్షి నటరాజన్, మంత్రులు ఉత్తమ్ కుమార్ రెడ్డి, శ్రీధర్ బాబు, ఏఐసీసీ కార్యదర్శి విశ్వనాథ్, ఇతర మంత్రులు, ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీలు తదితరులు పాల్గొన్నారు.

## ఎక్సెల్ ను ఢీకొన్న బైకు బైకు...



**చట్టం ప్రతినిధి కామారెడ్డి :** మండలంలోని బస్వాపూర్ గ్రామ సమీపంలో శుక్రవారం అర్ధరాత్రి ఎక్సెల్ ను బైక్ ఢీకొంది. ఈఘటనలో బస్వాపూర్ కు చెందిన వంక లింగం మృతిచెందాడు. మరో ఇద్దరికి తీవ్ర గాయాలు అయ్యాయి. గ్రామస్తులు తెలిపిన వివరాల ప్రకారం లింగం తన వాహనం పై మెదక్ జిల్లా రామాయంపేట నుంచి బస్వాపూర్ వెళ్లే సమయంలో రోడ్డు దాటుతుండగా ఈ ప్రమాదం జరిగిందని తెలిపారు. ఘటన స్థలానికి పోలీసులు చేరుకొని మృతదేహాన్ని పోస్టుమార్టం నిమిత్తం రామాయంపేట ఏరియా దవఖానకు తరలించారు. మృతుడి కుటుంబానికి కాలనీ వాసులు రూ. 10వేల ఆర్థిక సహాయం చేశారు. లింగం మృతితో కాలనీలో విషాద ఛాయలు అలుముకున్నాయి.

## బాధిత కుటుంబాలను పరామర్శించిన డాక్టర్ కాళీ ప్రసాద్ రావు



**చట్టం / దామెర:** దామెర మండల కేంద్రంలోని బిజెపి కార్యకర్త దుస్స ప్రభాకర్ తల్లి రత్నమాల మరియు పసరుగొండ గ్రామం మాజీ బూత్ అధ్యక్షులు ఎదిగితే చేరాలు నాన్న ఇటీవల మరణించగా వారి కుటుంబ సభ్యులను బిజెపి రాష్ట్ర నాయకులు పరకాల నియోజకవర్గం కాంటెస్టెడ్ ఎమ్మెల్యే డాక్టర్ పగడాల కాళీ ప్రసాద్ రావు పరామర్శించి ప్రగాఢ సానుభూతి తెలియజేసి ఆర్థిక సహాయం అందజేశారు. ఈ కార్యక్రమంలో జిల్లా ఉపాధ్యక్షులు గురిజాల శ్రీరామ్ రెడ్డి, మండల అధ్యక్షులు వేల్పుల రాజ్ కుమార్, జిల్లా కౌన్సిల్ సభ్యులు పావుడాల మధుకర్, దళిత మోర్చా జిల్లా ఉపాధ్యక్షులు వేల్పుల సుధాకర్, BJYM మండల అధ్యక్షులు కొట్టే రమేష్, శక్తి కేంద్ర ఇన్చార్జ్ రమేష్, బూత్ అధ్యక్షులు మంద మనోజ్, మండల నాయకులు మెరుగు శ్రీను, పెంట రమేష్, గువ్వ సాంబయ్య, బిల్లా రమణ రెడ్డి, బత్తిని సమ్మకమోర్ కన్నె కొమురయ్య, నూకల రాజయ్య, మాదారపు సాంబయ్య, చెక్క సతీష్ తదితరులు పాల్గొన్నారు.

## మహిళకు రక్తం అందజేత..



**(చట్టం ప్రతినిధి కామారెడ్డి):** కామారెడ్డి జిల్లా కేంద్రంలోని ప్రైవేటు వైద్యశాలలో జ్యోతి కి ఆపరేషన్ నిమిత్తమై ఓ పాజిటివ్ రక్తం అవసరం కావడంతో దోమకొండ మండల కేంద్రానికి చెందిన ఇంజీరింగ్ విద్యార్థి దీకొండ రోహిత్ అశ్వత్ మానవతా దృక్పథంతో స్పందించి వెంటనే సకాలంలో రక్తాన్ని అందజేసి ప్రాణదాతగా నిలిచారని ఐవిఎఫ్ సేవాదళ్ రాష్ట్ర చైర్మన్ రెడ్ క్రాస్ జిల్లా సమన్వయకర్త డాక్టర్ బాలు తెలియజేశారు. యువత రక్తదానం పట్ల ఉన్న అపోహలను విడనాడాలని ఆపదలో ఉన్నవారికి రక్తాన్ని అందజేసి ప్రాణదాతలు కావాలని విజ్ఞప్తి చేశారు స్వచ్ఛందంగా రక్తదానం చేయాలనుకున్నవారు వారి యొక్క వివరాలను 9492874006 నెంబర్ కు తెలియజేయాలని అన్నారు.

## సీఎంకి కు వినతి పత్రం అందజేత




**చట్టం, బాసర :** ఆర్జీయూకేటీ ఒప్పంద అధ్యాపకులు నిరవధిక సమ్మెలో భాగంగా సీఎం రేవంత్ రెడ్డి కి వినతి రాజీవ్ గాంధీ శాసన సాంకేతిక పరిజ్ఞాన విశ్వవిద్యాలయం ప్రధాన గేటు వద్ద శనివారం వినతి పత్రం అందజేశారు. గత 17 సంవత్సరాల నుండి ఒప్పంద పద్ధతిలో సేవలు అందిస్తున్నామని, సీఎం రేవంత్ రెడ్డి ప్రత్యక్షంగా వినతిపత్రాన్ని ముఖ్యమంత్రికి ఇవ్వలేని కారణంగా ఆయన ప్రతిరూపానికి వినతి పత్రాన్ని అందజేశారు. ఈ వినతి పత్రాన్ని ప్రత్యక్షంగా స్వీకరించినట్టుగా భావించి మా సమస్యలను పరిష్కరించాలని సీఎంకి అధ్యాపకులు కోరారు. ప్రజా ప్రభుత్వం మా సమస్యలు పరిష్కరిస్తుందని ఆశాభావం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో డాక్టర్ రమాదేవి, డాక్టర్ రాములు, డాక్టర్ ఎన్ విజయ్ కుమార్, డాక్టర్ ప్రభాకర్, మధుసూదన్ తదితరులు పాల్గొన్నారు.

# ఆధార్ తరహాలో భూకమతాలకు భూదార్ సంఖ్య కేటాయింపు


- **ఏటా భూ రికార్డుల ఆధునీకరణ**
- **రైతులకు ఉచిత న్యాయ సేవలు**
- **భూభారతి చట్టం అవగాహన సదస్సులలో కలెక్టర్ వెల్లడి**




**చట్టం ఆర్మూర్ :** రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా ప్రవేశపెట్టిన భూభారతి ఆర్.ఓ.ఆర్ 2025, నూతన చట్టం ద్వారా భూ వివాదాలకు ఆస్కారం లేకుండా ప్రభుత్వం ఆధార్ తరహాలోనే భూ కమతాలకు భూదార్ నెంబర్లను కేటాయించడం జరుగుతుందని కలెక్టర్ రాజీవ్ గాంధీ హనుమంతు తెలిపారు. నిర్దిష్ట గడువులోపు భూ సమస్యలు పరిష్కారం అయ్యేందుకు ఈ చట్టం ఎంతగానో దోహదపడుతుందని అన్నారు. నిజామాబాద్ జిల్లా ఆర్మూర్ నియోజకవర్గంలోని మాక్లూర్, నందిపేట, ఆర్మూర్ మండల కేంద్రాలలో శనివారం రోజు భూభారతి చట్టంపై అవగాహన సదస్సులు నిర్వహించారు. ఈ సదస్సులకు కలెక్టర్ రాజీవ్ గాంధీ హనుమంతు, అదనపు కలెక్టర్ కిరణ్ కుమార్ హాజరై భూభారతి చట్టంతో రైతులకు కలిగే ప్రయోజనాల గురించి పవర్ పాయింట్ ప్రజెంటేషన్ ద్వారా సవివరంగా తెలియజేశారు. ఇదివరకు అమలులో ఉన్న ధరణితో పోలిస్తే, రైతు ప్రయోజనాలే ధ్యేయంగా ప్రభుత్వం అనేక కొత్త అంశాలను పొందుపరుస్తూ భూభారతి చట్టం తెచ్చిందని అన్నారు. భూధార్ నెంబర్ కేటాయిపు వల్ల భూ ఆక్రమణలకు, అనవసర వివాదాలకు అవకాశం ఉండదని, రైతులకు వారి భూములపై పూర్తి హక్కులు, భరోసా లభిస్తుందని అన్నారు. భూముల రికార్డులలోని పొరపాట్లను పరిష్కరించేందుకు ధరణిలో అవకాశం ఉండేది కాదని, ప్రస్తుతం భూభారతి చట్టం ద్వారా అలాంటి సమస్యలు పరిష్కరించుకునే వెసులుబాటు కల్పిస్తూ నూతన చట్టంలో అవకాశం కల్పించారని తెలిపారు. ఈ చట్టం అమలులోకి వచ్చిన ఏడాది కాలం లోపు దరఖాస్తు చేసుకోవాలని కలెక్టర్ సూచించారు. వాటిని తహసీల్దార్, ఆర్డీఓ స్థాయిలలో పరిశీలించి, నిబంధనలకు అనుగుణంగా పరిష్కరించడం జరుగుతుందని అన్నారు. మే, జూన్ మాసాలలో గ్రామాల వారీగా అధికారులు రెవెన్యూ సదస్సులు నిర్వహించి, భూ సమస్యలు ఉన్న రైతుల నుంచి అర్జీలు స్వీకరిస్తారని తెలిపారు. భూభారతి పోర్టల్ ద్వారా ఆన్లైన్ లో కూడా దరఖాస్తు చేసుకోవచ్చని తెలిపారు. ఆ అర్జీలను 60 రోజుల వ్యవధి లో పరిష్కరిస్తారని సూచించారు. ఒకవేళ రైతులు సంతృప్తి చెందకపోతే కలెక్టర్ కు అప్పీల్ చేసుకోవచ్చని తెలిపారు. ఈ మేరకు ప్రభుత్వం భూభారతి చట్టంలో రెండంచెల అప్పీలు వ్యవస్థను అందుబాటులోకి తెచ్చిందని అన్నారు. గతంలో ధరణి వల్ల భూ వివాదాల పరిష్కారం కోసం సివిల్ కోర్టుల చుట్టూ తిరుగుతూ ఇబ్బంది పడే వారన్నారు. కానీ భూభారతి చట్టంలో రెండంచెల అప్పీలు వ్యవస్థ, రెవెన్యూ కోర్టుల వల్ల చాలా వరకు భూ సమస్యలు తహసీల్దార్, ఆర్డీఓ స్థాయిలోనే పరిష్కారం అవుతాయని అన్నారు. రెండంచెల అప్పీలు వ్యవస్థతో పాటు సీసీఎల్ఏ కు రివిజన్ అధికారాలు కల్పించారని సూచించారు. అప్పీలు చేసుకున్న చిన్న, సన్నకారు, పేద వర్గాల వారికి ఉచిత న్యాయ సేవలు కూడా అందించడం జరుగుతుందని తెలిపారు. గతంలో రికార్డులు చూసి రిజిస్ట్రేషన్లు చేసేవారని, కొత్త ఆర్ఓఆర్ చట్టంలో తప్పనిసరిగా క్షేత్రస్థాయిలో పరిశీలించి, సమగ్ర విచారణ జరిపిన తరువాతనే రిజిస్ట్రేషన్లు చేస్తారని అన్నారు. భవిష్యత్తులో వివాదాలకు ఆస్కారం లేకుండా పట్టాదారు పాసు పుస్తకాల్లో సమగ్ర వివరాలతో హద్దులను పేర్కొంటూ భూమి పటం (మ్యాపు) పొందుపరుస్తారని వివరించారు. ఈ చట్టంలో నివాస స్థలాలు, గ్రామకంఠం, ఆబాది స్థలాలు, వ్యవసాయేతర భూముల వివరాలను కూడా పొందుపరుస్తున్నట్లు పేర్కొన్నారు. సుదీర్ఘ కాలం నుంచి పెండింగ్ లో ఉన్న సుమారు 9 లక్షల సాదాబైనామా దరఖాస్తులకు భూభారతి చట్టం ద్వారా క్రమబద్ధీకరించుకునే అవకాశం ఏర్పడిందని, హై కోర్టు విధించిన స్టే ఉత్తర్వులు తొలగిన మీదట వీటిని క్రమబద్ధీకరించేలా ప్రభుత్వం మార్గదర్శకాలు జారీ చేయనున్నదని కలెక్టర్ వివరించారు. ప్రతీ సంవత్సరం డిసెంబర్ 31న రికార్డుల ఆధునీకరణ చేస్తారని అన్నారు. భూ సమస్యలు ఉన్న రైతులు భూభారతి చట్టాన్ని సద్వినియోగం చేసుకోవాలని, ఈ నూతన చట్టంపై అవగాహన కలిగి ఉండాలని కలెక్టర్ సూచించారు. అదనపు కలెక్టర్ కిరణ్ కుమార్ మాట్లాడుతూ, 17 రాష్ట్రాలలో నిపుణులు సమగ్ర అధ్యయనం చేసి, అన్ని రకాల భూ సంబంధిత సమస్యల పరిష్కారానికి ఉపయుక్తంగా ఉండేలా ప్రభుత్వం భూభారతి నూతన చట్టం రూపొందించిందని తెలిపారు. ధరణి పోర్టల్ కారణంగా భూ సమస్యలు పెరిగిపోయాయని అన్నారు. అప్పుడు కేవలం భూ సమస్యలను పరిష్కరించే అధికారం కలెక్టర్ కి ఉండేదని, నూతన చట్టంతో అధికార వికేంద్రీకరణ జరిగి కింది స్థాయి అధికారులకు కూడా అధికారాలు కల్పించారని తెలిపారు. ఏవైనా భూసమస్యలు ఉంటే తహసీల్దార్ కార్యాలయంలో సంప్రదించాలని రైతులకు సూచించారు. నిర్ణీత గడువు లోపు దరఖాస్తులను పరిష్కరిస్తారని అన్నారు. ఈ సందర్భంగా పలువురు రైతుల నుంచి సలహాలు సూచనలు స్వీకరించారు. ఈ సదస్సులలో నిజామాబాద్ ఇంచార్జి ఆర్డీఓ స్రవంతి, ఆర్మూర్ ఆర్డీఓ రాజా గౌడ్, మార్కెట్ కమిటీలు, పీఏసీఎస్ చైర్మన్లు, తహసీల్దార్లు, ఎంపీడీవోలు, వ్యవసాయ శాఖ అధికారులు, రైతులు పాల్గొన్నారు.

## కొనుగోలు కేంద్రంలో కుప్పకూలిన రైతు

- **ధాన్యం నేర్పుతుండగా వడదెబ్బతో మృతి**
- **సిద్దిపేట జిల్లా ఆకునూరులో విషాదం**
- **అధికారుల నిర్లక్ష్యమేనని రైతుల మండిపాటు**
- **వడ్లు అమ్మేందుకు 3 రోజులుగా నిరీక్షణ**
- **ఎండలో ధాన్యం నేర్పుతూ పడిగాపులు**
- **వడదెబ్బతో మృతిచెందిన హనుమయ్య**
- **చేర్యాల మండలం ఆకునూరులో ఘటన**



**చట్టం, చేర్యాల:** కొనుగోలు కేంద్రంలో ధాన్యం నేర్పుతూ ఓ రైతు కుప్పకూలి ప్రాణాలు వదిలాడు. ఈ విషాదకర ఘటన సిద్దిపేట జిల్లా చేర్యాల మండలం ఆకునూరులో శుక్రవారం చోటుచేసుకున్నది. గ్రామానికి చెందిన చింతకింది హనుమయ్య (54) తనకున్న మూడెకరాలను అమ్మి కుమార్తెల పెండ్లిళ్లు చేశాడు. ఐదున్నర ఎకరాలు కౌలుకు తీసుకున్నాడు. పండించిన ధాన్యాన్ని గ్రామంలోని పీఏసీఎస్ కొనుగోలు కేంద్రానికి మూడు రోజుల క్రితం తీసుకొచ్చాడు. రోజూ ధాన్యాన్ని ఆరబోస్తూ అక్కడే ఎండలో ఉంటున్నాడు. ఈ క్రమంలో శుక్రవారం సాయంత్రం ఒక్కసారిగా కుప్పకూలిపోయాడు. గమనించిన రైతులు హుటాహుటిన చేర్యాల దవాఖానకు తరలించగా అప్పటికే రైతు మృతి చెందినట్టు వైద్యులు నిర్ధారించారు.

**వసతులు లేకనే హనుమయ్య మృతి**

కొనుగోలు కేంద్రం వద్ద అధికారులు సరైన వసతులు కల్పించకపోవడం వల్లే రైతు హనుమయ్య వడదెబ్బతో మృతి చెందినట్టు పలువురు రైతులు ఆరోపించారు. కేవలం రోజుకు నాలుగు క్యాన్లలో నీరు మాత్రమే ఏర్పాటు చేసి చేతులు దులుపుకొంటున్నారని, కేంద్రం వద్ద కుర్చీలు, టెంటు తదితర కనీస వసతులు లేవని వారు పేర్కొన్నారు. మృతుడి కుటుంబాన్ని అదుకోవాలని వారు ప్రభుత్వాన్ని కోరారు. చేర్యాల, కొమురవెల్లి, మద్దూరు, ధూళిమిట్ట మండలాల్లో ఏర్పాటు చేసిన ఐకేపీ, పీఏసీఎస్ కొనుగోలు కేంద్రాల్లో వసతులు కల్పించాలని రైతులు డిమాండ్ చేస్తున్నారు.

## 38 మంది మావోయిస్టుల మృతి?




**చట్టం, ములుగు:** తెలంగాణ, ఛత్తీస్‌గఢ్ రాష్ట్రాల సరిహద్దులోని ములుగు జిల్లా వాజేడు, వెంకటాపురం (నూగూరు) మండలాల పరిధిలో విస్తరించి ఉన్న కర్రెగుట్టలు గత ఆరు రోజులుగా కాల్పుల మోతతో దద్దరిల్లుతున్నాయి. కేంద్ర పోలీస్ బలగాలకు, మావోయిస్టులకు మధ్య జరుగుతున్న ఎదురు కాల్పుల్లో 38 మంది మావోయిస్టులు హతమైనట్టు తెలుస్తున్నది. ఈ ఆపరేషన్‌ను ఛత్తీస్‌గఢ్ రాష్ట్రానికి చెందిన పోలీస్ అధికారులతోపాటు కేంద్ర బలగాలు పర్యవేక్షిస్తున్నాయి. కర్రెగుట్ట ప్రాంతాల్లో భద్రతా బలగాలు హెలికాప్టర్ల సాయంతో అడవినంతా జల్లెడ పడుతున్నాయి. డ్రోన్‌ల సాయంతో ఏజెన్సీ ప్రాంతాన్ని విస్తృతంగా తనిఖీ చేస్తున్నాయి. కర్రెగుట్టల్లో ఆపరేషన్‌లో 3 రాష్ట్రాల పోలీస్ బలగాలు పాల్గొనంటున్నట్టు తెలిసింది.వీరికి 8 హెలికాప్టర్లతో ఆయుధాలు, భోజనం, నీళ్లు సరఫరా చేస్తున్నారు. మావోయిస్టు కీలక నేతలు హిడ్మా, దేవ టార్గెట్‌గా కూంబింగ్ జరుగుతున్నది. ఎదురు కాల్పులకు సంబంధించిన ప్రతి విషయాన్ని భద్రతా బలగాలతోపాటు రాష్ట్ర పోలీసులు గోప్యంగా ఉంచుతున్నారు. గురువారం ఉదయం ముగ్గురు మహిళా మావోయిస్టుల మృతదేహాలను, శనివారం మృతి చెందిన 38 మందిని బీజాపూర్‌కు తరలించినట్టు విశ్వసనీయంగా తెలుస్తున్నది.

**మందుపాతర పేలి జవాన్‌కు గాయాలు**

కొత్తగూడెం ప్రగతి మైదాన్: దండకారణ్యంలో సెర్చింగ్ ఆపరేషన్‌లో పాల్గొన్న ఓ జవాన్.. మందుపాతర పేలి గాయపడ్డాడు. కర్రెగుట్టల్లో ఒకటైన గలంగ్ గుట్టపై శనివారం విధులు నిర్వర్తిస్తున్న బీజాపూర్ జిల్లా రిజర్వ్ గార్డ్స్ విభాగానికి చెందిన ఓ జవాన్.. మావోయిస్టులు అమర్చిన మందుపాతరపై కాలు పెట్టాడు. దీంతో అది ఒక్కసారిగా పేలి సదరు జవాన్ తీవ్రంగా గాయపడ్డాడు. గమనించిన తోటి జవాన్లు అతనికి చికిత్స అందించారు. మెరుగైన చికిత్స నిమిత్తం జిల్లా కేంద్రానికి తరలించారు.

**ఆదివాసుల హననాన్ని ఆపాలి: ప్రొ.హరగోపాల్**

హనుమకొండ చౌరస్తా: కర్రెగుట్టలో కాల్పులను వెంటనే నిలిపివేయాలని పౌర హకుల సంఘం రాష్ట్ర అధ్యక్షుడు గడ్డం లక్ష్మణ్, రాష్ట్ర నేత ప్రొఫెసర్ హరగోపాల్ డిమాండ్ చేశారు. పౌర హకుల సంఘం, ప్రజాసంఘాల ఆధ్వర్యంలో హనుమకొండ ప్రెస్‌క్లబ్‌లో వారు మీడియాతో మాట్లాడారు. ప్రజాస్వామ్య, రాజ్యాంగం అమలు కోసం కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు మావోయిస్టు పార్టీతో శాంతి చర్చలు జరపాలని అన్నారు. ఈ కాల్పుల్లో ఆదివాసీలు బలవుతున్నారని, శ్మశానంలో చర్చలు జరపాలని కేంద్రం అనుకుంటున్నదని, పోరాటం చేస్తున్న వారితో శాంతి చర్చలు జరపాలని సూచించారు. మావోయిస్టు పార్టీ లేఖలు రాసినప్పటికీ కర్రెగుట్టను వేల మందితో ముట్టడించడం సరికాదని, యుద్ధం ఆపాలని అన్నారు. సమాజ కోరిక మేరకు కేంద్రం చర్చలకు ముందుకు రావాలని కోరారు. భారత ప్రజలను, భారత సైన్యాలే చంపడం మంచి పరిణామం కాదని, గతంలో సుప్రీంకోర్టు కూడా తెలిపిందని గుర్తుచేశారు. సమావేశంలో గాదె ఇన్నయ్య, రవిచందర్, తిరుపతయ్య, ఎం వెంగళ్‌రెడ్డి, జనగం కుమారస్వామి, రమేశ్‌చందర్, శాంతి, ఎం గంగాధర్, రవీందర్, సుదర్శన్, కొడారి కుమారస్వామి, రామ, చంచు రాజేందర్, డాక్టర్ కృష్ణ, ఎం ప్రవీణ్‌కుమార్, మాదాసి సురేశ్, నున్న అప్పారావు, రమేశ్‌సుందర్, శ్రావణ్, మర్రి మహేశ్, క్రాంతి, అరసం ఉమ్మడి జిల్లా కార్యదర్శి ఎం శంకర్ పాల్గొన్నారు.

## ఎకరాకు రూ.కోటి!



**చట్టం, హైదరాబాద్:** ట్రిపుల్‌ఆర్ ఉత్తర భాగంలో భూములు, ఆస్తులు కోల్పోతున్న వారికి ఆర్బిట్రేటర్లు (జిల్లా కలెక్టర్లు) ఎంత నష్టపరిహారం నిర్ణయిస్తే అంత చెల్లించేందుకు ప్రభుత్వం సిద్ధంగా ఉన్నదని అధికారులు స్పష్టం చేశారు. ఇప్పటికి 17 మంది రైతులకు నష్టపరిహారం ఖరారు చేశారని, వారిలో కొందరికి ఎకరాకు రూ.50 లక్షల నుంచి రూ.కోటి వరకు పరిహారం చెల్లించాలని నిర్ణయించారని తెలిపారు. అయితే, అందరికీ ఈ మేరకు నష్టపరిహారం ఇచ్చే వీలులేదని చెప్పారు. దాదాపు 162 కిలోమీటర్ల పొడవైన ట్రిపుల్‌ఆర్ ఉత్తర భాగం నిర్మాణానికి 1,950 హెక్టార్ల భూమిని సేకరించాల్సి ఉన్నది. అందులో దాదాపు 85% భూసేకరణ పూర్తవడంతో చాలావరకు అవార్డులు పాస్ చేసినట్టు ఆర్‌అండ్‌బీ శాఖ మంత్రి గతంలోనే వెల్లడించారు. భూములు, ఇండ్లు, పంటలు తదితర ఆస్తులను కోల్పోతున్న బాధితులకు దాదాపు రూ.5,100 కోట్ల నష్టపరిహారం చెల్లించాల్సి ఉంటుందని అధికారులు గుర్తించారు. దీన్ని కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు చెరిసగం భరించాల్సి ఉన్నది. ఈ నేపథ్యంలో ప్రభుత్వం భూముల ధరలు పెంచడంతోపాటు రైతులకు న్యాయమైన నష్టపరిహారాన్ని చెల్లించాలన్న ఉద్దేశంతో ఆయా జిల్లాల కలెక్టర్ల ఆధ్వర్యంలో ఆర్బిట్రేషన్‌ను ఏర్పా టు చేసింది. దీంతో నష్టపరిహారంలో అన్యాయం జరిగిందని భావిస్తున్న బాధిత రైతుల్లో ఆర్బిట్రేటర్లను ఆశ్రయించారు. వారి వాదనలు విన్నాక ఆర్బిట్రేటర్లు నష్టపరిహారాన్ని నిర్ణయిస్తున్నారని అధికారులు చెప్పారు.

## యువతి అదృశ్యం



**చట్టం రామాయంపేట :** మోతం ఎల్లవ్వ చంద్రయ్యలకు కుమార్తె మోతం రాజేశ్వరి(35) 21.4.25 నాటి నుండి కనిపించడం లేదని పక్కవారిని కూడా విచారించి చివరికి గుడిలో పంతులైన శ్రీనివాస్ చనువుగా ఉంటుందని ఆయనతో కలిసి వెళ్ళు ఉంటదని అనుమానంతో ఫిర్యాదు చేశారని, దానితో పోలీసు వారు కేసు నమోదు చేసుకొని దర్యాప్తు ప్రారంభించామని ఎస్సై బాలరాజు తెలిపారు.

## బావిలో శవమై తేలిన యువతి



**చట్టం మహబూబాబాద్ ప్రతినిధి :** మహబూబాబాద్ జిల్లా గూడూరు మండలం గుండెంగ గ్రామ శివారు రామ్ సింగ్ తండా గ్రామపంచాయతీలో గాంగ్లా తండకు చెందిన ఓ యువతి బావిలో శవమై తేలిన సంఘటన ఏర్పడింది. తేజావత్ రామ్ సింగ్ తండా గాంగ్లా తండకు కు చెందిన చందావత్ కళ్యాణి తండ్రి పేరు రవి అనే యువతి వ్యవసాయ బావిలో పడి మృతి చెందింది. ఇదే తండా కు చెందిన చందావత్ రవి కుమార్తె కళ్యాణి వ్యవసాయ బావిలో దూకి ఆత్మహత్యకు పాల్పడిందని స్థానికులు తెలిపారు యువతీ ఆత్మహత్యకు గల కారణాలు తెలియాల్సి ఉంది. ఈ విషయంపై స్థానిక పోలీసులను వివరణ కోరగా ఎటువంటి సమాధానం ఇవ్వకుండా పూర్తి వివరాలు సేకరించి త్వరలో తెలియజేస్తామని అన్నారు. అమ్మాయి మృతికి గల కారణాలు ప్రేమ వ్యవహారమై ఉంటుందని స్థానికులు పేర్కొంటున్నారు.

## రెండు గ్రామాల్లో రెవెన్యూ సదస్సులు




**చట్టం న్యూస్ లింగంపేట్ :** లింగంపేట మండలంలోని కొండాపూర్ కంచుమల్ గ్రామాలలో భూ భారతి చట్టం రెవెన్యూ సదస్సులను నిర్వహించామని బాన్సువాడ సబ్ కలెక్టర్ కిరణ్మయి తెలిపారు. ఉదయం 10 గంటల నుండి సాయంత్రం ఐదు గంటల వరకు భూభారతి చట్టం రెవెన్యూ గ్రామసభలు నిర్వహించామన్నారు. గ్రామ సభల్లో గత కొన్ని సంవత్సరాలుగా పంటలు సాగు చేసుకునే భములకు పట్టాలు ఇవలని రైతులు దరఖాస్తు చేసుకున్నారన్నారు. రైతుల వద్ద నుండి దరఖాస్తులను స్వీకరించామన్నారు. కొండాపూర్ గ్రామ సమీపంలో సర్వేనెంబర్ 99 లో గత కొన్ని సంవత్సరాలుగా పంటలు సాగు చేసుకుంటున్నా పట్టాలు లేవని రైతులు దరఖాస్తు చేసుకున్నారన్నారు. అదేవిధంగా 337. 330 సర్వే నంబర్లలో పంటలు సాగు చేస్తున్నామని పట్టా పాస్ పుస్తకాలు ఇవ్వాలని రైతులు దరఖాస్తు చేసుకున్నారు. ఈ కార్యక్రమంలో ఆర్డిఓ ప్రభాకర్, తాసిల్దార్ సురేష్, డిప్యూటీ తాసిల్దార్ రామ్ దాస్, రెవెన్యూ ఇన్స్పెక్టర్ కిరణ్, సర్వేయర్ గోపి, అటవీశాఖ అరేంజ్ ఆఫీసర్ ఓంకార్, అటవీ శాఖ సిబ్బంది, రెవెన్యూ సిబ్బంది, గ్రామ రైతులు తదితరులు పాల్గొన్నారు.

## పల్గవ్ ఉగ్ర దాడి కి నిరసన గా కొవ్వొతుల ర్యాలీ



**చట్టం గంగారం:** హిందువుల మీద పల్గావ్ లో జరిగిన ముష్కర దాడి ని నిరసస్తు కొమట్ల గూడెం లో గ్రామస్తులు కొవ్వొతుల ర్యాలీ నిర్వహించడం జరిగింది.కేవలము హిందువులే లక్ష్యంగా జరిగిన ఉగ్రవాదం ఖండిస్తూ హిందూ సోదరులు అందరు కులాలు వీడి ఐక్యంగా ఉండాలని గ్రామస్తులు పిలుపునిచ్చారు.ఈ సందర్భంగా కేంద్ర ప్రభుత్వం పాకిస్తాన్ కు సింధు జలాలు నిలిపి ప్రధాని మోడీ మంచి పని చేసారని అన్నారు,కాశ్మీర్, బెంగాల్, బాంగ్లాదేశ్ తో సహా ప్రపంచం లో ఉన్న హిందువులు ఐక్యంగా ఉండాలని గ్రామం స్థాయి లో కూడా జాగ్రత్త గా ఉండాలని పిలుపునిచ్చారు.ఈ కార్యక్రమం లో జనగాం వెంకన్న, పూజారి రవి, గ్రామ పెద్దలు గోగ్గాలా లక్సయ్య, జనగాం. ముత్తయ్య, జనగాం. రాంస్వామి, బాణాల రాజేష్, జనగాం,శోభన్, దిలీప్, సాగర్, ప్రభాకర్, మహేష్, చెన్నూరు. శ్రీనివాస్, దుర్గం. కిషోర్ దుర్గం.కృష్ణ, జాడి. రాజ్ కోటి, దుర్గం. సాయి, ఉదయ్, విద్య సాగర్, దుర్గం. శిరీష్, శశి కుమార్, పవన్, తదితరులు పాల్గొన్నారు.

## ఉగ్ర దాడి పిరికిపందల చర్య

**చట్టం, నవీపేట్ :** కాశ్మీర్లోని పహల్గాంలో జరిగిన ఉగ్రదాడి ఓ పిరికి పంద చర్య అని నవీపేట్ మండలమైనార్టీ నాయకులు అన్నారు. కాశ్మీర్లో జరిగిన ఉగ్రదాడిలో మరణించిన వారి ఆత్మకు శాంతి చేకూరాలని నవీపేట్ మండల మైనార్టీ నాయకులు శనివారం బాసర ప్రధాన రహదారిపై కోవత్తుల ర్యాలీ నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఉగ్రవాదాన్ని భారతదేశం నుండి అంతం చేయాలని అలాగే ఉగ్ర దాడికి పాల్పడుతున్న వారిని కఠినంగా శిక్షించాలని అని అన్నారు. ఈ కార్యక్రమంలో నవీపేట్ మండల మైనార్టీ నాయకులు తదితరులు పాల్గొన్నారు.



చట్టం
సంపూర్ణ స్వతంత్ర దినపత్రిక

## ఇందిరమ్మ ఇండ్ల సర్వేను పరిశీలించిన ఎంపీడీవో నరేష్



**చట్టం న్యూస్ లింగంపేట్ :** లింగంపేట మండలం లోని ఆయా గ్రామాలలో శనివారం ఇందిరమ్మ ఇండ్ల సర్వేన MPDO నరేష్ పరిశీలించారు. మండలం లోని కన్నాపూర్ కోమటిపల్లి గ్రామాల్లో ఇందిరమ్మ లబ్ధిదారుల సర్వే చేపడుతున్నారు. ఇందిరమ్మ ఇండ్ల సర్వే చేస్తున్న గ్రామపంచాయతీ కార్యదర్శి సిబ్బంది వద్దకు వెళ్లి సర్వే ఏవిధంగా చేస్తున్నారో వివరాలు అడిగి తెలుసుకున్నారు. అదేవిధంగా ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణం కోసం దరఖాస్తు చేసుకున్నటువంటి లబ్ధిదారుల వద్దకు వెళ్లి వారి కుటుంబ పరిస్థితులు కుటుంబ సభ్యుల సంఖ్య వృత్తి వ్యవసాయము కూలి పని భూమి వివరాలు తో పాటు తదితర అంశాలను అడిగి తెలుసుకున్నారు. పేదలకు ఇందిరమ్మ ఇల కచ్చితంగా వస్తాయని అన్నారు. గుడిసెలు ఉన్నవారికి రేకుల ఇండ్లు వారికి, పురిగుడిసెలు వారికీ మొదటి ప్రాధాన్యత ఇవ్వబడుతుందన్నారు ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణం కొరకు లబ్ధిదారులు ముందుకు వచ్చినట్లయితే సకాలంలో పనులు ప్రారంభిస్తామన్నారు. ఈయన వెంట ఎంపీ ఓ మలహరి గ్రామపంచాయతీ కార్యదర్శులు ఉన్నారు.

## తడిపొడి చెత్త పై ప్రజలకు అవగాహన



**చట్టం, తూప్రాన్:** తూప్రాన్ పురపాలక సంఘ పరిధిలో మున్సిపల్ కమిషనర్ పాతూరి గణేష్ రెడ్డి ఆదేశాల మేరకు తడి పొడి చెత్త వేరు చేయు విధానాన్ని గురించి తద్వారా వచ్చే ప్రయోజనాల గురించి తూప్రాన్ మున్సిపల్ ఎన్విరాన్మెంటల్ ఇంజనీర్ చింతల మధు, సానిటరీ ఇన్స్పెక్టర్ మన్నే భాస్కర్ ల ఆధ్వర్యంలో శనివారం ఉదయం 16వ వార్డ్ లోని ప్రజలకు అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో జవాన్ లు ఇర్ఫాన్, వినోద్ మరియు 16వ వార్డు ప్రజలు పాల్గొన్నారు.

## కలెక్టర్ సారు భూములను పరిశీలించండి




**చట్టం రామాయంపేట :** కలెక్టర్ సారు ఈమధ్య హాస్టల్లో, దాన్ని కొనుగోలు సెంటర్లు, తదితర అనేక అంశాలను పరిశీలిస్తున్నారు. కానీ భూముల వైపు కన్నెత్తి చూడట్లేదని ప్రజావాణి కి వెళ్ళిన దరఖాస్తుదారులు ఇచ్చి ఇచ్చి విసిగిపోయి నా వాళ్లు కలెక్టర్ సారు ఒక్కసారైనా వచ్చి పరిశీలిస్తున్నాడు మా భూమిని అని అనుకుంటున్నారు కావున కలెక్టర్ కల్పించుకొని ఫిర్యాదు వచ్చిన వెంబడే ఆయన మోకాపై వచ్చి వెళ్ళినట్లయితే ఫిర్యాదుదారులకు భరోసా కల్పించి నట్లయితే అని పలువురు అభిప్రాయ పడుతున్నారు. అందుకోసం ప్రత్యేకమైన ప్రభుత్వ అనుమతితో అయినా సరే కలెక్టర్ సారు అన్యాకాంతమైన భూములను పరిశీలన చేయాలని వేడుకుంటున్నారు.

## తూప్రాన్‌లో బీజేపీ మున్సిపల్ కమిటీ ఏర్పాటు



**చట్టం, తూప్రాన్ :** తూప్రాన్ మున్సిపాలిటీలో బీజేపీ మున్సిపల్ కమిటీని శనివారం ఏర్పాటు చేసినట్లు తూప్రాన్ మున్సిపల్ కో ఆర్డినేటర్ నత్తి మల్లేష్ ముదిరాజ్ తెలిపారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా తూప్రాన్ మున్సిపల్ కోఆర్డినేటర్ నత్తి మల్లేష్, తూప్రాన్ మున్సిపల్ ప్రభారీ సాయిబాబా లు హాజరయ్యారు. వారి సమక్షంలో కమిటీ ఏర్పాటు కార్యక్రమాన్ని బీజేపీ మున్సిపల్ శాఖ అధ్యక్షుడు భూమనగారి జానకిరామ్ గౌడ్ నిర్వహించారు. కొత్తగా ఏర్పాటు చేసిన ఈ కమిటీని సిద్దిపేట జిల్లా బీజేపీ అధ్యక్షుడు బైరి శంకర్ ముత్రాజ్ కి అందజేసి ఫైనల్ చేయడం జరుగుతుంది అని తెలిపారు. ఈ సమావేశంలో రాష్ట్ర కౌన్సిల్ మెంబర్ సంఖ్య యాదగిరి, తాటి విఠల్, ఆర్. మహేష్ గౌడ్, సీతామాలక్ష్మి, ఎస్.సిద్ధిరాములు, వి. నవీన్, మన్నె సాయి, ఎ.మధుసూదన్, స్వర్గం రవి, జనరల్ సెక్రటరీ పోతురాజుశరత్, సిహెచ్. మల్లేష్ యాదవ్, రమేష్ గౌడ్, శేఖర్ తదితరులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా నూతన కమిటీకి నాయకత్వం వహించే సభ్యులకు నాయకులు శుభాకాంక్షలు తెలిపారు.

## రేషన్ కార్డు ఇక్కడ.. ఆధార్ కార్డు ఎక్కడ?



**చట్టం రామాయంపేట :** రెవెన్యూ అధికారి అయిన తహసిల్దార్ రజనీకుమారి మాట్లాడుతూ ఆడవాళ్లకు పెళ్లయిన తర్వాత అత్తవారింటికి వెళ్లి వాళ్ళ పేరు మార్పులు చేసుకోను లేదా ఇంకేదైనా అనుకోని సంఘటనలు జరిగి పేరు మార్పు ల వలన ఏవో చిన్న చిన్న తప్పిదాల వలన ఆధార్ మార్పుల వలన గవర్నమెంట్ పథకాలకు, సంక్షేమ పథకాలకు ఎలాంటి ప్రభుత్వ పథకాలకు అర్హులు కారని ప్రభుత్వం తరపున వచ్చిన లావాదేవీలు కానీ ఏమిటికైనా దూరమవుతారని ఒక ప్రకటనలో తెలిపారు. అందుకు ఆధార్ మోడిఫికేషన్ ఒక పద్ధతిలో జరగాలని లేనిచో లేనిపోని ఇక్కట్లతో ఇబ్బంది పడుతూ లేనిపోని కేసుల్లో ఇరుక్కుంటారని ఆమె చెబుతూనే హెచ్చరించింది.

## ఆర్మూర్ న్యాయస్థానాన్ని సందర్శించాలి



**చట్టం ఆర్మూర్:** నిజామాబాద్ జిల్లా కేంద్రంలోనీ న్యాయస్థానంలో శనివారం రోజు జిల్లా ప్రధాన న్యాయమూర్తి జీవీఎస్ భరత లక్ష్మి, ని ఆర్మూర్ బార్ అసోసియేషన్ ఆధ్వర్యంలో మర్యాదపూర్వకంగా కలిసి వారికి పుష్పగుచ్చమిచ్చి ఆర్మూర్ న్యాయస్థానాన్ని సందర్శించవలసిందిగా ఆహ్వానించారు. ఈ కార్యక్రమంలో బార్ అసోసియేషన్ అధ్యక్షులు జక్కుల శ్రీధర్, ప్రధాన కార్యదర్శి జెస్సు అనిల్ కుమార్, ఉపాధ్యక్షులు గటడి ఆనంద్, సంయుక్త కార్యదర్శి మద్దుల గంగారాం, కోశాధికారి చైతన్య, సీనియర్ న్యాయవాది ఎంకే నరేందర్, న్యాయవాది చరణ్ తదితరులు పాల్గొన్నారు.

## గోమర్ల మందు తాగిన బాలుడు

**చట్టం న్యూస్ లింగంపేట్ :** లింగంపేట్ మండలంలోని నల్లమడుగు పెద్ద తండాకు చెందిన బాలుడు పశువులకు ఉన్న గోమారు చనిపోవడానికి ఉపయోగించే చోటుచేసుకుంది. వివరాలు ఇలా ఉన్నాయి నల్ల మడుగు పెద్ద తండాకు చెందిన రవీందర్ శానుల కుమారుడు శ్రియన్స్ ఒకటిన్నర సంవత్సరాల బాలుడు తల్లిదండ్రులు వ్యవసాయ పనులకు వెళ్లడంతో బాలుడు ఇంటి వద్దనే ఆడుకుంటున్నా క్రమంలో ఇంటి వద్ద ఉన్న గేదెలకు గోమార్లు చనిపోయే మందు తాగడంతో నూరుగులు రావడంతో స్థానికులు తాండవాసులు కుటుంబ సభ్యులకు సమాచారం అందించారు. కుటుంబ సభ్యులు అక్కడికి చేరుకున్నారు 108కు సమాచారం అందించారు. హుటాహుటిన 108 సిబ్బంది అక్కడికి చేరుకొని పరిస్థితి విషమంగా ఉండడంతో కామారెడ్డి ఏరియా ఆసుపత్రికి బాలుని తరలించారు. సకాలంలో ఆసుపత్రికి తరలించిన పైలెట్ శ్రీనివాస్ కాశిరాములను తాండవాసులు అభినందించారు. ప్రస్తుతం బాలుడు చికిత్స ఆసుపత్రిలో పొందుతున్నాడు అన్నారు.

# బాన్సువాడలో బీఆర్ఎస్ పట్టు కోసం కుస్తీ

**చట్టం బాన్సువాడ ప్రతినిధి :** వరంగల్ జిల్లా ఎల్కతుర్తితో ఆదివారం జరిగే బీఆర్ఎస్ రజతోత్సవ మహాసభకు బాన్సువాడ నియోజకవర్గం నుంచి భారీగా జన సమీకరణ చేయాలని పార్టీ నిర్ణయించింది. నియోజకవర్గం నుంచి కనీసం 3 వేల నుంచి 5 వేల మందిని తరలించేందుకు సర్వం సిద్ధం చేశారు. బాన్సువాడ నియోజకవర్గంలో 2025లో పార్టీ మరింత బలపడి. 2029లో మళ్ళీ టిఆర్ఎస్ జండా ఎగరవేస్తామని టిఆర్ఎస్ అభిమానులు ముక్తకంఠంగా చెబుతున్నారు. బాన్సువాడ నియోజకవర్గంలో టిఆర్ఎస్ పార్టీ బలోపేతం చేసేందుకై కల్వకుంట్ల కవిత, మాజీ ఎమ్మెల్యే బాజిరెడ్డి గోవర్ధన్ పార్టీ బలోపేతం కు శ్రీకారం చుట్టారు. బాన్సువాడ నియోజకవర్గం బాధ్యతలను మాజీ ఎమ్మెల్యే బాజిరెడ్డి గోవర్ధన్ కు అప్పగించడంతో బాన్సువాడ నియోజకవర్గంలో ఉన్న బాజిరెడ్డి గోవర్ధన్ అభిమానులు కార్యకర్తలు ముఖ్య నేతలు కలిసి వరంగల్ మహాసభకు వెళ్లేందుకు ముఖ్య నేతలతో సమావేశం ఏర్పాటు చేసి, మున్సిపాలిటీ, మండలం, గ్రామ పంచాయతీల వారీగా బస్సులను, కార్లు, ఇతర వాహనాలను కేటాయించారు. 'ఇంటికో జెండా.. ఊరికో బస్సు' చొప్పున కేవలం బాన్సువాడ నియోజకవర్గం నుంచి 50 వేల మందిని తరలించాలని నిర్ణయించారు.




**బాన్సువాడలో టిఆర్ఎస్ పట్టు**

1969 తెలంగాణ తొలి దశ ఉద్యమం తర్వాత నీళ్లు, నిధులు, నియామకాలే ప్రధాన ఎజెండాగా 2001లో కెసిఆర్ తెలంగాణ రాష్ట్ర సమితి పార్టీని ఏర్పాటు చేశారు. అప్పట్లో స్థానిక ఎన్నికల్లో పోటీ చేయగా టిఆర్ఎస్ పార్టీకి చక్రంలో నాగలి పట్టిన రైతు ఎన్నికల గుర్తు రావడంతో బాన్సువాడ నియోజకవర్గంలో మూడు జడ్పీటీసీలు, ఎంపిటిసిలు, అధిక సంఖ్యలో సర్పంచులు గెలుపొందినారు. 2014లో తెలంగాణ రాష్ట్ర ప్రకటన రావడంతో పోచారం శ్రీనివాస్ రెడ్డి తెలుగు దేశం పార్టీకి, పదవికి రాజీనామా చేశారు. ఉప ఎన్నికల్లో అత్యధిక ఓట్లతో పోచారంను గెలిపించారు. దీనితో బాన్సువాడ నియోజకవర్గంలో బారసా కు ఎదురు లేకుండా పోయింది. బాన్సువాడ నియోజకవర్గంలో తెలంగాణ ఉద్యమ కారులు అధికంగా ఉన్నారు. ముఖ్య నేతలు పార్టీ మారినా.. కేడర్ మాత్రం కేసీఆర్ నాయకత్వాన్నే నమ్ముకుని పని చేస్తోంది. బాన్సువాడ నియోజకవర్గంలో షేక్ జుబేర్ నాయకత్వం వహిస్తున్నారు. వీరికి మద్దతుగా మాజీ ఎమ్మెల్యే బాజిరెడ్డి గోవర్ధన్ నిలిచారు.

**నేనూ సైతం అంటూ ...**

వరంగల్ జిల్లా టిఆర్ఎస్ పార్టీ నిర్వహిస్తున్న సభకు తరలి వెళ్లేందుకు కార్యకర్తలు నేను సైతం అంటూ స్వచ్ఛందంగా వెళ్లేందుకు కొందరు వాహనాలను ఏర్పాటు చేసుకున్నారు. భగ్గున మండుతున్న ఎండల నేపథ్యంలో మహిళలు వడ దెబ్బతో అస్వస్థతకు గురయ్యే ప్రమాదం ఉన్న నేపథ్యంలో పురుషులనే ఎక్కువగా తరలించేలా చర్యలు తీసుకున్నట్టు తెలుస్తోంది. ఆ మేరకు కార్యకర్తలను, అభిమానులను సన్నద్ధం చేస్తున్నారు. ఆదివారం ఉదయం 9 గంటలకు పార్టీ కార్యాలయం, క్యాంపు ఆఫీసుల నుంచి ర్యాలీగా బయలుదేరనున్నారు. అటు నుంచి భారీ ర్యాలీగా వరంగల్ బయలుదేరనున్నారు. సభకు వచ్చే ముఖ్య నాయకులు, కార్యకర్తలకు మంచినీరు, భోజన వసతి కల్పించనున్నారు. ఆర్టీసీ, ప్రైవేటు టూరిస్ట్ బస్సులతో పాటు మిని బస్సులు, టెంపో ట్రాక్స్, కారులను కేటాయించారు. దీనితో అధిక సంఖ్యలో తరలివెళ్లేందుకు కార్యకర్తలు, ప్రజలు ఆసక్తి చూపుతున్నారు.

**రజతోత్సవ సభను విజయవంతం చేయండి**

బీఆర్ఎస్ పార్టీ 25 వసంతాలు పూర్తి చేసుకుంటున్న తరుణంలో మాజీ సీఎం కేసీఆర్ వరంగల్లో నిర్వహిస్తున్న రజతోత్సవ సభకు బాన్సువాడ ప్రజలు అధిక సంఖ్యలో తరలి రావాలని బాన్సువాడ నియోజకవర్గం నాయకులు షేక్ జుబేర్, నర్సింలు గౌడ్ కోరారు. శనివారం నసురుల్లాబాద్ మండల కేంద్రంలో విలేకరుల సమావేశం ఏర్పాటు చేస్తూ ఈ విధంగా మాట్లాడారు గత పదేళ్లలో కేసీఆర్ బాన్సువాడ నియోజక వర్గాన్ని ఎంతో అభివృద్ధి చేశారన్నారు. ప్రజలకు ఎన్నో సంక్షేమ పథకాలను తీసుకువచ్చి నేరుగా అందించారని గుర్తు చేశారు. ప్రస్తుత కాంగ్రెస్ ప్రభుత్వం ప్రజలకు మాయమాటలు చెప్పి అధికారంలోకి వచ్చిందని, ఇచ్చిన హామీలు అమలు చేయడంలో పూర్తిగా విఫలమైందని ఆరోపించారు. ఇప్పటికీ ప్రజలు బీఆర్ఎస్ వైపే ఉన్నారని, ఈ నెల 27న నిర్వహించబోయే రజతోత్సవ సభకు భారీ ఎత్తున తరలివచ్చి విజయవంతం చేయాలని కోరారు. ఎమ్మెల్సీ కల్వకుంట్ల కవిత, మరియు బాజిరెడ్డి గోవర్ధన్ ల ఆదేశాల మేరకు పనులు చురుకుగా సాగుతున్నాయని అన్నారు. ఈ కార్యక్రమంలో మండల నాయకులు నర్సింలు గౌడ్, యండి అఫ్రోజ్ , టేకుర్ల సాయిలు, కుర్మా గంగారం, మాడ లక్ష్మణ్, శంకర్, లక్ష్మణ్ , సాయిలు, కీసరి అంజయ్య, సాయిలు మరియు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు

## ఎవరైనా నా భూమి జోలికొస్తే కోర్టుకి ఈడుస్తా భూయజమాని కొంగి దాస్

- అన్ని సక్రమంగా ఉన్నందున రిజిస్ట్రేషన్ జరిగింది
- నా స్థలం పై కోర్టు కేసు లేదు
- 22 ఏళ్ల క్రితం 2 ఎకరాల 16 గుంటల స్థలం కొన్నాను
- అవసర నిమిత్తం స్థలాన్ని గోపికి విక్రయించాను
- అన్ని పత్రాలు సక్రమంగా ఉన్నందునే రిజిస్ట్రేషన్ జరిగింది
- కొందరు కావాలని రాజకీయం చేస్తున్నారు



**చట్టం ఆర్మూర్:** నందిపేట మండలం వెల్మల్ గ్రామంలో సర్వే నెంబర్లు 936/1/ఆ, 936/ఆ/2 గల 2 ఎకరాల 16 గుంటల స్థలం కోర్టు కేసు లేదని, ఈ స్థలం పై ఎలాంటి వివాదం లేనందునే తహసిల్దార్ రిజిస్ట్రేషన్ చేశారని, ఎవరైనా నా భూమి జోలికొస్తే కోర్టుకి ఈడుస్తా అంటూ భూయజమాని కొంగి దాస్ చెప్పారు. ఆర్మూర్ మున్సిపల్ పట్టణ కేంద్రంలోని కోటార్మూర్ లో శనివారం రోజు విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. వెల్మల్ గ్రామంలో 22 సంవత్సరాల క్రితం ఆకుల సుధాకర్, అనే వ్యక్తి వద్ద నుంచి వెల్మల్ లోని సర్వే నెంబర్లు 936/1/ఆ, 936/ఆ/2 లో రెండు ఎకరాల 16 గుంటల స్థలాన్ని కొనుగోలు చేశానన్నారు. గతంలో నా స్థలంలో అక్రమంగా షెడ్ వేస్తే నందిపేట పోలీస్ స్టేషన్ లో కేసు నమోదైన విషయాన్ని వివరించారు. ముప్పెడ రాములు, అనే వ్యక్తి సుధాకర్ పై ఆర్మూర్ కోర్టులో కేసు వేశారన్నారు. వ్యవసాయ భూమి విషయంలో తనపై కోర్టు కేసు లేదని ఆయన స్పష్టం చేశారు. రాములు అనే వ్యక్తి సుధాకర్ పై వేసిన కేసు 2011 ఫిబ్రవరి 28వ తేదీన డిస్మిస్ అయిందని చెప్పారు. నా వ్యక్తి గత అవసారల నిమిత్తం 2 ఎకరాల 16 గుంటల వ్యవసాయ భూమిని వెల్మల్ కు చెందిన గాదారి గోపి, కి విక్రయించినట్లు వివరించారు. నందిపేట్ తహసిల్దార్ అన్ని పత్రాలు పరిశీలించిన పిదప గోపి పేరా 2025 జనవరి 27వ తేదీన రిజిస్ట్రేషన్ చేశారని పేర్కొన్నారు. వ్యవసాయ భూమి కేసు కోర్టులో ఉంటే రిజిస్ట్రేషన్ ఏ విధంగా అయిందని ఆయన ప్రశ్నించారు. ఈ స్థలం పై ఎలాంటి కోర్టు కేసు లేనందునే అన్ని పత్రాలు పరిశీలించి తాహాసిల్దార్ రిజిస్ట్రేషన్ చేశారని తెలిపారు. తన వ్యవసాయ భూమి విషయంలో కొందరు నాయకులు అనవసరంగా జోక్యం చేసుకొని తప్పుడు ఆరోపణలు చేస్తున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. కోర్టులో కేసు ఉన్నందున రిజిస్ట్రేషన్ జరిగిందని తప్పుడు ఆరోపణలు చేయడం మానుకోవాలని ఆయన చెప్పారు. ఈ సమావేశంలో చందేశి విట్టల్, రాజగోపాల్, గంగాధర్ అలియాస్ గంగూలీ, పురుషోత్తం, దుగ్గి శ్రీనివాస్, వేల్పూర్ రాకేష్ పాల్గొన్నారు.

## పాత తరం నేతలకు కాలం చెల్లింది




**చట్టం, హైదరాబాద్:** పాతతరం రాజకీయ నేతలకు కాలం చెల్లిందని.. కొత్త తరం రాజకీయాల్లో రావాలని కాంగ్రెస్ అగ్రనేత, లోక్‌సభలో ప్రతిపక్ష నాయకుడు రాహుల్‌గాంధీ పిలుపునిచ్చారు. హైదరాబాద్‌లోని హెచ్‌ఐసీసీలో శనివారం నిర్వహించిన 'భారత్ సమ్మిట్'లో ఆయన మాట్లాడారు. ప్రభుత్వ విధానాలను తాము వ్యతిరేకిస్తామని.. ఆ విషయంలో ఒక్కొక్కరికి ఒక్కో అభిప్రాయం ఉంటుందని అన్నారు. బీజేపీ ద్వేషం, కోపం, భయాలతో ముందుకు సాగితే.. తాము మాత్రం ప్రేమ, అనురాగం, ప్రజల సమస్యలను వినడంపైనే దృష్టి సారించామని తెలిపారు. గత పదేండ్లలో ప్రపంచవ్యాప్తంగా రాజకీయాలు మారిపోయాయని.. మోడ్రన్ సోషల్ మీడియా జనరేషన్ వచ్చాక రాజకీయాల్లో పాతతరం రాజకీయ నేతలకు కాలం చెల్లిందని అన్నారు. కొత్త తరం పాలిటిక్స్‌లోకి రావాలని ఆయన పిలుపునిచ్చారు. విద్య, ఆరోగ్యం, ప్రజాస్వామ్య విలువల పునరుద్ధరణపై యువతలో భిన్నమైన అభిప్రాయాలు ఉంటాయని.. అవి దేశానికి దిశానిర్దేశం చేసేవిలా ఉండాలని ఆకాంక్షించారు.

**మూసీతో భవిష్యత్తులో ఉపాధి: సీఎం రేవంత్‌రెడ్డి**

భవిష్యత్తులో మూసీ నదిని నగరానికి అతిపెద్ద ఆకర్షణగా మార్చి వేల మందికి ఉపాధిని కల్పిస్తామని సీఎం రేవంత్‌రెడ్డి పేర్కొన్నారు. భారత్ సమ్మిట్‌లో ముఖ్యమంత్రి మాట్లాడుతూ.. న్యూయార్క్‌లోని హడ్సన్, లండన్‌లోని థేమ్స్, టోక్యోలోని సుమిదాతో సహా అనేక నగరాల్లో నదులను, నది తీర అభివృద్ధిని అధ్యయనం చేసినట్టు తెలిపారు. ప్రభుత్వ ఆదాయాన్ని పెంచి.. పేదలకు పంచడమే తమ ధ్యేయమని చెప్పారు. తాము ఇప్పుడే పనులు మొదలు పెట్టామని.. భవిష్యత్తులో ఇంకా చేయాల్సింది చాలా ఉందని స్పష్టం చేశారు. త్వరలో గిగ్, యాప్ వర్కర్స్ వెల్ఫేర్ పాలసీని రూపొందించబోతున్నట్టు ప్రకటించారు.

**సమ్మిట్‌లో పోలీసుల అత్యుత్సాహం**

భారత్ సమ్మిట్‌లో పోలీసులు అత్యుత్సాహం ప్రదర్శించారు. వీఐపీ మూమెంట్ ఉందని చెప్పి.. మధ్యాహ్నం నుంచి హెచ్‌ఐసీసీలోకి మీడియాను అనుమతించలేదు. అప్పటికి ఇంకా వేదికమీదకు రాహుల్‌గాంధీ, సీఎం రేవంత్‌రెడ్డి రాకపోయినా.. మీడియా ప్రతినిధులను నిలిపివేశారు.

**ఖాళీ కుర్చీలు**

భారత్ సమ్మిట్ 2025 అట్టర్‌ఫ్లాఫ్ అయింది. మధ్యాహ్నం 3గంటల నుంచి విదేశీ ప్రతినిధుల హడావిడి కనిపించినా.. రాహుల్‌గాంధీ మాట్లాడి వెళ్లిపోయిన వెంటనే విదేశీ ప్రతినిధులు సైతం వెళ్లిపోయారు. అదే సయమంలో మంత్రి ఉత్తమ్‌కుమార్‌రెడ్డిని ఓటాఫ్ థ్యాంక్స్ చెప్పాలని పిలువగా.. అప్పటికే వేదికపై నుంచి ముఖ్యులందరూ దిగిపోయారు. ఇద్దరు మంత్రులు తప్ప వేదికంతా ఖాళీగానే కనిపించింది.

## హెచ్‌సీయూలో మరో జింకకు గాయాలు



**చట్టం, హైదరాబాద్ సిటీబ్యూరో:** హెచ్‌సీయూలో తాజాగా మరో జింక గాయపడింది. సౌత్ క్యాంపస్ జేకే మెస్ వెనుకవైపున వేటగాళ్లు అమర్చిన వలలో జింక చిక్కుకున్నది. దీంతో కుక్కలు దానిపై దాడి చేసి గాయపరిచాయి. సెక్యూరిటీ సిబ్బంది శనివారం సాయంత్రం వలను, అందులో జింకను గమనించారు. పోలీసులు, అటవీశాఖ సిబ్బందికి సమాచారమిచ్చారు. సంబంధిత అధికారులు ఘటనాస్థలానికి చేరుకుని జింకకు ప్రాథమిక చికిత్స చేసి, సంరక్షణ కోసం జూపార్కుకు తరలించారు. హెచ్‌సీయూ పరిధిలోని అడవిలో జంతువుల వేట నిత్యకృత్యమైందని విద్యార్థులు చెప్తున్నారు. క్యాంపస్ చుట్టూ ప్రభుత్వం సెక్యూరిటీని పెంచాలని డిమాండ్ చేస్తున్నారు.

## ఈ నెల 28 నుంచి పోలీస్ ప్రజా భరోసా వాలీబాల్ టోర్నమెంట్



**చట్టం భూపాలపల్లి ప్రతినిధి :** జయశంకర్ భూపాలపల్లి జిల్లా పోలీసు శాఖ ఆధ్వర్యంలో పలిమెల మండలంలో భూపాలపల్లి పోలీస్ ప్రజా భరోసా, అంతరాష్ట్ర సరిహద్దు జిల్లాల వాలీబాల్ టోర్నమెంట్ ను ఈనెల 28, నుంచి 30 నిర్వహించనున్నట్లు జయశంకర్ భూపాలపల్లి జిల్లా ఎస్పీ కిరణ్ ఖరే శనివారం ఒక ప్రకటనలో తెలిపారు. ఈ వాలీబాల్ టోర్నమెంట్ లో భూపాలపల్లి, ములుగు, బీజాపూర్ (సిజి ), గడ్చిరోలి (ఎం.హెచ్ ), జిల్లాలకు చెందిన ఆసక్తి గల క్రీడాకారులు పాల్గొనవచ్చని, విజేతలకు మొదటి బహుమతి 25000, రెండవ బహుమతి 15000, మూడవ బహుమతి 10000, ట్రోఫీలు బహుకరించనున్నామని ఎస్పీ పేర్కొన్నారు. ఈ టోర్నమెంట్లో ఎలాంటి ఎంట్రీ ఫీజు అవసరం లేదనీ,. క్రీడాకారులకి భోజన వసతితో పాటు దూరప్రాంతాల నుండి వచ్చేవారికి వసతి సౌకర్యం ఉంటుందని, ఆసక్తిగల గల క్రీడాకారులు పెద్ద ఎత్తున పాల్గొనాలని, మరిన్ని వివరాల కోసం 917396147071, 917306907549 ఫోన్ నంబర్లను సంప్రదించాలని ఎస్పి వెల్లడించారు.

## చరిత్రలో నిలిచిపోయేలా భారీ బహిరంగ సభ



**చట్టం న్యూస్ లింగంపేట్ :** ఈనెల 27న వరంగల్ జిల్లా ఎల్కతుర్తి సమీపంలో నిర్వహించనున్న బి ఆర్ ఎస్ రజితోత్సవ సభ వేదికను శనివారం జిల్లా గ్రంథాలయ మాజీ చైర్మన్ ఎదురుగట్ల సంపత్ గౌడ్ సందర్శించారు. పార్టీ ఆవిర్భావం 25 సంవత్సరాల రజితోత్సవ వేడుకలు తెలంగాణ రాష్ట్రంలో చరిత్రలో నిలిచిపోయేలా భారీ బహిరంగ సభ నిర్వహించడం జరుగుతుందన్నారు. బహిరంగ సభ వేదిక ప్రాంగణాన్ని జిల్లా గ్రంథాలయం మాజీ చైర్మన్ తో పాటు ఆయన అనుచరులు సందర్శించారు. బహిరంగ సభ కని విని ఎరగని రీతిలో దేశ చరిత్రలో నిలిచిపోయేలా బహిరంగ సభ నిర్వహించడం జరుగుతుందన్నారు. లక్షలాదిమంది టిఆర్ఎస్ కార్యకర్తలు, అభిమానులు రైతులు శ్రేయోభిలాషులు తాజా మాజీ సర్పంచులు మాజీ మంత్రులు మాజీ ఎమ్మెల్యేలతో పాటు ప్రతి ఒక్కరు కథం తొక్కుతారన్నారు. తెలంగాణ ప్రజలు కెసిఆర్ రాక కోసం ఎదురుచూస్తున్నారని ఈయన సందర్భంగా అన్నారు. ఈయన వెంట బిఆర్ఎస్ నాయకులు మార్కెట్ కమిటీ మాజీ చైర్మన్ సత్యంరావు బిఆర్ఎస్ నాయకులు తదితరులు ఉన్నారు.

## భారత్ సమ్మిట్ కార్యక్రమంలో మాజీ ఎంపీ మధుయాష్కీ గౌడ్




**చట్టం, హైదరాబాద్:** నగరంలోని హెచ్ఐసీసీ నోవాటెల్ లో రెండో రోజు నిర్వహిస్తున్న భారత్ సమ్మిట్ కార్యక్రమంలో టీపీసీసీ ప్రచార కమిటీ చైర్మన్, మాజీ ఎంపీ మధుయాష్కీ గౌడ్ హాజరయ్యారు. ఈ సందర్భంగా 'ఓవర్ కమింగ్ పోలరైజేషన్ విత్ ప్లురలిజం, డైవర్సిటీ, రెస్పెక్ట్ ' అనే అంశంపై నిర్వహించిన ప్యానల్ డిస్కషన్ కు మధుయాష్కి గౌడ్ నేతృత్వం వహించారు. వివిధ దేశాల నుంచి వచ్చిన ప్రతినిధులు హాజరుకాగా, మంత్రులు దామోదరం రాజనర్సింహ, సీతక్క కూడా భాగస్వామ్యం అయ్యారు.

## కొవ్వొత్తుల ర్యాలీ

**చట్టం, కొత్తపేట:** కాశ్మీర్ పెహల్గంలో జరిగినటువంటి ఉగ్రదాడిని తీవ్రంగా ఖండిస్తూ శనివారం కొత్తపేట డివిజన్లో జిల్లా నాయకురాలు కాటా విజయ గౌడ్, డివిజన్ అధ్యక్షుడు మంచి రాజేష్ ఆధ్వర్యంలో క్రొవ్వొత్తుల ర్యాలీ నిర్వహించండం జరిగింది. ఈ కార్యక్రమంలో స్థానిక కార్పొరేటర్ నాయికోటి పవన్ కుమార్ పాల్గొన్నారు. మోహన్ నగర్ చౌరస్తాలో క్రొవత్తుల ర్యాలీ ప్రారంభించి కమర్షియల్ టాక్స్ కాలనీ వరకు సాగించడం జరిగింది. ఈ సందర్భంగా కార్పొరేటర్ పవన్ కుమార్ మాట్లాడుతూ పాకిస్తాన్ ఉగ్ర మూకల దొంగ దాడిలో మరణించిన భారతీయులకు మౌనం పాటించి శ్రద్ధాంజలి ఘటించారు, పాకిస్తాన్ తీవ్రవాదులపైన భారత్ ప్రతీకారం తీర్చుకుంటుందని వారి పైన కఠిన చర్యలు తప్పవని తెలియజేశారు, ఇంకోసారి భారతదేశం పైన ఉగ్రదాడికి పాల్పడాలంటే గుండెలు జారిపోవాలని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో కొత్తపేట డివిజన్ భారతీయ జనతా పార్టీ నాయకులు కార్యకర్తలు ప్రజలు తదితరులు పాల్గొన్నారు.




Printed, Published and Owned by SIRIGADA PRASAD and Printed at INDUR OFFSET PRINTERS, Opposite Cheer Hanuman Temple, Weekly Bazar, Nizamabad District,Telangana 503001., and Published at: H.No. 3-3-486/2, Gayathrinagar, Varni road, Nizamabad District, Telangana - 503001.,Editor: SIRIGADA PRASAD. RNI.No. TELTEL/2010/32350. Cell :9948884497. prasadsirigada27@gmail.com